
నల్లగొండ వార్త

నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

ఆదివారం 19, అక్టోబర్ 2025 16 పేజీలు

## నాగార్జునసాగర్ లో ఏపీ గవర్నర్ పర్యటన...



2 లో..



# బంద్ సంపూర్ణం

- బంద్ లో పాల్గొన్న రాజకీయ పక్షాలు,
- అనుబంధ సంఘాలు ర్యాలీలు, ధర్నాలు,
- రాస్తారోకో లు నిర్వహణ ఆర్టీసీ బస్సులు తిరగలేదు
- విద్య, వ్యాపార, వాణిజ్య సంస్థలు మూసివేత
- గట్టి పోలీసు బందోబస్తు ఏర్పాటు
- రిజర్వేషన్లు సాధించేంత వరకు ఉద్యమిస్తామన్న బీసీ నేతలు
- ఉద్యమానికి మద్దతు ఇస్తామని రాజకీయ పక్షాల నాయకులు హామీ

(ప్రభాతవార్త, నడిగూడెం,(సూర్యాపేట)



2 లో..

# కళ్ళెం వేసేదెప్పుడో



- అన్నదాతలకు తప్పని నిలువు దోపిడీ
- అక్రమ ధాన్యం తూకాలకు అడ్డంగా మారుతున్న వే బ్రిడ్జి కాంటాలు
- నిద్ర మత్తులో జోగుతున్న తూనికల కొలతల శాఖ.

భువనగిరి, అక్టోబర్ 18 (ప్రభాతవార్త :

స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని డిమాండ్ చేస్తూ బీసీ సంఘాలు, వివిధ రాజకీయ పక్షాల నాయకులు, అనుబంధ సంఘాలు శనివారం నిర్వహించిన రాష్ట్ర బంద్ సూర్యాపేట జిల్లాలో విజయవంతమైంది. అన్ని రాజకీయ పక్షాల నాయకులు బంద్ కు మద్దతు ప్రకటించాయి. సూర్యాపేట జిల్లాలోని కోదాడ, హుజూర్నగర్, తుంగతుర్తి, సూర్యాపేట పట్టణ కేంద్రాలలో బంద్ విజయవంతం చేశారు.

2 లో..





# అగ్నిమాపక శాఖ మామూళ్ళ జులుం..?

- నియోజకవర్గ వ్యాప్తంగా అనుమతులు లేకున్నా బాణాసంచా అమ్మకాలు
- మండల కేంద్రాలలో బహిరంగంగా మామూలు వసూలు చేస్తున్న వైనం
- అనుమతులు ఉన్న నిబంధనలకు దూరంగా కొన్ని హోల్సేల్ షాపులు

హుజూర్నగర్ (గరిడేపల్లి), అక్టోబర్ 18, (ప్రభాతవార్త

హుజూర్నగర్ నియోజకవర్గంలో మామూళ్ల వసూళ్లో అవకాశం వస్తే చాలు మేమేమీ తక్కువ కాదు అన్న చందంగా ఫైర్(అగ్నిమాపక శాఖ) అధికారులు, సిబ్బంది మామూలు వసూళ్లకు సిద్ధపడటం చర్చనీయాంశమైంది..మండల కేంద్రాలలో చిన్న చిన్న గ్రామాల్లో కొద్దిపాటి పెట్టుబడి పెట్టి పండగ సందర్భంగా బాణాసంచా అమ్ముకునే వారిపై ఫైర్ సిబ్బంది తమ ప్రతాపం చూపిస్తున్నట్లు ఆరోపణలు వెల్లు వెత్తుతున్నాయి.

14లో...



# మాస్టర్ ప్లాన్ పూర్తి

కలెక్టర్ తేజాస్ నంద్ లాల్ పవర్.

16లో...

సూర్యాపేట, అక్టోబర్18, (ప్రభాతవార్త:

అమృత్ 2.0 పథకానికి ఎంపికైన కోదాడ పట్టణానికి మాస్టర్ ప్లాన్ తయారు చేయడంలో భాగంగా శనివారం మొదటి స్టేక్ హోల్డర్ సమావేశం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా కలెక్టర్ తేజాస్ నంద్ లాల్ పవర్ ఆధ్వర్యంలో జరిగింది.

శ్రీ లక్ష్మీ నరసింహ స్వామివారి సేవలో

## ప్రముఖ బ్యాడ్మింటన్ ఛాంపియన్ పివి సింధు...

2లో...

భువనగిరి, అక్టోబర్ 18 (ప్రభాతవార్త):



## జిల్లాలో బంద్ సంపూర్ణం

*ప్రభాతవార్త, నడిగూడెం,(సూర్యాపేట)*

స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని డిమాండ్ చేస్తూ బీసీ సంఘాలు, వివిధ రాజకీయ పక్షాల నాయకులు, అనుబంధ సంఘాలు శనివారం నిర్వహించిన రాష్ట్ర బంద్ సూర్యాపేట జిల్లాలో విజయవంతమైంది. అన్ని రాజకీయ పక్షాల నాయకులు బంద్ కు మద్దతు ప్రకటించాయి. సూర్యాపేట జిల్లాలోని కోదాడ, హుజూర్నగర్, తుంగతుర్తి, సూర్యాపేట పట్టణ కేంద్రాలలో బంద్ విజయవంతం చేశారు. జిల్లాలోని 23 మండల కేంద్రాలలో కూడా బంద్ చేపట్టి విద్యాసంస్థలు, వాణిజ్య వ్యాపార సంస్థలు మూసి వేయించారు. ఆర్టీసీ బస్సులు తిరగలేదు. ఆయా పట్టణాల్లో ప్రధాన రహదారులపై పార్టీ జెండాలను చేతపట్టి వీధుల్లో, ప్రధాన రహదారులపై ర్యాలీ నిర్వహించారు. ధర్నాలు, రాస్తారోకోలు చేశారు. 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని కోరుతూ నినాదాలు ఇచ్చారు. మండల కేంద్రాల్లో కూడా బీసీ సంఘాలకు వివిధ రాజకీయ పక్షాల నాయకులు మద్దతు ఇస్తూ బంద్ లో పాల్గొన్నారు. కాంగ్రెస్, భారత రాష్ట్ర సమితి, తెలుగుదేశం, తెలంగాణ జన సమితి, సిపిఎం, సిపిఐ, సిపిఐ ఎంఎల్, ఆయా పార్టీల అనుబంధ సంఘాల నాయకులు, బీసీ సంఘాల నేతలు బంద్ లో పాల్గొన్నారు. కోదాడ, సూర్యాపేట ఆర్టీసీ డిపోల వద్ద ధర్నాలు చేశారు. బస్సులను బయటకు రానివ్వలేదు. గట్టి పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశారు. ఎక్కడ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా జాగ్రత్తలు తీసుకున్నారు. ప్రశాంత వాతావరణంలో బందు జరిగేలా చూశారు. ఉమ్మడి నల్గొండ జిల్లాలోని 12 నియోజకవర్గ కేంద్రాల్లో, 73 మండల కేంద్రాల్లో బంద్ పెద్ద ఎత్తున నిర్వహించారు. పార్టీ జెండాలతో నాయకులతో వీధులన్నీ దర్శనమిచ్చాయి. ఈ సందర్భంగా పలువురు నాయకులు రిజర్వేషన్ల విషయంలో కేంద్ర ప్రభుత్వము చొరవ చూపాలని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం కుల గణన చేసి అసెంబ్లీలో ఏకగ్రీవంగా ఆమోదించి గవర్నర్, రాష్ట్రపతికి పంపితే ఉద్దేశపూర్వకంగా ఎలాంటి ఉత్తర్వులు ఇవ్వకుండా రిజర్వేషన్లు అమలు కాకుండా కేంద్ర ప్రభుత్వము అడ్డుకుంటుందని పలువురు కాంగ్రెస్, వామపక్షాల నాయకులు ఆరోపించారు. కేంద్ర ప్రభుత్వంపై బిజెపి ఎంపీలు, ఎమ్మెల్యేలు ఒత్తిడి తేవాలన్నారు. బీసీలను రాజకీయంగా అనగదొక్కే చర్యలు మానుకోవాలన్నారు. ఏళ్ల తరబడి వెనుకబడిన తరగతులు స్థానిక సంస్థల్లో సరియైన ప్రాధాన్యత లేకుండా నష్టపోయారని తీవ్ర అన్యాయానికి గురిచేస్తూ ఆర్థికంగా సామాజికంగా రాజకీయంగా అనగదొక్కుతున్నారన్నారు. కేంద్ర ప్రభుత్వం తీరుకు వ్యతిరేకంగా ఉద్యమాన్ని ముందుకు తీసుకెళ్లాలి అన్నారు. బిల్లు ఆమోదించ చేయకుండా బిజెపి కూడా బందుకు మద్దతు ప్రకటించడం హాస్యాస్పదంగా ఉందన్నారు. రాజ్యాంగం కల్పించిన తొమ్మిదవ షెడ్యూల్లో రిజర్వేషన్ల అంశాన్ని చేర్చాలని బిజెపి ద్వంద వైఖరిని విడనాడాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ బీసీలకు ఇచ్చిన హామీ నిలుపుకుందని కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేలు, నాయకులు పేర్కొన్నారు. కామారెడ్డి డిక్లరేషన్ అమలుకు చర్యలు తీసుకున్నామన్నారు. ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీ హామీ మేరకు కామారెడ్డి డిక్లరేషన్ అమలు చేసినప్పటికీ కేంద్ర ప్రభుత్వము బిల్లు అమలులో మోకాలు అడ్డుతుందని అన్నారు. ఢిల్లీలో కూడా కాంగ్రెస్ పార్టీ నాయకులు, ముఖ్యమంత్రితో సహా మంత్రులు బీసీ సంఘాలను కలుపుకొని ఉద్యమించిన విషయాన్ని గుర్తు చేశారు. బిల్లు ఎంతకాలం పెండింగ్లో ఉంచుతారని పలువురు నాయకులు ప్రశ్నించారు. తెలంగాణ తరహాలో ఉద్యమం చేసి 42!! రిజర్వేషన్లు సాధించుకుంటామన్నారు. నల్లగొండ జిల్లాలోని నకిరేకల్, మిర్యాలగూడ, నాగార్జునసాగర్, మునుగోడు, దేవరకొండ, నార్కెట్ పల్లి, చిట్యాల, చౌటుప్పల్, హాలియా, నిడమనూరు, భువనగిరి జిల్లాలోని భువనగిరి, ఆలేరు, బీబీనగర్ తదితర పట్టణాలలో కూడా పెద్ద ఎత్తున బంద్ నిర్వహించి ధర్నాలు రాస్తారోకోలు, ర్యాలీలు చేపట్టారు. నాయకులు చేసిన నినాదాలతో రహదారులన్నీ మారుమోగాయి. సుదీర్ఘ పోరాటం చేసి 42 శాతం రిజర్వేషన్లు సాధించుకుంటే కొందరు కావాలని కోర్టులను ఆశ్రయించి అడ్డుకున్నారని బీసీ సంఘాల నేతలు ధ్వజమెత్తారు. బీసీలు రాజకీయంగా ఎదగటం ఇష్టం లేక కుట్రలు పన్నుతున్నారని ఆరోపించారు. రాష్ట్రంలో 50 శాతానికి పైచిలుకు బీసీలు ఉండి రాజకీయ పదవులు పొందేందుకు చేస్తున్న ప్రయత్నాలను అడ్డుకుంటున్నారన్నారు. తమ ఉద్యమాన్ని ఎవరు ఆపలేరు అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం కూడా 42 శాతం రిజర్వేషన్లు కల్పించిన తర్వాతే ఎన్నికలకు వెళ్లే ఆలోచనలో కాంగ్రెస్ పార్టీ ఉందని ఈ సందర్భంగా ఆ పార్టీ నాయకులు పేర్కొన్నారు. భవిష్యత్తులో రిజర్వేషన్ల సాధనకు కొనసాగించే బీసీల ఉద్యమానికి ప్రతి ఒక్కరు సహకరించాలని బీసీ సంఘాల నేతలు కోరారు.

## ఫైర్ శాఖ మామూళ్ల జులుం ....?

*హుజూర్నగర్ (గరిడేపల్లి), అక్టోబర్ 18, ప్రభాతవార్త :*

హుజూర్నగర్ నియోజకవర్గంలో మామూళ్ల వసూళ్లో అవకాశం వస్తే చాలు మేమేమీ తక్కువ కాదు అన్న చందంగా ఫైర్(అగ్నిమాపక శాఖ) అధికారులు, సిబ్బంది మామూలు వసూళ్లకు సిద్ధపడటం చర్చనీయాంశమైంది..

మండల కేంద్రాలలో చిన్న చిన్న గ్రామాల్లో కొద్దిపాటి పెట్టుబడి పెట్టి పండగ సందర్భంగా బాణాసంచా అమ్ముకునే వారిపై ఫైర్ సిబ్బంది తమ ప్రతాపం చూపిస్తున్నట్లు ఆరోపణలు వెల్లు వెత్తుతున్నాయి. సిబ్బంది ఫైర్ స్టేషన్ అధికారికి సంబంధించిన వాహనంలో వచ్చి మండల కేంద్రాలలో గ్రామాలలో బాణాసంచా అమ్ముతున్న వారిని గుర్తించి వారి వద్ద నుంచి మామూలు ఇస్తేనే అమ్ముకొని ఇస్తాం లేకపోతే లేదు అంటూ హుకుం జారీ చేస్తున్నట్లు ఆరోపణలు వినపడుతున్నాయి. నియోజకవర్గంలోని పలు మండల కేంద్రాలలో ఎలాంటి అనుమతులు లేకుండానే బాణాసంచా దుకాణాలు పెద్ద ఎత్తున వెలుస్తున్నాయి. లక్షల రూపాయలు వెచ్చించి బాణాసంచా తీసుకొచ్చి జనావాసాల మధ్యనే అమ్మకాలు కొనసాగిస్తుండటం ఫైర్ సిబ్బందికి అవకాశంగా మారింది. అనుమతులు లేకుండా బాణాసంచ దుకాణాలను పెట్టే వారిపై కేసులు పెట్టాల్సింది పోయి ఎంచక్కా మామూలు వసూలు చేసుకుని అనధికారికంగా దుకాణాలు పెట్టుకునేందుకు అవకాశం కల్పిస్తుండటం విడ్డూరంగా ఉంది. అనుమతులు ఉంటే ఒక రేటు, అనుమతులు లేకుంటే ఒక రేటు కేటాయించి మరి మామూలు దందా కొనసాగిస్తున్నట్లు బాధితులు విమర్శిస్తున్నారు. బాణాసంచా దుకాణాల ద్వారా ఎలాంటి ప్రమాదాలు చోటు చేసుకోకుండా జనావాసాలకు దూరంగా నిబంధనలకు అనుగుణంగా అనుమతులు పొంది ఏర్పాటు చేసుకోవాల్సింది ఉండగా ఎక్కడపడితే అక్కడ ఎవరికి వారే ఇష్టానుసారంగా బాణాసంచా దుకాణాలను పెట్టి అమ్మకాలు సాగిస్తున్నారు. ఫైర్ అధికారులు అనుమతులు లేని వారిపై చర్యలు తీసుకోవాల్సి ఉండగా, సదరు అధికారి అనుమతులు లేని దుకాణం వద్దకు వచ్చి బాణాసంచి జప్తు చేస్తామని కేసు పెడతామని చెప్పి వెళ్ళిపోతాడు, ఆ అధికారి వెళ్ళిపోగానే అదే శాఖకు సంబంధించిన సిబ్బంది వచ్చి మామూలు వసూలు చేసి చూసి చూడనట్టుగా వెళ్ళిపోతున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి.

**అనుమతులు ఎలా పొందాలంటే.... :**

బాణాసంచా దుకాణాలను నెలకొల్పే వారు సంబంధిత జిల్లా కలెక్టర్ కార్యాలయంలో కేటాయించిన సెక్షన్ లో దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుంది. అక్కడినుంచి మున్సిపాలిటీ పరిధిలో అయితే ఆర్డిఓ, పోలీస్ శాఖకు దరఖాస్తులు పంపించి లొకేషన్ పరిశీలించి ఎన్ఓసి (నో అబ్జెక్షన్ సర్టిఫికెట్) ఇవ్వాల్సి ఉంటుంది. కలెక్టర్ కార్యాలయం నుంచి వచ్చిన దరఖాస్తుల ఆధారంగా సంబంధిత లొకేషన్ ను మండల కేంద్రాలు అయితే తహసిల్దార్, ఎస్సై లోకేషన్లు పరిశీలించి అనంతరం ఎలాంటి ఇబ్బంది లేదంటూ ఎన్ఓసీలు పోలీస్ శాఖ నుంచి జిల్లా ఎస్పీ కార్యాలయానికి, రెవెన్యూ శాఖ నుంచి కలెక్టర్ కార్యాలయానికి పంపించడం జరుగుతుంది. వాటిని ఆధారంగా చేసుకుని ఫైర్ శాఖ సంబంధిత దరఖాస్తుదారునికి బాణాసంచా దుకాణం పెట్టుకునేందుకు అనుమతి ఇస్తారు. ప్రతి దరఖాస్తుదారుడు 500 రూపాయల చలానా చెల్లించి పెట్టుకోవాల్సి ఉంటుంది.

**ఇష్టానుసారం బాణాసంచా విక్రయాలు :**

మున్సిపాలిటీల పరిధిలో అనుమతులతో బాణాసంచా దుకాణాలను జనావాస లకు దూరంగా అమ్ముకాలు కొనసాగిస్తున్నారు. వీరిలో కొంతమంది ఎలాంటి అనుమతులు లేకుండానే సంబంధిత శాఖ అధికారులకు మామూళ్ల సమర్పించి దుకాణాలు పెట్టుకుని వ్యాపారాలు చేస్తున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. కొన్ని మండల కేంద్రాల్లో ఎలాంటి అనుమతులు లేకుండా పెద్ద ఎత్తున బాణాసంచా దుకాణాలను పెట్టి అమ్మకాలు సాగిస్తున్నారు. ఎలాంటి ప్రమాదం జరగనంతవరకు పరవాలేదు. ఏదైనా ప్రమాదం జరిగితే పరిస్థితి ఏమిటి...? దానికి ఎవరు బాధ్యత వహించాలి...? అని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైనా ఫైర్ శాఖ అధికారులు సిబ్బంది మామూళ్ల మత్తు నుంచి బయటపడి అనుమతులు లేని దుకాణాలన్నింటిని మూసివేయాలని ప్రజలు కోరుతున్నారు. అనుమతులు ఉండి దుకాణాలు పెట్టుకున్న యజమానులు అనుమతులు లేకుండా ఇష్టానుసారం పెట్టుకోవడంతో తాము నష్టపోతున్నామని తమ గోడును వినిపిస్తున్నారు. హుజూర్నగర్ పట్టణంలో ఒకటి హోల్సేల్ దుకాణాలకు, 13 తాత్కాలిక దుకాణాలకు అనుమతులు ఇచ్చినట్టు సమాచారం. నియోజకవర్గం మొత్తంలో 30 దాకా బాణాసంచా దుకాణాలకు అనుమతులు ఇచ్చినట్లు సమాచారం. వీటిలో కొన్ని హోల్సేల్ దుకాణాలు ఎలాంటి నిబంధనలను పాటించకుండానే అమ్మకాలు సాగిస్తున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. ఇవన్నీ తెలిసిన చూసిన ఫైర్ శాఖ అధికారులు నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరిస్తూ చూసి చూడనట్లు పోతుండడంతో ఫైర్ శాఖ అధికారులు సిబ్బందిపై స్థానికులు విమర్శలు ఎక్కు పెడుతున్నారు. దీనికి తోడు హోల్ సేల్ షాప్ లో, అనుమతులు లేకుండా పెట్టిన బాణసంచా దుకాణాలలో ధరలన్నీ సామాన్యుడికి అందులో అందుబాటులో లేకుండా ఉన్నాయి. ఇష్టాను సార్ ధరలు విపరీతంగా పెంచి బాణాసంచను విక్రయిస్తుండడాన్ని స్థానికులు ఆగ్రవ్యక్తం చేస్తున్నారు. ఫైర్ శాఖ అధికారులు ఇప్పటికైనా స్పందించి అనుమతులు లేకుండా జనావాసాల మధ్య అమ్మకాలు కొనసాగిస్తున్న దుకాణాలపై చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. ఈ విషయంపై వివరణ కోసం హుజూర్నగర్ అగ్నిమాపక శాఖ అధికారులను ప్రయత్నించగా స్పందించలేదు.

## నాగార్జునసాగర్ లో ఏపీ గవర్నర్ పర్యటన...

*నాగార్జునసాగర్ ప్రభాతవార్త అక్టోబర్ 18*

ఆంధ్రప్రదేశ్ గవర్నర్ ఎస్ అబ్దుల్ నజీర్ శనివారం కుటుంబ సమేతంగా నాగార్జునసాగర్ ను సందర్శించారు.వీరి రాక సందర్భంగా స్థానికంగా పోలీసులు కట్టుదిట్టమైన భద్రత ఏర్పాటు చేశారు. ముందుగా వీరు స్థానికంగా ఉన్న మహాత్మ జ్యోతిబాపూలే గురుకుల పాఠశాల ప్లే గ్రౌండ్లో ఏర్పాటు చేసిన హెలిపాడ్ వద్దకు చేరుకోగానే!!!!!వీరికి నల్గొండ జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, జాయింట్ కలెక్టర్ నారాయణ అమిత్ !! లు గవర్నర్ దంపతులకు!!!పుష్పగుచ్ఛమిచ్చి!!!ఘన స్వాగతం పలికారు ఆ తర్వాత వీరు పోలీసుల గౌరవ వందనం స్వీకరించిన అనంతరం!!! నేరుగా స్థానిక లాంచి స్టేషన్ కు బయలుదేరి నాగార్జున కొండను సందర్శించి అక్కడ పురావస్తు శాఖ మ్యూజియాన్ని సందర్శించి అక్కడి బుద్ధుని విశేషాలు తెలుసుకున్నారు. ఆ తర్వాత సాయంత్రం తెలంగాణ పర్యాటక శాఖ విజయ విహార్ గెస్ట్ హౌస్ లో బస చేసి తిరిగి ఆదివారం ఉదయం నాగార్జునసాగర్ ప్రాజెక్టు, బుద్ధవనాన్ని సందర్శించి మధ్యాహ్నం మూడు గంటలకు ఆంధ్రప్రదేశ్ బయలుదేరనున్నారు.

## శ్రీ లక్ష్మీ నరసింహ స్వామివారి సేవలో ప్రముఖ బ్యాడ్మింటన్ ఛాంపియన్ పివి సింధు...

*భువనగిరి, అక్టోబర్ 18 (ప్రభాతవార్త):*

ప్రముఖ బ్యాడ్మింటన్ ఛాంపియన్ పీవీ సింధు కుటుంబ సభ్యులతో కలిసి యాదాద్రి భువనగిరి జిల్లాలోని శ్రీ లక్ష్మీ నరసింహస్వామి వారి కల్యాణోత్సవంలో పాల్గొన్నారు. సాంప్రదాయ దుస్తుల్లో ఆలయానికి విచ్చేసిన సింధు కుటుంబం, మొక్కులు చెల్లించుకుని స్వామివారి కళ్యాణోత్సవాన్ని వీక్షి ంచారు. అనంతరం ప్రధాన ఆలయంలో స్వయంభు నరసింహ స్వామివారిని దర్శించుకున్నారు.ఈ సందర్భంగా అర్చకులు వారికి అష్టోత్తర శతనామ పూజలు నిర్వహించి, వేదాశీర్వచనం చేశారు. ఆలయ అధికారులు, అర్చకులు సాంప్రదాయ రీతిలో స్వాగతం పలికి ప్రసాదం అందజేశారు.తరువాత సింధు కుటుంబం క్షేత్రపాలక ఆంజనేయ స్వామి వారిని, ధ్వజస్తంభం దర్శించారు. స్వామివారి దర్శనంతో ఆనందభరితులైన పీవీ సింధు కుటుంబ సభ్యులు, యాదగిరిగుట్టలోని పవిత్ర వాతావరణం, భక్తుల ఉత్సాహం పట్ల సంతోషం వ్యక్తం చేశారు.

## బీసీ సంఘాల ఐకాస రాష్ట్ర బంద్ విజయవంతం

*చిట్యాల రూరల్, అక్టోబర్ 18, ప్రభాతవార్త :*

స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలనే డిమాండ్తో బీసీ సంఘాల ఐక్య కార్యాచరణ కమిటీ ఆధ్వర్యంలో శనివారం ఖిబంద్ ఫర్ జస్టిస్ఖి పేరిట తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా చేపట్టిన బంద్ చిట్యాల మండలంలోని గ్రామాల్లో విజయవంతమైంది. ఉదయం నుంచే వివిధ రాజకీయ పార్టీల నాయకులు, బీసీ సంఘాల ప్రతినిధులు, విద్యార్థి, కుల, కార్మిక సంఘాలు బంద్కు మద్దతుగా నిరసనలు, ర్యాలీలు నిర్వహించారు. వెలిమినేడు గ్రామంలో బీసీ సంక్షేమ సంఘం, కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీ, టీడీపీ, సీపీఎం, సీపీఐ నాయకులు కలిసి ర్యాలీ నిర్వహించారు. గ్రామం నుండి జాతీయ రహదారి వరకు ర్యాలీగా వచ్చి 'బీసీలకు న్యాయం చేయాలి', 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వాలి అంటూ నినాదాలు చేస్తూ ఆందోళన చేశారు. వెంటనే పోలీసులు అక్కడికి చేరుకుని రహదారి మీదకు వచ్చిన వారిని శాంతియుతంగా తరలించారు. గుండ్రాంపల్లిలో అఖిలపక్ష నాయకులు, నేరడ, పెద్దకాపర్తి గ్రామాల్లో బీసీ సంఘాల నాయకులు విద్యాసంస్థలను మూసివేయించగా, పలు వ్యాపార సంస్థలు, ప్రైవేట్ పాఠశాలలు స్వచ్ఛందంగా మూసివేసి బంద్లో పాల్గొన్నారు. బంద్ నేపథ్యంలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా పోలీసులు ముందస్తు భద్రతా చర్యలు చేపట్టారు. ఈ కార్యక్రమాల్లో కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీ, టీడీపీ, సీపీఎం, సీపీఐ, బీఎస్పీ నాయకులు, బీసీ సంఘాలు, వివిధ కులసంఘాల ప్రతినిధులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



## పార్వతి రామలింగేశ్వర స్వామి వారి మాస కళ్యాణం నార్కెట్పల్లి

*ప్రభాతవార్త అక్టోబర్ 18*

మండలంలోని ప్రసిద్ధ హరిహర క్షేత్రం శ్రీ వారిజాల వేణుగోపాలస్వామి దేవస్థానము గోపలాయపల్లి లో కొండపైన గల శ్రీ పార్వతి రామలింగేశ్వర స్వామి వారి ఆలయంలో నేడు మాస శివరాత్రి సందర్భంగా ఉదయం 10:30 నిమిషాలకు శ్రీ పార్వతి రామలింగేశ్వర స్వామి వారి మాసకళ్యాణం అంగరంగ వైభవంగా జరుపబడును కావున భక్తులు అధిక సంఖ్యలో విచ్చేసి స్వామివారి కృపకు పాత్రులు కాగలరని, తదుపరి అన్నప్రసాద వితరణ జరుపబడునని దేవస్థాన చైర్మన్ కోమటిరెడ్డి మోహన్ రెడ్డి రాజేశ్వరి దేవి, కార్యనిర్వాహక అధికారి చిట్టేడి వెంకట్ రెడ్డి తెలిపారు.ప్రతి నెల ఆరుద్ర నక్షత్రం రోజున శ్రీ పార్వతి రామలింగేశ్వర స్వామి వార్లకు మహన్యాసక పూర్వక ఏకాదశ మహా రుద్రాభిషేకం,మాస శివరాత్రి రోజున శ్రీ పార్వతీ రామలింగేశ్వర స్వామివార్ల మాస కళ్యాణం జరుపబడునని, ఆయా కార్యక్రమాలలో పాల్గొనదలచిన భక్తులు దేవాలయ కార్యాలయంలో సంప్రదించాలని కోరారు.

# ఒంటరి మహిళలే టార్గెట్....తస్మాత్ జాగ్రత్త

**నార్కట్పల్లి ప్రభాతవార్త అక్టోబర్ 18**

పుత్తడి ధరలు రోజురోజుకీ పెరుగుతున్న నేపథ్యంలో చైన్ స్నాచర్స్ అరాచకాలు కూడా పెరిగిపోతున్నాయి. ఇప్పటివరకు పట్టణ ప్రాంతాలలో ఎక్కువగా జరుగుతున్నటువంటి దొంగతనాలు ఇప్పుడు మారుమూల పల్లె ప్రాంతాలలో కూడా చోటు చేసుకుంటున్నాయి. ముఖ్యంగా ఒంటరి మహిళలనే టార్గెట్ చేస్తూ వారి మెడలలో ఉన్న బంగారు ఆభరణాలను దోచుకోవడం ఈ మధ్యకాలంలో మరి పెరిగిపోయింది. వ్యవసాయ బావి వద్ద పని చేసుకుంటూ ఒంటరిగా ఉన్న మహిళ మెడలోంచి బంగారు పుస్తెలతాడు చోరీకి యత్నించాడు ఒక దుండగుడు. శనివారం నార్కెట్పల్లి మండలం దాసరి గూడెం గ్రామంలో చోటు చేసుకున్న ఈ సంఘటన స్థానికులలో కలకలం రేపింది. ఉదయం 10 గంటల సమయంలో గ్రామానికి చెందిన ఉప్పుల సునీత వ్యవసాయ క్షేత్రం వద్ద పనులు చేసుకుంటూ ఉండగా మాటువేసిన దుండగుడు ఆమె మెడలో నుండి మంగళసూత్రాన్ని దొంగిలించాడు. ఆమె మెడలోని తాడు ఒక్క ఉదుటున లాగినా రాకపోవడంతో మరోసారి గట్టిగా ప్రయత్నించాడు. దీంతో తేరుకున్న సునీత గట్టిగా అరవడంతో చుట్టుపక్కల పొలాలలో పని చేసుకుంటున్న వారంతా అక్కడికి చేరి దొంగను వెంబడించి పట్టుకొని దేహశుద్ధి చేసి పోలీసులకు అప్పగించారు. గ్రామస్తుల సమాచారం మేరకు అక్కడికి చేరుకున్న పోలీసులు దొంగను అరెస్టు చేశారు. ఘటన పై కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తామని స్థానిక ఎస్సై క్రాంతి కుమార్ తెలిపారు. జరుగుతున్న వరుస దొంగతనాల ఘటనల నేపథ్యంలో ప్రతి ఒక్కరు కూడా ఎవరి జాగ్రత్తలో వారు ఉండాలని, ఎక్కువగా బంగారు ఆభరణాలు ధరించి బయటకు వెళ్ళినప్పుడు పూర్తి జాగ్రత్తలు పాటించాలని, ఒంటరిగా ఉన్నప్పుడు అప్ర మత్తంగా ఉండాలని సూచించారు. ఇటువంటి సమయాలలో ప్రాణాలైనా తీసి దొంగతనం చేయడానికి దొంగలు వెనుకాడరు కాబట్టి ప్రతి ఒక్కరు అప్రమత్తంగా ఉండాలని ఎటువంటి అనుమానాస్పద వ్యక్తులు కనిపించిన తమకు వెంటనే సమాచారం అందించాలని ఆయన కోరారు.



## తెలంగాణ బీసీ జేఏసీ బంద్‌కు కాంగ్రెస్ పార్టీ మద్దతు

**కట్టంగూర్, అక్టోబర్ 18, ప్రభాతవార్త,**



సామాజిక న్యాయం, సమానత్వం, అభివృద్ధియే ధ్యేయంగా బీసీలకు 42!! రిజర్వేషన్ ఇవ్వాలని కాంగ్రెస్ పార్టీ చిత్తశుద్ధితో దృఢమైన మద్దతు ప్రకటించిందని కట్టంగూరు మాజీ జెడ్పిటిసిలు మాద యాదగిరి, సుంకర బోయిన నరసింహ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పెద్ది సుక్కయ్య గౌడ్ లు పేర్కొన్నారు. ఈ మేరకు మండల కేంద్రమైన కట్టంగూర్ లో శనివారం జరిగిన బందులో కాంగ్రెస్ పార్టీ నాయకులు పూర్తిస్థాయిలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ రెడ్డిపల్లి వెంకటమ్మ సాగర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు పెద్ది యాదగిరి, వల్లపు శ్రీనివాస్ రెడ్డి, మిట్టపల్లి శివశంకర్, అయితగోని నరసింహ గౌడ్, గోషిక అంజన్ కుమార్, మర్రి రాజరత్నం, కొంపెల్లి యాదయ్య గౌడ్, గట్టిగార్ల సత్తయ్య, ముక్కామల శేఖర్, రెడ్డిపల్లి వీరస్వామి, బొడ్డుపల్లి సైదులు, బొజ్జ శ్రీను, ఎర్ర వెంకన్నగౌడ్, గాదగోని వెంకన్న గౌడ్, అయితగోని సైదులు గౌడ్, మేడి విజయ్ కుమార్, అంతటి రామకృష్ణ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## మహాత్మా గాంధీ యూనివర్శిటీలో బీసీ బంద్ విద్యార్థి నాయకులు నవీన్ ఆగ్రహ.

**నార్కట్పల్లి ప్రభాతవార్త అక్టోబర్ 18** నల్గొండ జిల్లా మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయంలో బీసీ బంద్ కార్యక్రమం శాంతి యుతంగా, గంభీరంగా కొనసాగింది. బందులో విశ్వవిద్యాలయానికి చెందిన విద్యార్థి సంఘ నాయకులు, ఆర్ట్స్, సైన్స్, కామర్స్, బీటెక్ కాలేజీల విద్యార్థులు ఐక్యంగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా యూనివర్సిటీ బి.ఆర్.ఎస్.వి యూనివర్సిటీ మెయిన్ గేట్ వద్ద నిరసన తెలుపుతూ వాడపల్లి నవీన్, మాట్లాడుతూ స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ ఇస్తామని హామీ ఇచ్చి మాట తప్పిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెంటనే రాజీనామా చేయాలి అని విద్యార్థి నాయకులు అన్ని క్లాసులకు తిరుగుతూ బీసీలకు జరుగుతున్న అన్యాయాన్ని వివరించారూ.అలాగే యూనివర్సిటీలో చదువుతున్న తీది, శీది, శీగి విద్యార్థుల స్కాలర్‌షిప్‌లు విడుదల చేయడంలో ప్రభుత్వం చూపుతున్న వైఖరి నిందనీయం ఆరోపించారువిద్యార్థుల భవిష్యత్తుతో రాజకీయాలు ఆడటం ఆపాలని, బీసీలను మోసం చేస్తూ 'ప్రభువు'లా ప్రవర్తించే రేవంత్ రెడ్డి ప్రజల ముందు సమాధానం చెప్పాలి" అని తీవ్రంగా విమర్శించారు.ఈ నేపథ్యంలో విద్యార్థి సంఘాలు ప్రకటించాయి మా హక్కులు దక్కే వరకు మా పోరాటం ఆగదు అని తెలిపారు.యూనివర్సిటీ నుండి గ్రామాల దాకా విద్యార్థి శక్తి గళం మార్మోగుతుంది తక్షణమే బీసీలకు ఇచ్చిన హామీలు నిలబెట్టాలని తెలిపారు.

## యన్.యస్.యస్. శిక్షణ శిబిరాలు

**డిండి, అక్టోబర్ 18, ప్రభాతవార్త,**



డిండి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జాతీయ సేవా పథకం యూనిట్ 1, 2 ఆధ్యర్యం లో యన్.యన్.యన్. తుత్యక శిబిరాన్ని ఎండగడ్డ తండా, తిరుమలగిరిలో ప్రారంభోత్సవ కార్యక్రమిన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి నల్లగొండ మహాత్మా గాంధీ యూనివర్సిటీ ఐ.యస్.యస్ కోఆర్డినేటర్ డాక్టర్ మిద్దిలేటి ముఖ్య అతిథిగా విచ్చేసి విద్యార్థులను ఉద్దేశించి పూర్తి మిట్లాడుతూ యన్.యస్.యస్. మొక్క ప్రాముఖ్యతను వివరించారు. ఈ ప్రత్యేక శిబిరం వారం రోజుల పాటు జరుగు తుందని, కాబట్టి ఈ వారం రోజులు గ్రామంలోని సమస్య లను గుర్తించాలని, గ్రామంలోని ప్రజల ఆర్థిక సామాజిక విషయాలను కుర్చే సమగ్ర అభివృద్ధికి వివరాలు పొందుపరచాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఇంచార్జి ప్రిన్సిపాల్ యన్. పాండు రంగమ్, ప్రొగ్రాం అధికారులు యం. సంతోష్ సమీర్, వై. కృష్ణయ్య, అధ్యాపకులు ఆంజనేయులు, పరశురాములు, హనుమంతు తదితరులు పాల్గొన్నారు.

## వెలిమినేడు శ్రీకంఠమహేశ్వర స్వామి ఆలయంలో హుండీ చోరీ

**చిట్యాల రూరల్, అక్టోబర్ 18, ప్రభాతవార్త :** చిట్యాల మండలంలోని వెలిమినేడు గ్రామ శివారులో ఉన్న శ్రీకంఠమహేశ్వర స్వామి ఆలయంలో కానుకల హుండీ చోరీకి గురైన ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. శనివారం ఉదయం శ్రీకంఠమహేశ్వరస్వామి దర్శనం కోసం ఆలయానికి వచ్చిన భక్తులు కానుకల హుండీ ధ్వంసమైనట్లు గమనించి వెంటనే ఆలయ కమిటీ సభ్యులకు సమాచారం అందించారు. కమిటీ సభ్యులు ఆలయానికి చేరుకుని ధ్వంసమైన హుండీతో పాటు సీసీ కెమెరాలో దృశ్యాలు పరిశీలించగా, ద్విచక్ర వాహనంపై వచ్చిన ముగ్గురు యువకులు హుండీని పగలగొట్టి అందులోని కొద్దిపాటి నగదును తీసుకుని పరారైనట్లు సీసీ కెమెరాల్లో చోరీ దృశ్యాలు రికార్డయినట్లు గుర్తించారని స్థానికులు తెలిపారు.

## ఎరుకల లింగమ్మ మృతికి మాజీ జడ్పిటిసి మాద యాదగిరి సంతాపం

**కట్టంగూర్, సెప్టెంబర్ 18, ప్రభాతవార్త**



మండల కేంద్రంలోని రామ్ నగర్ కు చెందిన ఎరుకల నాగరాజు మాతృ మూర్తి ఎరుకల లింగమ్మ మృతి చెందడంతో శని వారం కట్టంగూరు మాజీ జడ్పీటీసీ మాద యాదగిరి పుల మాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులను ఓదార్చారు. నివాళులు అర్పించిన వారిలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మిట్టపల్లి శివశంకర్, కొంపెల్లి యాదయ్య గౌడ్, బూరుగు శ్రీను, దార బిక్షం, మర్రి రాజరత్నం, రెడ్డిపల్లి వీరస్వామి, ఎర్ర వెంకన్న, కుంభం అనిల్ కుమార్ రెడ్డి, గద్దపాటి రాములు, యర్కల శశిధర్, ఐతగోని మల్లికార్జున్ గౌడ్, మద్దెల గణేష్, ఐతగోని సైదులుగౌడ్, కొంపెల్లి శ్రీకాంత్ తదితరులు ఉన్నారు.

# నేరాలు-దారుణాలు

## ట్రాక్టర్ కిందపడి ఏఎన్ఎం మృతి

**వలిగొండ అక్టోబర్ 18 ప్రభాతవార్త :**



ట్రాక్టర్ ట్రాలీ కింద పడి ఏఎన్ఎం మృతి చెందిన సంఘటన శనివారం మండలంలోని వర్కట్పల్లి గ్రామంలో చోటుచేసుకుంది. వివరాలు వర్క్ పల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని నాగారం సబ్ సెంటర్లో విధులు నిర్వహిస్తున్న ఏఎన్ఎం సుజాత శనివారం బూరుగడ్డలో విధులు నిర్వహించుకుని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నుండి తిరుగు ప్రయాణంలో తన స్కూటీపై తన కుమారుడిని తీసుకొని ఇంటికి వెళుతుండగా ఆసుపత్రి సమీపంలో ట్రాక్టర్ ట్రాలీ కింద పడి ఆమె అక్కడికక్కడే మృతి చెందగా కుమారునికి స్వల్ప గాయాలయ్యాయి. వర్కట్పల్లి ప్రజలు ఆమె మృతదేహాన్ని చూసి కన్నీరు మున్నీరుగా విలపించారు. సమాచారం తెలిసిన పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం రామన్నపేట ఏరియా ఆసుపత్రికి తరలించి కేసు నమోదు చేసుకున్నట్లు ఎస్సై యుగేందర్ గౌడ్ తెలిపారు.

## అక్రమ ఇసుక ట్రాక్టర్ల పట్టివేత

**డిండి, అక్టోబర్ 18, ప్రభాతవార్త,**

తాటికోల్ వాగు నుంచి అక్రమ ఇసుక రవాణా చేస్తున్న మూడు ఇసుక ట్రాక్టర్ లను చెరుకుపల్లి స్టేజ్ దగ్గర పట్టుకుని వాటిపై కేసు నమోదు చేసినట్టు డిండి ఎస్ఐ సిహెచ్ బాలకృష్ణ తెలిపారు. ఎవరైనా ఇసుక అక్రమ రవాణా చెస్తే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆయన తెలిపారు.

## ఆరుగురు పేకాట రాయుళ్లు అరెస్టు

**రూ.6,700 నగదు, నాలుగు మోటార్ సైకిళ్లు, ఆరు సెల్‌ఫోన్లు స్వాధీనం**

**చిట్యాల రూరల్, అక్టోబర్ 18, ప్రభాతవార్త :** చిట్యాల పోలీస్ స్టేషన్ పరిధిలోని చిన్నకాపర్తి గ్రామ శివారులో పేకాట ఆడుతున్న స్థావరంపై పోలీసులు ఆకస్మికంగా దాడిచేసి ఆరుగురు పేకాట రాయుళ్లను అరెస్ట్ చేశారు. చిట్యాల ఎస్ఐ మామిడి రవికుమార్ కథనం ప్రకారం.. చిట్యాల మండలం చిన్నకాపర్తి గ్రామ శివారులోని ఓవ్యవసాయ పొలం వద్ద ఉన్న గుడిసెలో రహస్యంగా పేకాట అడుతున్నారన్న విశ్వసనీయ సమాచారం మేరకు శనివారం సాయంత్రం ఎస్ఐ తన సిబ్బందితో అక్కడికి చేరుకుని దాడులు చేశారు. రహస్యంగా పేకాట ఆడుతున్న గ్రామానికి చెందిన ఆరుగురిని అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద నుంచి రూ.6,700 నగదు, నాలుగు మోటార్ సైకిళ్లు, ఆరు సెల్‌ఫోన్లు, పేక ముక్కలను స్వాధీనం చేసుకున్నట్లు ఆయన తెలిపారు. ఈ ఘటనలో పట్టుబడిన ఆరుగురిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. మండల పరిధిలో అసాంఘీక కార్య కలాపాలు జరుగుతాయన్న సమాచారం వచ్చిన వెంటనే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అలాంటి వివరాలు తెలిసిన వారు పోలీసు లకు సమాచారం అందించాలనీ, చెప్పిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయని ఎస్ఐ పేర్కొన్నారు.

IN THE COURT OF THE HON'BLE II ADDITIONAL SENIOR CIVIL JUDGE CUM ADDITIONAL CHIEF JUDICIAL MAGISTRATE, AT: MALKAJGIRI
O.S NO.322 OF 2023

Between:
1) Sri. Dantuluri Vijaya Kumar Raju Represented by his GPA Holder C Vijayindranath S/o C. Ravindranath, 42 yrs, Occ: Advocate, R/o 12 11 28, Maruthi Nilayam, Seethphalmandi, Secunderabad 500061 ....plaintiff

AND
1) Gajjala Malsamma and others
To,
1) Smt. Gajjala Sravdya, D/o Gajjala [illegible], Aged about 19 years, Occ: Student, R/o 7-5-, Kondapur, Chada, [illegible], Yadadri Bhuvanagiri, Telangana 50811 (D-5) ...Defendants

Whereas the Plaintiff has instituted against you for SUIT FOR CANCELLATION OF DOCUMENTS WITH PERMANENT AND MANDATORY INJUNCTION and you are hereby summoned to appear in this court in person or by a pleader duly instructed and able to answer all material questions relating to the suit on the 06-11-2025 at 10-30 am in the forenoon to answer the claim, and further you are hereby directed appear before the court on 06 11 2025 at 1030 am And service of this summons by way of this publication, a written statement of your defense and produce on the said day all documents in your possession or power upon which you base your defense.

(BY ORDER OF THE HON'BLE COURT)

Smt. D. Sumitha,
Sri. C. Vijayindranath
office address: 12 11 28, Maruthi Nilayam, Seethphalamandi, Secundrabad 500061.

## నడిగూడెంలో బంద్ విజయవంతం

**నడిగూడెం, అక్టోబర్ 18, ప్రభాతవార్త:**

స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను అమలు చేయాలని కోరుతూ,రిజర్వేషన్లకు సంబంధించి చట్టసభలలో బిల్లుపాస్ చేయాలని అఖిలపక్ష పార్టీల ఆధ్వర్యంలో శనివారము నడిగూడెం లో నిర్వహించిన బంద్ విజయవంతమైనది. ప్రభుత్వ కార్యాలయాలు మూసివేశారు. విద్యాసంస్థలు తెరవలేదు.ఆర్టీసీ బస్సులు డిపోలకే పరిమిత మయ్యాయి. ప్రధాన రహదారిపై కొంతసేపు అఖిలపక్షాల నాయకులు ధర్నా, రాస్తారోకో చేశారు.బీసీలకు న్యాయం చేయాలని నినాదాలు చేశారు.42 శాతం రిజర్వేషన్లు అమల అయ్యేంతవరకు ఉద్యమిస్తామని సామాజిక న్యాయ ఐక్యవేదిక రాష్ట్ర కన్వీనర్ గుండు విజయ రామారావు అన్నారు. బందు సంపూర్ణంగా జరిగింది.గ్రామ వీధుల్లో ర్యాలీ చేపట్టారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బూతుక్కూరి వెంకటరెడ్డి, కోదాడ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఏపూరి తిరుపతమ్మ సుధీర్, మాజీ



జడ్పిటిసి బాణాల కవిత నాగరాజు, మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ గుండు శ్రీనివాస్,ఎన్ఎస్‌యుఐ మండల అధ్యక్షులు కాసాని గోపీ, టిడిపి మండల అధ్యక్షుడు గుండు నాగేశ్వరరావు, దేవరంగుల వీరన్న, సాంబశివరావు, భారత రాష్ట్ర సమితి నాయకులు అనంతుల ఆంజనేయులు, పోలంపల్లి వెంకటేశ్వర్లు, దున్న సుధాకర్, దాసరి శ్రీను, ఎస్కే జలీల్, సుదీప్, ఫిరోజ్, సిపిఎం మండల కార్యదర్శి బెల్లంకొండ సత్యనారాయణ, కొరట్ల శ్రీనివాస్, వీరస్వామి,మస్తాన్,ఎంఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు నవీన్ కుమార్,ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు సైదులు తదితరులు పాల్గొన్నారు. ప్రజా సంఘాల నాయకులు,పార్టీలు అనుబంధ సంఘాలు బందులో పాల్గొని మద్దతు ప్రకటించాయి.

## బీసీ బంద్ విజయవంతం

**కోదాడ, అక్టోబర్18,ప్రభాతవార్త :**



బీసీలకు స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 రిజర్వేషన్ల కోసం చేపట్టిన బంద్ శనివారం పట్టణంలో పట్టణంలోవిజయవంతమైంది. బీసీ సంఘాలు ఇచ్చిన పిలుపుమేరకు కోదాడలో కాంగ్రెస్, బిజెపి, భారత రాష్ట్ర సమితి, సిపిఐ, సిపిఎం,సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ,పార్టీలతోపాటు ఎమ్మార్పీఎస్, మాల మహానాడు, గిరిజన,మైనార్టీ, విద్యార్థి ప్రజా సంఘాల నాయకులు పెద్ద ఎత్తున రోడ్డుపైకి వచ్చి షాపులను బందు చేయించి ధర్నా నిర్వహించారు. సమాజంలో 60శాతం ఉన్న బీసీలకు కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు మినమేషాలు లెక్కబెట్టకుండా రాజ్యాంగంలో తొమ్మిదవ షెడ్యూల్లో చేర్చి బీసీలకు న్యాయం చేయాలన్నారు.ధర్నా కార్యక్రమంలో అన్ని పార్టీల నాయకులు,కుల సంఘాల నాయకులు, విద్యార్థి సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## మునగాల లో బంద్ విజయవంతం

**మునగాల, అక్టోబర్ 18, ప్రభాతవార్త:**



స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను అమలు చేయాలని కోరుతూ , రిజర్వేషన్లకు సంబంధించి చట్టసభలలో బిల్లు పాస్ చేయాలని అఖిలపక్ష పార్టీల ఆధ్వర్యంలో శనివారము మునగాల లో నిర్వహించిన బంద్ విజయవంతమైనది.ఈ సందర్భంగా ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలను సంస్థల ను బంద్ చేయించారు. అనంతరం గ్రామంలో సర్వీస్ రోడ్డు పై రాస్తరోకోగా బయలుదేరి ఫ్లైఓవర్ బ్రిడ్జి వద్ద ధర్నా నిర్వహించారు. అనంతరం పలువురు మాట్లాడుతూ బీసీలకు న్యాయం చేయాలని నినాదాలు చేశారు.42శాతం రిజర్వేషన్లు అమలు చేసేంత వరకు ఉద్యమిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు కొప్పుల జైపాల్ రెడ్డి మార్కెట్ కమిటీ డైరెక్టర్ కాసర్ల కోటేశ్వరావు,టిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు తొగరు రమేష్ టిఆర్ఎస్ సీనియర్ నాయకులు సుంకర అజయ్ కుమార్ సిపిఎం మండల కార్యదర్శి బుర్రి శ్రీరాములు, మేదరమెట్ల వెంకటేశ్వరావు, సిపిఐ మండల కార్యదర్శి చిల్లంచర్ల ప్రభాకర్, సామాజిక కార్యకర్త గంధం. సైదులు పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఇసుక లారీల పట్టివేత

**కోదాడ,అక్టోబర్18,ప్రభాతవార్త:** ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా ఆంధ్ర ప్రాంతం నుండి హైదరాబాదుకు ఇసుకను తరలిస్తున్న రెండు లారీలను రూరల్ పోలీసులు మండల పరిధిలోని రామాపురం క్రాస్ రోడ్ వద్ద శనివారం అదుపులోకి తీసుకున్నట్లు రూరల్ ఎస్సై గోపాల్ రెడ్డి తెలిపారు.ఎలాంటి ఆంధ్రప్రదేశ్ తెలంగాణ ప్రభుత్వాల అనుమతులు లేకుండా ఆంధ్రప్రదేశ్ లోని తూర్పుగోదావరి వాగు లో లోడ్ చేసుకొని హైద్రాబాద్ కు తరలిస్తుండగా రామాపురం క్రాస్ రోడ్డు వద్ద పట్టుబడి చేసినట్లు ఆయన తెలిపారు. ఇద్దరు లారీ డ్రైవర్ల పై, లారీల యజమానులపై కేసునమోదు చేసుకుని ఇసుక తరలింపులో ఎవరి పాత్ర ఉందో అనేది దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన తెలిపారు.

## పార్టీకి తీరని లోటు

**నడిగూడెం, అక్టోబర్ 18, ప్రభాతవార్త :**



మండలంలోని బృందావనపురం గ్రామ మాజీ సర్పంచ్,కాంగ్రెస్ పార్టీ నాయకుడు మండవ అంతయ్య మృతి పార్టీకి తీరని లోటని మండల కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షుడు భూతుక్కూరి వెంకటరెడ్డి అన్నారు.శనివారం గ్రామం లో జరిగిన ఆయన సంతాపసభ లో చిత్రపటానికి పూలమాలలేసి నివాళుల ర్పించారు.అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి ని వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆయన మృతి చాలా బాధాకరమని కుటుంబానికి పార్టీ అండగా ఉంటుందని తెలిపారు. నివాళులర్పించిన వారిలో కాగిత రామచంద్రపురం పిఎసిఎస్ చైర్మన్ గోసుల రాజేష్,నడిగూడెం పిఎసిఎస్ మాజీ చైర్మన్ పుట్టా రమేష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు గుండు శ్రీనివాస్,దున్నా శ్రీనివాస్,బొడ్డు గోవర్ధన్, ముదిరెడ్డి వెంకటరెడ్డి,వేల్పుల సోమయ్య,పుట్టా శ్రీను,కత్తి విజయ్,గుండు విజయ రామరావు,మండల చంద్రయ్య,కంభంపాటి శ్రీనివాస్,మాతంగి మాధవరావు, కుటుంబ సభ్యులు, గ్రామస్తులు తదితరులు ఉన్నారు.

## బీసీల 42 శాతం రిజర్వేషన్ల అమలు చేయాలంటూ బిఆర్ఎస్ ధర్నా

**అనంతగిరి అక్టోబర్ 18 ప్రభాతవార్త:**



బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల కోసం బీసీ సంఘాలు చేపట్టిన రాష్ట్ర బంద్‌కు బీఆర్ఎస్ పార్టీ సంపూర్ణ మద్దతు ప్రకటించింది.ఈ నేపథ్యంలో మండల కేంద్రంలోని ఎన్టీఆర్ చౌరస్తా వద్ద మండల పార్టీ అధ్యక్షుడు నల్ల భూపాల్ రెడ్డి ఆధ్వర్యంలో పార్టీ శ్రేణులు రహదారిపై బైఠాయించారు.42 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని పెద్దపెట్టున నినాదాలు చేశారు.ఈ సందర్భంగా నల్ల భూపాల్ రెడ్డి మాట్లాడుతూ బీసీ బంద్‌లో కాంగ్రెస్, బీజేపీలు మొక్కుబడిగా భాగస్వామ్యం కావొద్దన్నారు.రాజ్యాంగ సవదరణ ద్వారానే 42 శాతం రిజర్వేషన్లు వస్తాయన్నారు.బీసీ రిజర్వేషన్లు తగ్గిస్తే తీవ్ర పరిణామాలు ఉంటాయని హెచ్చరించారు.ఎట్టిపరిస్థితుల్లో బీసీలకు ఒక్క శాతం రిజర్వేషన్ కూడా తగ్గడానికి వీళ్లేదని స్పష్టం చేశారు.బీసీ రిజర్వేషన్ల పేరుతో కాంగ్రెస్ పెద్ద డ్రామా ఆడుతోందని మండిపడ్డారు.కాంగ్రెస్ పార్టీకి కాంగ్రెస్ ప్రభుత్వానికి బీసీలపై ఎలాంటి చిత్తశుద్ధి లేదని విమర్శించారు.ఈ కార్యక్రమంలో పార్టీ ప్రధాన కార్యదర్శి గుగులోతు శ్రీనివాస్ నాయక్, ఉపాధ్యక్షులు అఫ్జల్ పార్టీ సీనియర్ నాయకుడు పందిరి వీరయ్య, మోజెష్, ఎస్సీ సెల్ అధ్యక్షులు లక్ష్మలా వెంకటప్పయ్య,మండల ఎస్టీ సెల్ అధ్యక్షులు భూక్యా బోస్,గరిడేపల్లి సైదులు,గ్రామ శాఖ అధ్యక్షులు పూర్ణ చంద్రరావు, సుధాకర్,కాకాని వెంకటేశ్వర్లు,కంటూ శ్రీకాంత్,శ్రీను బాబు, జయరాం, కాసిం,గురవయ్య,దొంగరి నాగేశ్వరావు,చల్లమయ్య,మట్టపల్లి శ్రీను,అజ్మీర శ్రీను,భూక్యా కోటేశ్వరావు,గుగులోతు సైదా,బెల్లంకొండ ఏడుకొండలు, రామారావు,యాకుబ్,అన్ని గ్రామాల మాజీసర్పంచ్‌లు,ఎంపీటీసీలు, గ్రామశాఖ అధ్యక్షులు, కార్యదర్శులు, నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## కోదాడ వార్త



## కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

**నడిగూడెం, అక్టోబర్ 18, ప్రభాతవార్త:**



కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యం విక్రయించి ప్రభుత్వం కల్పిస్తున్న 500 రూపాయలు బోనస్ పొందాలని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బూతుక్కూరి వెంకటరెడ్డి కోరారు.శనివారం నడిగూడెం మండలం కాగిత రామచంద్రపురం పిఎసిఎస్ ఆధ్వర్యంలో కరివిరాల గ్రామంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు.సందర్భంగా మాట్లాడుతూ రైతులు దళారులను నమ్మిమోసపోవద్దని కొనుగోలు కేంద్రాల ను ఉపయోగించుకొని ప్రభుత్వ అందిస్తున్న మద్దతు ధర పొందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఫ్యాక్స్ చైర్మన్ గోసుల రాజేష్, ఏవో గోలి మల్సూర్,ఆర్ఐ గోపాలరావు,కాంగ్రెస్ పార్టీ నాయకులు నాగిరెడ్డి లింగారెడ్డి, రణబోతు విశ్వనాథరెడ్డి,గుండు శ్రీనివాస్,దున్న శ్రీనివాస్,మిడిదొడ్డి శ్రీనివాస్,ఏఈఓ లు ఉప్పయ్య,మోనిక సీఈఓ శ్రీనివాసరావు,మాజీ వార్డు సభ్యులు,రైతులు,పిఎసిఎస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలకు పూర్వ విద్యార్థులు బ్యాగులు పంపిణీ


**అనంతగిరి అక్టోబర్ 18 ప్రభాతవార్త:**



మండలంలోని మొగలాయి కోట గ్రామంలో గల మండల పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుతున్న 50 మంది విద్యార్థులకు పూర్వ విద్యార్థి చిక్కుళ్ళ చరణ్ ఆద్వర్యంలో శనివారం స్కూల్ బ్యాగులు, స్టేషనరీ ఐటమ్స్, ఎన్ఎంఎంఎస్ స్టడీ మెటీరియల్ పంపిణీ చేశారు.ఈ సందర్భంగా మండల విద్యాధికారి తల్లాడ శ్రీనివాసరావు చేతుల మీదుగా విద్యార్థులకు అందజేశారు.ఆయన మాట్లాడుతూ విద్యార్థుల వసతుల కల్పనకు పూర్వ విద్యార్థులు చేస్తున్న కృషి అభినందనీయమని అన్నారు. విద్యార్థులు చదువు పై శ్రద్ధచూపించి బాగాచదివి ఉన్నతస్థితికి ఎదగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు నిర్మల,పూర్వ విద్యార్థులు వీరబ్రహ్మాచారి,నరసింహారావు,రంగమ్మ,శ్రావణి,ఉమాదేవి,రాజేశ్వరి,ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## హెల్త్ సిబ్బంది నిరక్ష్యం గా వ్యవహరించవద్దు

### డిఎంహెచ్వో చంద్రశేఖర్



**మునగాల,అక్టోబర్18,ప్రభాతవార్త:** విధులపట్ల హెల్త్ సిబ్బంది నిరక్ష్యం వ్యవహరించవద్దని డిఎంహెచ్ఓ చంద్రశేఖర్ అన్నారు. శనివారం మండల కేంద్రంలోని ప్రాథమికవైద్యశాలను ఆకస్మికంగా తనిఖీచేశారు.ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ విధిగా హాజరు కావాలన్నారు. ఏఎన్ఎంలు పిల్లలకు వేసే టీకాల విషయంలో రిజిస్టర్లో తప్పక నమోదు చేయాలన్నారు. దీనిపై ప్రతివారం డాక్టర్ రవీందర్ పరిశీలించాలని ఆయన ఆదేశించారు.ఆరోగ్య సిబ్బంది విధుల పట్ల నిరక్ష్యంగా వ్యవహరిస్తే శాఖ పరమైన చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ రవీందర్ వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులను తీర్చిదిద్దడంలో టీచర్ శైలజ పాత్ర అభినందనీయం

**మండల విద్యాధికారి గుండా కృష్ణమూర్తి**

**హాలియా, అక్టోబర్ 18, ప్రభాతవార్త:**

విద్యార్థుల్లో క్రమశిక్షణ, సమయపాలన, యూనిఫామ్ ధరించడం లాంటి విషయాల్లో విద్యార్థులను తీర్చిదిద్దడంలో టీచర్ శైలజ పాత్ర అభినందనీయమని అనుముల మండల విద్యాధికారి గుండా కృష్ణమూర్తి అన్నారు. శనివారం హాలియా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో స్కూల్ అసిస్టెంట్ గా పని చేస్తూ ఇటీవల గెజిటెడ్ హెడ్మాస్టర్ గా పదోన్నతి పొందిన అన్నా బత్తుల శైలజకు ఏర్పాటు చేసిన వీడ్కోలు సన్మాన కార్యక్రమంలో పాల్గొని మాట్లాడుతూ విద్యార్థుల మానసిక స్థితిని గ్రహించి వారికి విద్యనందించడంలో మరియు ఇన్చార్జి ప్రధానోపాధ్యాయురాలుగా ఉపాధ్యాయులను సమన్వయం చేయడంలో ఆమె కృషి ఎనలేనిది అన్నారు. అంకితభావంతో పనిచేయాలని దృక్పథం కలిగిన ఉపాధ్యాయురాలు కాబట్టే పలువురు ఉపాధ్యాయులు విద్యార్థులు ఆమె పనిచేసిన కాలంలో వ్యవహరించిన తీరు, ఆమె ద్వారా నేర్చుకున్న పద్ధతులను గుర్తు చేయడం మరియు విద్యార్థులు టీచర్ ద్వారానే మారమని తమ ఉపన్యాసం చెప్పడం సంతోషకరమని ప్రతి ఉపాధ్యాయుడు ఈ విధంగా వ్యవహరించి మన పాఠశాలకు వచ్చిన విద్యార్థులకు బోధన చేయాలని సూచించారు. అనంత ఉపాధ్యాయురాలు శైలజ మాట్లాడుతూ విద్యాలయమే మన ఇల్లుగా విద్యార్థులే మన పిల్లలుగా బోధన జరిగినప్పుడే



ఫలితం సాధ్యమవుతుందని, బోధన అంటే కేవలం జ్ఞానం అందించడమే కాదు అది విలువలతో కూడుకున్నదై ఉండాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయురాలు శైలజ బాలకృష్ణ దంపతులను ఘనంగా డిపార్ట్మెంట్ల వారిగా ఉపాధ్యాయులు మరియు తరగతుల వారిగా విద్యార్థులు పిఆర్టియు టిఎస్, యుటిఎఫ్ సంఘాల వారిగా పూర్వవిద్యార్థులు శాలువాలతో సన్మానించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు సైదులు, నరసింహారెడ్డి, రామకృష్ణా రెడ్డి, వెంకట్రామిరెడ్డి, అరవింద్, నోవా, రవీందర్, అంజయ్య, చంద్రయ్య సైదిరెడ్డి, రవి, ముజాహిత్ అలీ, నాగేశ్వరరావు ,సుందరయ్య, యుటిఎఫ్ ప్రసాద్, మహిళా ఉపాధ్యాయురాలు పార్వతమ్మ, కృష్ణవేణి, శకుంతల, కృష్ణవేణి, శ్రీదేవి, వసంత, మాధవి, రాయల్, కల్పలత తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం

**సైకిల్ స్టాండ్ ఏర్పాటు ఎం.ఆర్.సి ఫౌండేషన్ కు అంకురార్పణ**

**హాలియా, అక్టోబర్18, ప్రభాతవార్త:**

1985-86 విద్యా సంవత్సరంలో హాలియా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదివిన పూర్వ విద్యార్థులు వారితోపాటు 1992 వరకు చదివిన విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం శనివారం హాలియా పెన్షనర్ భవన్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా 40 సంవత్సరాల వారి బాల్య జీవితాన్ని గుర్తు తెచ్చుకునే విధంగా పాఠశాలలో నిర్వహించిన ప్రార్థన సమయానికి హాజరై మార్చ్ ఫాస్ట్ ద్వారా తరగతి గదిలోకి వెళ్లి తమ మధురానుభూతులను నెమరు వేసుకున్నారు. ఒక సందర్భంలో భావోద్వేగానికి గురయ్యారు. అందరూ కలిసి సహబంతి భోజనాలు చేశారు. అనంతరం నాడు చదువు చెప్పిన గురువులను విద్యార్థులంతా గురువుల పాదాలను కడిగారు. వారు నేడు ఏ స్థాయిలో ఉన్న గురువుకి ఇవ్వాల్సిన గౌరవం ఇవ్వడం పలువురిని విశేషంగా ఆకర్షించింది. ఇదే సందర్భంగా తమ ఎదుగుదలకు కారణమైన వారి మధ్య లేని గురువు రామానుజాచార్యులను స్మరించుకొని వారి పేరు మీద పేద విద్యార్థులకు విద్యను అందించాలని లక్ష్యంతో ఎంఆర్సి ఫౌండేషన్ను 500 మంది విద్యార్థులచే ఏర్పాటు చేయడానికి నేటి సమ్మేళనంలో అంకురార్పణ చేశారు. అదేవిధంగా పాఠశాల విద్యార్థుల కోసం పూర్వ విద్యార్థి వ్యాపారవేత్త వజ్రతేజ రైస్ క్లస్టర్ ప్రైవేట్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ చిట్టిపోలు యాదగిరి



మరియు పూర్వ విద్యార్థులు కలిసి ఏర్పాటుచేసిన పెద్ద సైకిల్ స్టాండ్ ను గురువులచేత ప్రారంభించారు. అనంతరం మొక్కలు నాటారు. 40 సంవత్సరాల క్రితం వారు నాటిన మొక్కలను స్పర్శించారు. కార్యక్రమంలో నాటి ఉపాధ్యాయులు నరసింహారావు, ప్రభాకర్‌రావు, పాండరయ్య, హనుమంతరావు, యాదగిరి రెడ్డి, మోహన్ రెడ్డి, సత్యనారాయణ రాజు, మల్లయ్య, సోమయ్య, 1986వ సంవత్సరం10వతరగతి విద్యార్థులు చిట్టిపోలు యాదగిరి, కాకునూరి వెంకటేశం, నక్క శేఖర్, షేక్ జలీల్, కుకుడాల ఆంజనేయులు, మహేందర్, పాల్వాయి శంకర్, గుర్రం శ్రీను, వాడాల వెంకటయ్య, షేక్ మహమ్మద్ హుస్సేన్, వెంకటనారాయణ రెడ్డి, మాల కొండయ్య, నాగిరెడ్డి, చంద్రశేఖర్, గంజి శ్రీను, నరసింహ, రవీంద్రచారి, గంజి శ్రీను, శేఖర్, రవీందర్ రెడ్డి, అశోక్, వెంకట్ రెడ్డి, జితేందర్ రెడ్డి, ఖాజమైన, సైదయ్య, అన్నపూర్ణ, శ్రీదేవి, జ్యోతి, నాగలక్ష్మి, యాదమ్మ, విజయ, పద్మ, ఆశ బేగం, సులోచన, మంగమ్మ తదితరులు పాల్గొన్నారు.

## నాగార్జునసాగర్ లో ఏపీ గవర్నర్ పర్యటన

**నాగార్జునసాగర్, అక్టోబర్ 18, ప్రభాతవార్త:**



ఆంధ్రప్రదేశ్ గవర్నర్ ఎస్ అబ్దుల్ నజీర్ శనివారం కుటుంబ సమేతంగా నాగార్జునసాగర్ ను సందర్శించారు. గవర్నర్ రాక సందర్భంగా స్థానికంగా పోలీసులు కట్టుదిట్టమైన భద్రత ఏర్పాటు చేశారు. ముందుగా వీరు స్థానికంగా ఉన్న మహాత్మ జ్యోతిబాపూలే గురుకుల పాఠశాల ప్లే గ్రౌండ్లో ఏర్పాటు చేసిన



హెలిపాడ్ వద్దకు చేరుకోగానే వీరికి నల్గొండ జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, జాయింట్ కలెక్టర్ నారాయణ అమిత్‌లు గవర్నర్ దంపతులకు పుష్పగుచ్ఛమిచ్చి ఘన స్వాగతం పలికారు. పోలీసుల గౌరవ వందనం స్వీకరించిన అనంతరం నేరుగా స్థానిక లాంచి స్టేషన్ కు బయలుదేరి నాగార్జున కొండను సందర్శించి అక్కడ పురావస్తుశాఖ మ్యూజియాన్ని సందర్శించి అక్కడి బుద్ధుని విశేషాలు తెలుసుకున్నారు. ఆ తర్వాత సాయంత్రం తెలంగాణ పర్యాటక శాఖ విజయ విహార్ గెస్ట్ హౌస్ లో బస చేసి తిరిగి ఆదివారం ఉదయం నాగార్జునసాగర్ ప్రాజెక్టు, బుద్ధవనాన్ని సందర్శించి మధ్యాహ్నం మూడు గంటలకు ఆంధ్రప్రదేశ్ బయలుదేరనున్నారు.

## పశు వైద్య సిబ్బందికి ప్రశంసలు

**హాలియా, ప్రభాతవార్త, అక్టోబర్ 18:**





అనుముల మండలంలోని పేరూరు మదారి గూడె గ్రామ మార్గ మధ్యమంలోని పేరూరు వాగు పై వంతెన అకస్మాత్తుగా వర్షాల వలన కూలి పోవడం జరిగింది. రాకపోకలకు కొంత అంతరాయం ఏర్పడినప్పటికి శనివారం మహిపాల్ రెడ్డి ఆధ్వర్యంలో పశువైద్య సిబ్బంది హమీద్, జూనియర్ వెటర్నరీ ఆఫీసర్ టీం తిరిగి వెనక్కి వెళ్లకుండా కాలినడకతో పేరూరు గ్రామానికి చేరుకొని అన్ని పశువులకు గాలికుంటు నివారణ టీకాలు చేసి వృత్తిపట్ల తమకున్న నిబద్ధతను విధి నిర్వహణ పట్ల తమకున్న చిత్తశుద్ధిని చాటారు. ఈ సందర్భంగా జిల్లా పశువైద్య మరియు పశుసంవర్ధక శాఖ అధికారి డాక్టర్ జి.వి.రమేష్ పశువైద్య సిబ్బందిని ప్రశంసించారు. జిల్లాలో అన్ని గ్రామాలలోని పశువులకు గాలికుంటు వ్యాధి నిరోధకటీకాలు అందించాలని రైతులందరూ ఉచిత గాలికుంటు నివారణ టీకాల కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

నాగార్జున సాగర్ వార్త

## బంద్ ప్రశాంతం

**త్రిపురారం. అక్టోబర్ 18, ప్రభాతవార్త:**




బీసీలకు చట్టబద్ధంగా 42 రిజర్వేషన్ అమలులో నెలకొన్న సందిగ్ధతపై నిరసిస్తూ బీసీ సంఘాల ఆధ్వర్యంలో శనివారం చేపట్టిన రాష్ట్ర బంద్ మండలంలో ప్రశాంతంగా సంపూర్ణంగా జరిగింది. అఖిలపక్షాల మద్దతుతో నిర్వహించిన ఈ బంద్ కు అన్ని వ్యాపార, వాణిజ్య విద్యాసంస్థల ప్రభుత్వ కార్యాలయాల వారు స్వచ్ఛందంగా మద్దతు ప్రకటించారు. బందుకు సంఘీభావం ప్రకటించిన బీసీ సంఘాల ప్రతినిధులు, అఖిలపక్ష నాయకులు మండల కేంద్రంలో భారీ ర్యాలీ నిర్వహించి బందు విజయవంతానికి కృషి చేశారు. ఈ కార్యక్రమంలో బీసీ సంఘాల నాయకులతో పాటు వివిధ రాజకీయ పార్టీల చెందిన నాయకులు, వివిధ కుల, ప్రజా సంఘాల నాయకులు పాల్గొని సంఘీభావం ప్రకటించారు.

## తెలంగాణ రాష్ట్ర బీసీ సంఘం ఆధ్వర్యంలో రాష్ట్ర బందు విజయవంతం

**నాగార్జునసాగర్, అక్టోబర్ 18, ప్రభాతవార్త :**



నందికొండ మున్సిపాలిటీలోన కాలనీలలో బంధు ప్రశాంతంగా జరిగింది. బీసీ జేఏసీ అఖిలపక్షం ఆధ్వర్యంలో స్థానిక నాట్కో ట్రస్టను వ్యాపార సంస్థలు ప్రభుత్వ సంస్థలు విద్యాసంస్థలు బ్యాంకులు అన్నీ బంద్ చేసి అనంతరం ఇందిరాగాంధీ బొమ్మ సర్కిల్ నందు ధర్నా రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా జేఏసీ నాయకులు మాట్లాడుతూ బీసీలకు 42 రిజర్వేషన్ వచ్చేవరకు ఈ పోరాటం ఆగదు అన్నారు ఇప్పటికైనా రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలు బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అమలయ్యే విధంగా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిసి జేఏసీ నాయకులు హీరే కార్ రమేష్ ,జి బుషరాజు కృష్ణయ్య, ఉర శ్రీనివాస్, సత్యనారాయణ ఉక్కు. ఆర్ ఎల్ ప్రసాదు. శ్రీనివాస చారి, వెంకన్న ముదిరాజు చంద్రయ్య యాదవ, దుర్గయ్య, అఖిలపక్ష నాయకులు కాంగ్రెస్ నాయకులు కె.రామకృష్ణారెడ్డి. భూష రాజుల కృష్ణయ, మాయకోటి శంకర్, మంజుల జనార్ధన్ సిపిఎం వల్లపూర్ నాగర్జున ,హరి చందు, తెమ్మెర్స్ను నాయకులు ఆదాస్ విక్రమ్ బీజేపీ నాయకులు రామదాసు ,జిటి రాజు తదితరులు పాల్గొన్నారు.

## బంద్ ప్రశాంతం



**నిడమనూరు, ప్రభాతవార్త, అక్టోబర్18:** నిడమనూరు మండల కేంద్రంలో బీసీలకు చట్టబద్ధత 42 రిజర్వేషన్ అమలులో నెలకొన్న సందిగ్ధత పై నిరసిస్తూ బీసీ సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో శనివారం చేపట్టిన రాష్ట్ర బంద్ మండలంలో ప్రశాంతంగా జరిగింది. కాంగ్రెస్, టిఆర్ఎస్, అఖిలపక్షాల మద్దతుతో బీసీ సంఘాల జేఏసీ నాయకులతో బందుకు అన్ని వ్యాపార, వాణిజ్య సంస్థలు, విద్యాసంస్థలు, ప్రభుత్వ ప్రైవేటు కార్యాలయాలు వారు స్వచ్ఛందంగా మద్దతు ప్రకటించారు. బీసీ బందుకు వివిధ సంఘాల ప్రతినిధులు మండల కేంద్రంలో భారీర్యాలీ నిర్వహించి బంధు విజయవంతం చేశారు. బీసీ సంఘాల నాయకులతోపాటు వివిధ రాజకీయ పార్టీలకు చెందిన నాయకులు, ప్రజాసంఘాలు, వివిధ కుల సంఘాల నాయకులు పాల్గొనిబంద్ విజయవంతం చేశారు.

# హనుమాన్ దీక్ష గోడపత్రిక ఆవిష్కరణ



**చింతపల్లి,18అక్టోబర్,ప్రభాతవార్త:** హనుమాన్ దీక్ష ఆధ్యాత్మిక భావాలను పెంపొందించడంతోపాటు ఆరోగ్యానికి ఎంతో మేలు చేకూరుస్తుందని హనుమాన్ శక్తి జాగరణ రాష్ట్ర యువజన అధ్యక్షుడు బత్తుల పరమేష్ అన్నారు. శ్రీశ్రీ కేతావత్ జయరాం గురుస్వామి ఆదేశాలమేరకు చింతపల్లి మండల కేంద్రంలోని శ్రీ రాజరాజేశ్వరి దేవాలయ ప్రాంగణంలో కార్తీకమాసాన్ని పురస్కరించుకుని నిర్వహించే మండలదీక్ష గోడపత్రికలను శనివారం హనుమాన్ ఆలయంలో హనుమాన్ శక్తి జాగరణ రాష్ట్ర యువజన అధ్యక్షుడు బత్తుల పరమేష్ ,హనుమాన్ శక్తి జాగరణ జిల్లా కోశాధికారి గోడుగు శీనయ్యయాదవ్, మండల అధ్యక్షుడు కడారి రవియాదవ్‌లు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల23నుంచి 26వరకు హనుమాన్ మండలదీక్ష మాలధారణ ప్రారంభమవుతుందని తెలిపారు. మండలంలో ఉన్న అన్ని గ్రామాలలో హిందువులు హనుమాన్‌దీక్ష 41రోజులు ధరించి విజయవంతం చేయాలని కోరారు. అదేవిదంగా నవంబర్ 15న నల్లగొండ ఎన్జీ కాలేజిగ్రౌండ్‌లో లక్ష గలార్చన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. చన్నీటి స్నానంతో రోగాలు దూరమవుతాయని, చెప్పులు లేకుండా నడవడంతో రక్తప్రసరణ మెరుగవుతుందని, ఏక భుక్తంతో శరీర ఆకృతి మారిపోయి సాత్విక ఆహారంతో రోగాలు దరిచేరవన్నారు. నేలపై నిద్రించడంతో ఎన్నో ఎలాంటివి దూరంఅవుతాయని, నుదిటిపై చందనం ధరించడంద్వారా నుదిటి మద్యభాగంలో అతిసున్నితమైన నరాలకు చల్లదనాన్ని ఇస్తుందని తెలిపారు. హనుమాన్ దీక్ష స్వీకరిస్తే మనసు ప్రశాంతంగా ఉంటుందన్నారు. దైవ చింతనతోపాటు ఆరోగ్యంగా ఉండవచ్చని తెలిపారు. ఆధ్యాత్మికతతో గడపడం సంతోషంగా ఉంటుందని వివరించారు. ఈ కార్యక్రమంలో సోమరాజు ప్రదీప్, కోమిరిశెట్టి వెంకటయ్య, కంచుకట్ల వినోద్, మల్లేష్, బాలకృష్ణ, సతీష్, కృష్ణ, అంజి, శివ, రమేష్ పాల్గొన్నారు.

# మర్రిగూడలో ప్రశాంతంగా ముగిసిన బంద్





**మర్రిగూడ,18అక్టోబర్,ప్రభాతవార్త:** 42శాతం బిసి రిజర్వేషన్లపై బిసి జేఏసి ఇచ్చిన పిలుపుమేరకు మర్రిగూడ మండల కేంద్రంలో బిసి సంక్షేమసంఘం ఆధ్వర్యంలో చేపట్టిన బంద్ శనివారం ప్రశాంతంగా జరిగింది. స్వచ్ఛందంగా వ్యాపార, వాణిజ్య సంస్థలను మూసివేశారు. విద్య, ప్రభుత్వ, ప్రైవేటు సంస్థలు కూడా స్వచ్ఛంధంగా మూసివేసి బిసి కులాలకు 42శాతం రిజర్వేషన్ ఇచ్చేవిదంగా రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలపై ఒత్తిడి తెచ్చేవిదంగా ప్రతి ఒక్కరూ కార్యక్రమం ప్రశాంతంగా పాల్గొని ధర్నాను విజయవంతం చేశారు. మర్రిగూడ ఎస్ఐ ఎం.కృష్ణారెడ్డి సమక్షంలో సిబ్బంది పాల్గొని ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా బంద్ కార్యక్రమాన్ని వీక్షించి సంతృప్తి చెందారు. బంద్ కార్యక్రమంలో భాగంగా మోడల్ స్కూల్ విద్యార్థులు, తహసీల్దార్ కార్యాలయం, ప్రైవేటు విద్యాసంస్థలు, వ్యాపారసంస్థలు స్వచ్ఛంధంగా పాల్గొని విజయవంతం అయ్యేలా చేశారు. అనంతరం ర్యాలీ నిర్వహించి తమకు అందాల్సిన 42శాతం భాగాన్ని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అందించాలని పెద్ద ఎత్తున నినదించారు. ఈ కార్యక్రమానికి పార్టీలకు అతీతంగా కాంగ్రెస్, సిపిఐ, సిపిఐ ఎం, టిడిపి, టిఆర్ఎస్, బిజెపి, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ కులసంఘాల నాయకులు బందుకు బిసి సంఘనాయకులకు మద్దతు తెలిపారు. మర్రిగూడ మండలంలోని అన్ని పార్టీల, బిసి సంఘాల నాయకులు వట్టిపల్లి చౌరస్తానుండి బస్టాండ్ వరకు ర్యాలీ నిర్వహించి నిరసనలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో బిసి సంక్షేమసంఘం జిల్లా ఉపాధ్యక్షుడు కుక్కడం ముత్యాలుగౌడ్, కాంగ్రెస్‌పార్టీ మండల అధ్యక్షుడు శ్రీరామదాసు శ్రీనివాస్, బిజెపి మండల అధ్యక్షుడు పాత్లావత్ రాజేందర్ నాయక్, బిసిసంఘం మండలఅధ్యక్షుడు చెరుకు శ్రీరామ్‌గౌడ్, మాల్ మార్కెట్ వైస్ చైర్మన్ నక్క శ్రీనివాస్, మాజి చైర్మన్ దంటు జగదీష్, మాఈజ ఎంపిపి అనంతరాజు గౌడ్, గౌడసంఘం మండల అధ్యక్షుడు పందుల రాములుగౌడ్, బిసి సంఘం యూత్ అధ్యక్షుడు జింకల కొండల్‌ముదిరాజ్, చెరుకు లింగంగౌడ్, టిడిపి మండలఅధ్యక్షుడు దోమల వెంకటయ్య, మాజీ సర్పంచ్ నల్ల యాదయ్య, మాజీ ఎంపిటిసి వెంకటంపేట బాలయ్య, బూడిద సురేష్, మారగోని రామన్న, జమ్ముల వెంకటేష్, ఏర్పుల యాదయ్య, బుర్ర శేఖర్, సల్పోజు రామలింగాచారి ,జక్కలి అంజయ్య, నక్క తిరుపతయ్య, శిరిపంగి శ్రీనివాస్, వివిద సంఘాల నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# 42శాతం రిజర్వేషన్లు చిత్తశుద్ధితో అమలు చేయాలి



**చండూరు,18అక్టోబర్,ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు బిసిలకు 42శాతం రిజర్వేషన్ అంశంలో తెలంగాణ బిసి జేఏసి రాష్ట్ర బంద్ పిలుపులోభాగంగా భారతీయ జనతాపార్టీ చండూరు మండల, మున్సిపల్‌శాల ఆధ్వర్యంలో సంపూర్ణమద్దతు తెలియజేస్తూ శనివారం బంద్ కార్యక్రమంలో పాల్గొన్నారు. మండల కేంద్రంలో ఉన్న వివిద ప్రభుత్వ, ప్రైవేట్ సంస్థలను బంద్ చేయించారు. బిసిలకు 42శాతం రిజర్వేషన్ విషయంలో రాష్ట్ర ప్రభుత్వం చిత్తశుద్ధితో న్యాయపరంగా అమలయ్యేలా కృషి చేయాలని, కంటితుడుపు చర్యలకు పోయి బిసిలను మోసం చేయవద్దని హెచ్చరించారు. బిసిలకు 42శాతం రిజర్వేషన్ అమలుచేసి స్థానిక సంస్థల ఎన్నికలకు వెళ్లాలని, లేదంటే బిజెపి ఆధ్వర్యంలో పెద్దఎత్తున ఉధ్యమం చేస్తామని తెలిపారు. అనంతరం ఆర్డీవోకు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యఓఉడు ముదిగొండ ఆంజనేయులు, మున్సిపాల్ బిజెపి పందుల సత్యంగౌడ్, ఓబిసి మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి కోమటి వీరేశం, జిల్లా కౌన్సిల్ సభ్యుడు భూతరాజు శ్రీహరి, సింగల్‌విండో డైరెక్టర్ బోడ ఆంజనేయులు, జిల్లా నాయకులు సముద్రాల వెంకటేశ్వర్లు ,తడకమల్ల శ్రీధర్, మాదగోని నాగార్జున, మండల, మున్సిపల్ ప్రధాన కార్యదర్శులు ఆవుల అశోక్, భూతరాజు స్వామి, సోమ శంకర్, యువమోర్చా నాయకులు పేర్ల గణేష్, మన్నెం ప్రవీణ్, ఓబిసి మోర్చా పట్టణ అధ్యక్షుడు గండు శ్రీకాంత్, ఉపాధ్యక్షుడు, మండల కార్యదర్శి ఇరిగి శివ, బూత్ అధ్యఓఉడు చిట్టిప్రోలు వెంకటేశం, పున్న అరుణోదయ, తోకల రవీందర్ కట్కూరి రామలింగం, మాలకేడి రాజేష్‌కన్నా, నాయకులు బోడ శివ, వరికుప్పల మహేష్, సందీప్, తదితరులు పాల్గొన్నారు.

## చింతలపాలెంలో బంద్ విజయవంతం



**చింతలపాలెం (ప్రభాత వార్త) అక్టోబర్18:** బీసీలకు 42 శాతం రిజర్వేషన్ లు కల్పించాలని డిమాండ్ చేస్తూ చేపట్టిన రాష్ట్ర బంద్ పిలుపులో భాగంగా శనివారం చింతలపాలెం మండల కేంద్రంలో తలపెట్టిన బంద్ విజయవంతమయింది. ఆయా పార్టీ శ్రేణులు, సంఘాల నాయకులు బంద్‌కు మద్దతు ప్రకటించారు. విద్య, వ్యాపార, వాణిజ్య, అన్ని వర్గాలు బంద్ కు సంపూర్ణంగా మద్దతు తెలిపారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అమలు చేయాలని నాయకులు డిమాండ్ చేశారు. కార్యక్రమంలో పలు సంఘాల, పార్టీల, నాయకులు తదితరులు పాల్గొన్నారు.






## చండూరులో బంద్ సంపూర్ణం...



**చండూరు,18అక్టోబర్,ప్రభాతవార్త:** చండూరు మండల కేంద్రంలో బిసిబందుకు అఖిలపక్ష పార్టీలు పూర్తి మద్దతు తెలుపుతూ శనివారం బంద్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షుడు కొరిమి ఓంకారం, మున్సిపల్ అధ్యక్షుడు అనంత చంద్రశేఖర్‌గౌడ్, కాంగ్రెస్‌పార్టీ కోఆర్డినేటర్ గంట సత్యం, కాంగ్రెస్‌పార్టీ జిల్లా నాయకులు డా. కోడి శ్రీనివాసులు, దోటి వెంకటేశంయాదవ్, గండూరి జనార్ధన్, బిఆర్ఎస్ మండలపార్టీ అధ్యక్షుడు బొమ్మరబోయిన వెంకన్న, బిఆర్ఎస్ నాయకులు మాజీ ఎంపిపి తోకల వెంకన్న, పెద్దగోని వెంకన్న, కురుపాటి సుదర్శన్, టిడిపి నాయకులు గంట అంజయ్య, సాయం రాములు, బిసి సంఘాల నాయకులు, బిజెపి నాయకులు, సిపిఐ మండల కార్యదర్శి నలపరాజు సతీష్, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు నలపరాజు రామలింగయ్య, సిపిఐ మున్సిపల్ నాయకులు దోటి వెంకన్న, దోటి యాదయ్య, పలు పార్టీల నాయకులు, పాల్గొన్నారు.

## కొండమల్లేపల్లిలో బంద్ విజయవంతం



**కొండమల్లేపల్లి,18అక్టోబర్,ప్రభాతవార్త:** బిసిలకు 42శాతం రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ చేస్తూ చేపట్టిన రాష్ట్ర బంద్ పిలుపులో భాగంగా కొండమల్లేలో బిసి సంఘాల ఆధ్వర్యంలో చేపట్టిన బంద్ ప్రశాంతంగా ముగిసింది. వివిద పార్టీల, సంఘాల నాయకులు పాల్గొని బందుకు మద్దతు తెలిపారు. ప్రభుత్వ, ప్రైవేటు సంస్థలు, వ్యాపార, వాణిజ్య సంస్థలు స్వచ్ఛందంగా బంద్ నిర్వహించాయి. ఎప్పుడూ రద్దీగా ఉండే కొండమల్లేపల్లి బస్టాండ్ నిర్మానుష్యంగా కనిపించింది. బస్సు సర్వీస్ బంద్‌కావడంతో ప్రయాణికులు కనిపించలేదు. ఆయా పార్టీలు బందుకు సంపూర్ణ మద్దతు తెలిపాయి. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ బిసిల హక్కులు సాధించేవరకు పోరాటం ఆగదని, విద్య, ఉద్యోగ, రాజకీయంగా అన్ని రంగాల్లో 42శాతం వాటా అమలు అయ్యేదాక ఉధ్యమం కొనసాగుతుందని అన్నారు.

## నాంపల్లి,లో ప్రశాంతంగా బిసి బంద్....

**నాంపల్లి,18అక్టోబర్,ప్రభాతవార్త:** రాష్ట్ర బిసి జెఏసి పిలుపులో భాగంగా నాంపల్లి మండలంలో శనివారం బిసి సంఘం నేతలు, రాజకీయ నాయకులు, వివిద సంఘాల నాయకులు, సంఘాలు బంద్‌లో పాల్గొని విజయవంతం చేశారు. స్వచ్ఛంధంగా విద్య, వ్యాపార, వాణిజ్య సంస్థలు మూసివేసి బందుకు మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ బిసి రిజర్వేషన్ 42 శాతం ఇచ్చినట్టే ఇచ్చి లాగేసుకుంటున్నారని, బిసిలకు 42శాతం రిజర్వేషన్ అన్ని రంగాలలో కల్పించాలని డిమాండ్‌చేశారు. మేమెంతో మాకంత వాటా అంటూ నినాదాలు చేశారు. బిసిలకు న్యాయం జరిగేవరకు ఉధ్యమం ఆగదని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో అఖిలపక్ష నాయకులు, బిసి సంఘాలనాయకులు, వివిద సంఘాల నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# నకిరేకల్‌లో జోరుగా సాగుతున్న కల్తీ ఆయిల్ దందా

**పలు రకాల కంపెనీల పేర్లతో ప్రజలకు మోసం చేస్తున్న వ్యాపారస్తులు**

**చూసి చూడనట్టు ఎవరిస్తున్న అధికార యంత్రాంగం....!!**

**ప్రభాత వార్త నకిరేకల్ అక్టోబర్ 18** నకిరేకల్ పట్టణంలో కల్తీ నూనె ముఠా ఆరాచకాలు ప్రజా రోగ్యానికి పెరుగుతున్న ముప్పునల్లగొండ జిల్లా నకిరేకల్ పట్టణంలో ఇటీవల ఒక తీవ్రమైన సమస్య బయటపడింది. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో నూనె మిల్లుల పట్టణంగా పేరు గాంచిన నకిరేకల్ ఇప్పుడు కల్తీ నూనె కేంద్రంగా మారిపోతుందనే వార్తలు ప్రజల్లో భయాందో ళనలు రేకెత్తిస్తున్నాయి.విశ్వసనీయ సమాచారం ప్రకారం, స్థానికంగా పనిచేస్తున్న కొంతమంది నూనె మిల్లుల యజమాను లుగుట్టుచప్పుడు కాకుండా నూనెలలో కల్తీ చేస్తూ ప్రజల ఆరోగ్యంతో చెలగాటం ఆడుతున్నారు. హైదరాబాద్ నుండి తక్కువ ధరకు కొనుగోలు చేసి ట్యాంకర్ ద్వారా తీసుకువచ్చిన నాణ్యత లేని ఆయిల్ ను ప్రసిద్ధ కంపెనీల బ్రాండెడ్ ప్యాకేజీల్లో స్టిక్కర్లు వేసి, కిలోకు160 నుండి 230 రూపాయల వరకు విక్రయిస్తున్నారని సమాచారం.ఈ వ్యాపారం క్రమంగా పెద్దస్థాయికి చేరుకుంటూ కల్తీ నూనె సామ్రాజ్యంగా మారిపోయింది. ఆశ్చర్యకరమైన విషయం ఏమిటంటే కల్తీ ఆయిల్ వ్యాపారస్తులపై ఆహార భద్రతా అధికారులు, పోలీసులు, మునిసిపల్ అధికారులు చూసి చూడనట్టు వ్యవ హరిస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి.ప్రజల ఆరోగ్యం అనే ప్రధాన అంశాన్ని పక్కనబెట్టి, ఈ నేర వ్యాపారులు రోజుకో కొత్త పద్ధతిలో తమ కార్య కలాపాలను విస్తరింపజేస్తున్నారు. మార్కెట్లో ప్రతి కంపెనీ నూనె రెండో బ్రాండెడ్ నూనె బాటిల్‌లో కల్తీ ఉండే అవకాశం ఉందని ప్రజలు స్థానిక వ్యాపార వర్గాలు కూడా భయపడుతున్నాయి.నకిరేకల్ పట్టణంలోని అన్ని నూనె ఆయిల్ పై తగు చర్యలు తీసుకోవాలని నకిరేకల్ ప్రజలు కోరుచున్నారు.

# బీసీ సంఘం ఆధ్వర్యంలో బంద్ జయప్రదం

**నార్కట్పల్లి ప్రభాతవార్త అక్టోబర్ 18**

బీసీ సంఘాల సంయుక్త కార్యాచరణ సమితి కన్వీనర్ అందోజు మహేందర్ ఆధ్వర్యంలో నార్కట్పల్లిలోబీసీ సంఘాల ఆధ్వర్యంలో బందును నిర్వహించడం జరిగినదిఉదయం ఏడింటినుండే ఆర్టీసీ డిపో ఎదుట అఖిలపక్ష నాయకులు బీసీ సంఘాలతో కలిసి బయ టాయించి బస్సులను బయటకు రానీయకుండా అడ్డుకోవడం జరిగినది దీనికి స్థానిక వ్యాపార సము దాయాలు ప్రైవేట్ స్కూలు ప్రభుత్వ పాఠశాలలు ప్రభుత్వ కార్యా లయాలు అన్నీ కూడా బందు పాటించిబీసీ సంఘాలకు బీసీ ఉద్యమానికి మద్దతుగా నిలిచాయిఈ సందర్భంగా బీసీ సంఘాల ఆధ్వర్యంలో వంటావార్పు కార్యక్రమం నిర్వహించి బస్టాండు ఎదురుగా మనం స్వచ్ఛంద సంస్థ రోజు అనాథలకు ఏర్పాటు చేసిన సామూహిక భోజనాలు చేయడం జరిగినదిఈ సందర్భంగా జరిగిన సమావేశంలో బందుకు మద్దతుగా కాంగ్రెస్ పార్టీ మండల శాఖ అధ్యక్షులు బత్తుల ఉషయ్య, ప్రసంగిస్తూ బీసీలకు జనాభాపపరంగా రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన 42 శాతం రిజర్వేషన్లను కోర్టులో కేసు వేసి అడ్డుకోవడము దారుణమని ఇటువంటి దుర్మార్గాలను సహించమని పేర్కొన్నారుఈ సమావేశంలో వామపక్ష నాయకులు చింతపల్లి బయన్న, మాట్లాడుతూ ఇటువంటి బీసీల ఎదుగుదలను అడ్డుకునే శక్తులను అణగదొక్కాలని ఈ సందర్భంగా అన్ని వర్గాలు కూడా బీసీలకు



అండగా ఉంటామని చెప్పారుఈ సమావేశంలో మాజీ ఎంపీటీసీ టీఆర్ఎస్ పార్టీ నాయకులు దుబ్బాక శ్రీధర్, మాట్లాడుతూ బీసీలను అణగదొక్కే వాళ్లను మెడలు వంచి బీసీలకు న్యాయమైన వాటా లభించే వరకు పోరాటం చేస్తామని తెలియజేయడం జరిగినదిబిజెపి మండల పార్టీ అధ్యక్షుడు మేడబోయిన శ్రీనివాస్ యాదవ్, మాట్లాడుతూ మా ఎంపీల మద్దతుతో బీసీ బిల్లుకు సవరణ చేసి పార్లమెంటులో ఆమోదం తెలపడానికి తమ కృషి చేస్తాము అంటూ కృషి చేస్తామని తెలియజేయడం జరిగినదిఈ కార్యక్రమంలో మాజీ జడ్పిటిసి దూదిమెట్ల సత్తయ్య యాదవ్, మాట్లాడుతూ బీసీలను అనుచాలని చూసే ఎవరినైనా వదిలిపెట్టేది లేదని బీసీలకు చట్టపరంగా 42!! వాటా వచ్చేవరకు తమ పోరాటం ఆగదని చెప్పి ఈ వంటా వరకు కార్యక్రమానికి ఆయన ఆర్థిక సాయం అందజేసి ఆయన ఆధ్వర్యంలో వంటావార్పు కార్యక్రమం కూడా నిర్వహించడం జరిగినదిఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి బీసీ సంక్షేమ సంఘం మండల శాఖ అధ్యక్షులు ముద్దం నరసింహ గౌడ్, మాట్లాడుతూ రాజ్యాంగం లోని 15 ఏ 16 ఏ ప్రకారము ఏ రాష్ట్ర ప్రభుత్వం అయినా తమ రాష్ట్రంలోని సోషల్ ఎకానమీ ఆధారంగా రిజర్వేషన్లను మార్చు కోవచ్చని విషయాన్ని గుర్తు చేస్తూ 42!! బీసీలకు రిజర్వేషన్లు వచ్చేవరకు తమ సంఘం తరఫున పోరాటాలు కొనసాగుతూనే ఉంటాయని తెలియజేయడం జరిగినదిఈ కార్యక్రమంలో వివిధ కుల సంఘాల నాయకులు రాదారపు భిక్షపతి గారు ఐతరాజు యాదయ్య గారు మిరియాల రాములు గారు కొప్పు శ్రవణ్, సట్టు సత్తయ్య, ప్రజ్ఞాపురం సత్యనారాయణ, చెన్నారపు సత్తయ్య నాయి,ప్రజ్ఞాపురం శ్రీనివాస్, వేముల నరసింహ గౌడ్, చోల్లేటి శ్రీనివాసాచారి, గడగోజు సత్య నారాయణ, గారుసర్వర్ అలి, టిడిపి మండల శాఖ అధ్యక్షులు లింగాల యాదయ్య, చింతా లక్ష్మణ్,ఎరుకల సంఘం అధ్యక్షుడు రుద్రాక్షి భాస్కర్,దైద నాగరాజు, వడ్డేపల్లి నాగరాజు, పల్లె పరమేష్, ఆమనగంటి ఐలయ్య, భాష హేమంత్, కుమ్మరి శంకర్,గర్దాసు వెంకటేశ్వర్లు, వడ్డగోని రామ లింగం, కుల సంఘాల ప్రతినిధులుఅఖిలపక్ష నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ బడుగు బలహీన వర్గాల పక్షపాతి

**ఎమ్మెల్యే వేముల వీరేశం**

**ప్రభాతవార్త నకిరేకల్ అక్టోబర్ 18** బిసి లకు 42!! రిజర్వేషన్ లు సాధనకై తెలంగాణ రాష్ట్ర పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ ఆదేశాల మేరకు ఈ రోజు నకిరేకల్ పట్టణంలో నిర్వ హించిన బిసి బంద్ కార్యక్రమంలో పాల్గొన్న నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం ఎమ్మెల్యే మాట్లాడుతూ బిసిలకు జరుగుతున్న అన్యాయానికి నిరసనగా ఈ రోజు కాంగ్రెస్ పార్టీ, పిసిసి అధ్యక్షులు బంద్ కు మద్దతు ఇవ్వడం జరిగింది. నకిరేకల్ నియోజకవర్గ వ్యాప్తంగా నేడు మా కాంగ్రెస్ శ్రేణులు బంద్ లో పాల్గొన్నారు. కాశ్మీర్ నుండి కన్యాకుమారి వరకు వేలాది కిలో మీటర్ల పాదయాత్ర చేసిన యువనాయకులు రాహుల్ గాంధీ ఈపాద యాత్రలో అన్ని వర్గాల ప్రజలు కష్టా సుఖాలను తెలుసుకున్న తర్వాత పేదలు నిరుపేదలు బాగుపడాలంటే దేశ వ్యాప్తంగా కులగణన జరగాలని బలంగా కోరు కున్నారు. అసెంబ్లీ ఎన్నికల్లోకాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే బిసి లకు 42!! రిజర్వేషన్ లు కల్పిస్తాం అని రాహుల్ గాంధీ చెప్పారు. ఆ మాట ప్రకారం ఎంతో చిత్తశుద్ధితో ముఖ్యమంత్రి



రేవంత్ రెడ్డి బీసీలకు న్యాయం జరగాలని అసెంబ్లీలో బిల్లు పెట్టారు. అట్టి బిల్లు నెలలు గడుస్తున్న గవర్నర్ దగ్గర ఆమోదం పొందలేదు.బీసీలకు న్యాయం జరగాలని ఢిల్లీ లోని జంతర్ మంతర్ దగ్గర ధర్నా చేసిన కేంద్ర బీజేపీ ప్రభుత్వం స్పందించలేదు.ఎనిమిది మంది బిజెపి ఎంపీలు బిసి బిల్లు పై ఎందుకు మాట్లాడటం లేదు.పిసిసి పదవి బిసి బిడ్డ కు ఇచ్చిన ఘనత కాంగ్రెస్ పార్టీది.తెలంగాణ లో బిసి లకు 42!! రిజర్వేషన్ లు అమలు చేసే వరకు కాంగ్రెస్ పార్టీ పోరాడుతుంది అని అన్నారు. కాంగ్రెస్ మేనిఫెస్టో కమిటీ మెంబర్ చామల శ్రీనివాస్, తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి దైద రవీందర్, మార్కెట్ చైర్మన్ గుత్తా మంజుల మాధవరెడ్డి, మున్సిపల్ చైర్ పర్సన్ చౌగోని రజిత శ్రీనివాస్, పెద్దపల్లి మండల పార్టీ అధ్యక్షుడు కంపసాటి శ్రీను, నకిరేకల్ మండల పార్టీ అధ్యక్షుడు ఏసు పాదం, కాంగ్రెస్ సీనియర్ నాయకులు, వార్డు కౌన్సిలర్లు, నాయకులు, తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.




# తెలంగాణ రాష్ట్ర బీసీ బంద్ కు సంపూర్ణ మద్దతు..

**నార్కట్పల్లి ప్రభాతవార్త అక్టోబర్ 18**



తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా బీసీలకు స్థానిక ఎన్నికల్లో 42!! శాతం రిజర్వేషన్ కోసం నార్కెట్‌పల్లి మండలం ఏపి లింగోటం గ్రామంలోని అ ఖిలపక్షం ఆధ్వర్యంలో రిజర్వేషన్లపై ఏపి లింగోటం గ్రామ విద్యాసంస్థలను అఖిలపక్షం ఆధ్వర్యంలో బంద్ సంపూర్ణ మద్దతు తెలపడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఏపి లింగోటం గ్రామ మాజీ సర్పంచ్ నూకల శంకర్, నియోజకవర్గ యువనాయకులు కొరివి శివరాం, యాదవ్ సంఘం 2చెర్మన్ పల్లగొర్ల లింగయ్య, ఉస్మానియా యూనివర్సిటీ విద్యార్థి ఉద్యమ నాయకులు గద్దగూటి యాదగిరి, నాయకులు బందారపు అజయ్ చంద్ర, పోశబోయిన శ్రీను, శీరీ సయ్యద్, రుద్ర నాగరాజు, మేకల శ్రీశైలం, గట్టిగుండ్ల శివ, పనస అజయ్, అరవింద్ తదితరులు పాల్గొన్నారు..

# తెలంగాణ బంద్‌కు బిఆర్ఎస్ మద్దతు

**కట్టంగూర్, అక్టోబర్ 18, ప్రభాతవార్త**



స్థానిక సంస్థల్లో బీసీలకు42!! రిజర్వేషన్ లు సాధనకు బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు డాక్టర్ నలగాటి ప్రసన్న రాజ్ పిలుపుమేరకు బి.ఆర్.ఎస్, పార్టీ నాయకులు శనివారం కట్టంగూర్ లో జరిగిన బంద్ లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా టిఆర్ఎస్ పార్టీ మండల మాజీ అధ్యక్షులు ఊట్కూరి ఏడుకొండలు మాట్లాడుతూ బీసీలకు జరుగుతున్న అన్యాయానికి నిరసనగా బి.ఆర్.ఎస్ పార్టీ బందు కు మద్దతు ఇవ్వడం జరిగిందన్నారు. బిసి రిజర్వేషన్ల విషయంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆడుతున్న డబుల్ గేమ్ రాజకీయాలకు నిరసనగా బిఆర్ఎస్ బందుకు మద్దతు ఇచ్చిందన్నారు. ఈ కార్య క్రమంలో మండల బిఆర్ఎస్ పార్టీ మాజీ అధ్యక్షులు ఉట్కూరు ఏడు కొండలు, జిల్లా బీఆర్ఎస్ పార్టీ నాయకులు గుండాల మల్లేష్ గౌడ్, ఉట్కూరు నాగేష్, కట్ట శంకర్, కారింగ్ అశోక్, తండు సోమయ్య గౌడ్, గదపాటి యాదగిరి, మన్నెం ఆగమయ్య,బిఆర్ఎస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

# తెలంగాణ బంద్‌కు బీ ఆర్ ఎస్ మద్దతు

**నార్కట్పల్లి ప్రభాతవార్త అక్టోబర్ 18**



బీసీ లకు42 రిజర్వేషన్ లు సాధనకే బి.ఆర్.ఎస్, పార్టీ నకిరేకల్ నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు చిరుమర్తి లింగయ్య, పిలుపు మేరకు బి.ఆర్.ఎస్, పార్టీ నాయకులు ధర్నాలు పాల్గొన్నారు, బీసీలకు జరుగుతున్న అన్యాయానికి నిరసనగా బి.ఆర్.ఎస్ పార్టీ బందు కు మద్దతు ఇవ్వడం జరిగింది పాల్గొనడం జరిగింది మాజీ ఎంపీటీసీ దుబ్బాక శ్రీధర్ పుల్లెంల వెంకట్ మాజీ కో ఆప్షన్ నెంబర్ వాజ్ భాయ్ మంద సుధాకర్ లింగాల ముత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ 42 శాతం బీసీ రిజర్వేషన్ కు కట్టుబడి ఉంది

బీసీల గురించి బిజెపి పట్టించుకోవడం లేదు
ఎమ్మెల్సీ కేతావత్ శంకర్ నాయక్
బీసీ బంద్ కు మద్దతుగా నల్గొండ జిల్లా కేంద్రంలో
కాంగ్రెస్ భారీ ర్యాలీ





**నల్గొండ టౌన్ అక్టోబర్ 18, ప్రభాతవార్త:** రాష్ట్రంలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కు కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉందని ఎమ్మెల్సీ కేతావత్ శంకర్ నాయక్ అన్నారుబీసీ బంద్ కు మద్దతుగా పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గుమ్ముల మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో శనివారం నల్గొండ పట్టణంలో భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు రోడ్లు, భవనాలు మరియు సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి క్యాంపు కార్యాలయం నుంచి ఎన్జీ కళాశాల మీదుగా రామగిరి, బస్టాండ్, ప్రకాశం బజార్, దేవరకొండ రోడ్డు, డిఈఓ ఆఫీస్ నుంచి క్లాక్ టవర్ సెంటర్ వరకు ర్యాలీ కొనసాగింది. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ.. ఏఐసిసి అగ్ర నేత రాహుల్ గాంధీ దేశంలో మార్పు కోసం మేమెంతో మాకు అంత అనే నినాదంతో తెలంగాణ రాష్ట్రంలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కోసం కాంగ్రెస్ పార్టీ చిత్తశుద్ధితో కృషి చేసిందని అన్నారు. అసెంబ్లీలో బిల్లు పెట్టి ఆమోదించి గవర్నర్ కు పంపించడం జరిగిందని తెలిపారు. బీసీ రిజర్వేషన్లకు బిజెపి మొదటి నుంచి మోకాలడ్డుతుందని విమర్శించారు. బీసీ రిజర్వేషన్లపై న్యాయస్థానాలలో చుక్కెదురైందని ఆవేదన వ్యక్తం చేశారు. అయినప్పటికీ కాంగ్రెస్ పార్టీ బీసీల 42 శాతం రిజర్వేషన్ కు కట్టుబడి ఉందని స్పష్టం చేశారు.నల్గొండ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గుమ్ముల మోహన్ రెడ్డి మాట్లాడుతూ కామారెడ్డి సభలో బీసీ డిక్లరేషన్ ప్రకారం కాంగ్రెస్ పార్టీ బీసీలకు 42 శాతం రిజర్వేషన్ ప్రకటించిందని అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి అసెంబ్లీలో తీర్మానం చేసి బీసీలకు న్యాయం చేసే విధంగా కృషి చేశాడని తెలిపారు.ఎన్ని అడ్డంకులు ఎదురైనా కాంగ్రెస్ పార్టీ బీసీలకు ఇచ్చిన హామీని అమలు చేస్తుందని అన్నారు. ..నల్గొండ నియోజకవర్గంలో మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి సహకారంతో కాంగ్రెస్ పార్టీ బీసీలకు 50 శాతం రిజర్వేషన్ అమలు అయ్యే విధంగా కృషి చేయడం జరుగుతుందని పేర్కొన్నారు. బీసీల గురించి బిజెపి పట్టించుకోవడంలేదని విమర్శించారు. బీసీ బంద్ కు సహకరించిన విద్యా, వ్యాపార సంస్థలకు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు పున్న కైలాస నేత, మాజీ కౌన్సిలర్లు జూలకంటి శ్రీనివాస్, గడిగ శ్రీనివాస్, బొజ్జ శంకర్, దుబ్బ అశోక్ సుందర్, కాంగ్రెస్, యువజన కాంగ్రెస్ పార్టీ నాయకులు కత్తుల కోటి, అల్లి సుభాష్ యాదవ్, యువజన కాంగ్రెస్ నల్గొండ జిల్లా ప్రధాన కార్యదర్శి జహంగీర్ బాబా, గురిజ వెంకన్న గౌడ్, మామిడి కార్తీక్, గాలి నాగరాజు, మహమ్మద్, కంచర్ల ఆనంద్ రెడ్డి, పాదం అనిల్, పోలే జయ కుమార్, పరశురాం, కె.వి.ఆర్ సతీష్, దాసరి విజయ్, గోపాల్, వంశీ, రాజు, బిలాల్, జానీ తదితరులు పాల్గొన్నారు.

## బీసీ రిజర్వేషన్ల అంశంపై బీజేపీ, కాంగ్రెస్ లను ప్రజా బోనులో నిలబెట్టండి.

పి.ఓ.డబ్ల్యూ జాతీయ నాయకురాలు ఝాన్సీ



**నల్గొండ టౌన్ అక్టోబర్ 18, ప్రభాత వార్త:** బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను వెంటనే అమలు చేయాలని, చట్టబద్ధత కల్పించాలని ప్రగతిశీల మహిళా సంఘం (పి.ఓ.డబ్ల్యూ) ఆధ్వర్యంలో సీపీఐ (యంయల్) న్యూడెమోక్రసీ కార్యాలయం, శ్రామిక భవన్ నుండి సుభాష్ చంద్రబోస్ విగ్రహం వరకు ర్యాలీ నిర్వహించి సుభాష్ విగ్రహం వద్ద మానవహారం నిర్వహించారు. ఈ సందర్భంగా పిఓడబ్ల్యు జాతీయ నాయకురాలు జి. ఝాన్సీ, రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు జి. అనసూయ, అందే మంగ మాట్లాడుతూ.. 42 శాతం రిజర్వేషన్ల అమలు విషయంలో రాష్ట్రంలో కాంగ్రెస్, కేంద్రంలో బిజెపి ప్రభుత్వాలు అవకాశవాద విధానాలు అనుసరిస్తున్నాయని, ఈ రెండు పార్టీల ఎత్తు గడులను బీసీ సామాజిక వర్గం తిప్పి కొట్టి, బిజెపి, కాంగ్రెస్ నాయకులను ప్రజా బోనులో నిలబెట్టాలని పిలుపునిచ్చారు. 42 శాతం రిజర్వేషన్లు కేటాయిస్తూ జారీ చేసిన జీవో నెంబర్ 9ని వెంటనే సుప్రీంకోర్టు, హైకోర్టులు పున పరిశీలించాలని, 42 శాతం రిజర్వేషన్లకు చట్టబద్ధత కల్పించాలని డిమాండ్ చేశారు. వెనుకబడిన వర్గాలను మరింత వెనక్కు నెట్టే విధంగా సుప్రీంకోర్టు తీర్పు ఉందని అన్నారు. రాజ్యాంగంలోని 9వ షెడ్యూల్లో రిజర్వేషన్ల అమలు చేర్చాలని డిమాండ్ చేశారు. రిజర్వేషన్లను ప్రకటించి కాంగ్రెస్ ప్రభుత్వం చేతులు దులుపుకుందని ఎద్దేవా చేశారు. అమలు చేయాల్సిన బిజెపి ప్రభుత్వం నిరక్ష్యంగా వ్యవహరిస్తూ బీసీలకు తీరని అన్యాయం చేస్తున్నారని, వారి మనోభావాలతో ఆటలాడుతున్నారని దుయ్యబట్టారు. కాంగ్రెస్, బిజెపి అనుసరిస్తున్న అవకాశవాద రాజకీయాలను బీసీ సామాజిక వర్గం తిప్పి కొట్టాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ,పి ఓడబ్ల్యు, ఐఎఫ్టీ యూ, ఏఐకేఎంఎస్ నాయకులు ఇందూరు సాగర్, బొమ్మిడి నగేష్, సీత, భారతి, అనురాధ, జ్యోతి, ఊకే పద్మ, నర్సక్క, ఉపేంద్ర, సంతోష, అరుణ, ఆదిలక్ష్మి, జానకి, బొంగురాల నరసింహ, కల్లూరి అయోధ్య, బొమ్మపాల అశోక్, లక్ష్మి ఉన్నారు.

## చరిత్ర పునాదులపై వర్తమాన ఉద్యమాలు

పిఓడబ్ల్యూ రాష్ట్ర అధ్యక్షులు అనసూర్య




**నల్గొండ టౌన్ అక్టోబర్ 18, ప్రభాత వార్త:** నల్గొండ పట్టణంలోని సిపిఐ ఎంఎల్ (న్యూ డెమోక్రసీ) శ్రామిక భవనంలో జరుగుతున్న ప్రగతిశీల మహిళా సంఘం తెలంగాణ రాష్ట్ర తరగతులను రెండవ రోజు కొన సాగించారు. రాష్ట్ర ఉపాధ్యక్షురాలు ఎం. జ్యోతి అధ్యక్షతన జరిగిన ఈ శిక్షణా తరగతులలో రాష్ట్ర అధ్యక్షులు జి. అనసూయ, సామజిక పరిణామ క్రమంలో స్త్రీ అనే అంశంపై మాట్లాడుతూ.. ఆటవిక యుగం నుండి ఆధునిక మనిషిగా పరిణామం చెందే క్రమంలో స్త్రీల పరిస్థితి, వారి స్థానం, ఆనాటి మాతృస్వామ్య వ్యవస్థ, గుంపు పెళ్లిళ్లు నుండి మొదలు ఉత్పత్తి సాధానాలపై హక్కులను కోల్పోవడం వరకు స్త్రీలు అణిచితలకు గురవునేవున్నారని అన్నారు. సనాతన ధర్మం పేరుతో స్త్రీలను అలంకారం వస్తువుగా మార్కెట్ సరుకుగా దిగజార్చడం జరిగిందని అన్నారు. ఇంటి చాకిరీ బయటి శ్రమతో చితికిపోతున్నారని అన్నారు. పి.ఓ.డబ్ల్యూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అందె మంగ ఉద్యమాలలో స్త్రీలు అనే అంశంపై మాట్లాడుతూ.. అంతర్జాతీయ స్థాయిలో సోషలిస్ట్ ఉద్యమాలకు నాయకత్వం వహించిన రోజా లగ్జంబర్గ్, క్లారా జెట్ న్, జెన్నీ మర్క్స్, వంటి మహిళలు చేసిన త్యాగాలు, సాధించిన హక్కులు మరువలేనివని అన్నారు. దేశంలో స్వతంత్ర పోరాటంలో సహసోపేతంగా పోరాడిన ప్రీతీలత, లక్ష్మి సెహగల్, వంటివారు, తెలంగాణ సాయుధ పోరాటంలో, శ్రీకాకుళం, గోదావరిలోయ పోరాటల్లో పాల్గొన్న పాలకూర్తి ఐలమ్మ, మల్లుస్వరాజ్యం, ఆరుట్ల కమల, పంచాది నిర్మల, సుషేన, చింతా లక్ష్మి, రంగవల్లి త్యాగాలను గుర్తు చేశారు. ఉద్యమాలలో మహిళలు చురుకుగా పాల్గొనాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో పిఓడబ్ల్యూ రాష్ట్ర నాయకులు ఉపేంద్ర, సీత, లక్ష్మి,అనురాధ , పద్మ, హరిత, నర్సమ్మ లతో పాటు వివిధ జిల్లాల నుండి మహిళా ప్రతినిధులు హాజరయ్యారు.







## ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రతి రైతు సద్వినియోగం చేసుకోవాలి

నల్లగొండ మార్కెట్ కమిటీ చైర్మన్ జూకూరి రమేష్



**అక్టోబర్ 18 ప్రభాత వార్త తిప్పర్తి** ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రతి రైతు సద్వినియోగం చేసుకోవాలని నలగొండ మార్కెట్ కమిటీ చైర్మన్ జూకూరి రమేష్ అన్నారు. శనివారం తిప్పర్తి మండలంలోని జంగారెడ్డి గూడెం ఐకెపి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని డిసిసిబి డైరెక్టర్ పాశం సంపత్ రెడ్డి తాసిల్దార్ రామకృష్ణతో కలిసి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. ప్రజా ప్రభుత్వం రైతులకు సౌకర్యార్థం ఏర్పాటుచేసిన కొనుగోలు కేంద్రాలను మండలంలో ఉన్న రైతులు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. పండించిన పడుంటను ప్రతి గింజను కొనుగోలు చేస్తుందని అన్నారు రైతులు దళారుల నమ్మి మోసపోవద్దని ప్రభుత్వం ఇచ్చే మద్దతు ధర పొందాలని కోరారు ఈ కార్యక్రమంలో ఏపిఎం హరికృష్ణ. ముత్తినేని శ్యాంసుందర్. తండు సాయిలు. తండు అశోక్. రాములు. లక్ష్మయ్య. పాల్గొన్నారు

## బీసీ రిజర్వేషన్లపై అన్ని పార్టీల మోసం

కట్టంగూర్, సెప్టెంబర్ 18, ప్రభాతవార్త,



బిసి రిజర్వేషన్లపై జరుగుతున్న అన్యాయంపై అన్ని పార్టీల మోసపూరిత వైఖరిని అవలంబిస్తున్నాయని బహుజన్ సమాజ్ పార్టీ జోనల్ కోఆర్డినేటర్ కత్తుల కాన్షీరామ్ విమర్శించారు. ఈమేరకు శనివారం మండల కేంద్రంలో బీసీ బందు సందర్భంగా విలేకరులతో మాట్లాడుతూ బహుజన్ సమాజ్ పార్టీ తరఫున, బిసి రిజర్వేషన్లపై జరుగుతున్న అన్యాయానికి గట్టి నిరసన తెలియజేస్తున్నామని, రాజ్యాంగంలోని ఆర్టికల్ 15(4), 16(4) ప్రకారం వెనుకబడిన వర్గాలకు రిజర్వేషన్లు ఇవ్వడం ప్రభుత్వ కర్తవ్యమన్నారు. అయితే, గత కొన్నేళ్లుగా రాష్ట్ర, జాతీయ స్థాయిలో అన్ని రాజకీయ పార్టీలు బిసిల హక్కులను వాగ్దానాలకే పరిమితం చేసి అమలులో మోసం చేస్తున్నాయని ఆయన అన్నారు. బిసిల జనాభా 50 శాతం దాటినా, వారికి ఇచ్చిన రిజర్వేషన్ తక్కువగా ఉండటం తీవ్ర అన్యాయమని, పాలక పార్టీలు కుల రాజకీయాలు చేస్తూ, బిసి వర్గాల లోపల విభజన సృష్టించి నిజమైన లబ్ధిదారులను దూరం పెడుతున్నాయని కత్తుల కాన్షీరామ్ విమర్శించారు.

## డిండిలో బంద్ సంపూర్ణం



**డిండి, అక్టోబర్ 18, ప్రభాతవార్త,** బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలని రాష్ట్ర బీసీ జేఏసీ బందుకు పిలుపునిచ్చిన నేపథ్యంలో డిండి మండల కేంద్రంలోని అన్ని పార్టీల నాయకులు, బీసీ సంఘాల నాయకులు, కుల సంఘాలు అన్ని ఏకమై రాజీవ్ గాంధీ చౌరస్తా వద్ద రోడ్డుపై బైఠాయింపు చేసి బందును విజయవంతం చేశారు.ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ పార్టీ నాయకులు మేకల కాశన్న, బాదమోణి శ్రీనివాస్ గౌడ్, వెంకటేష్, కొంపల్లి వేణుగోపాల్, ఖలీమ్ బిఆర్ఎస్ పార్టీ టౌన్ ప్రెసిడెంట్ గిరమోణి శ్రీను, గుర్రం సురేష్, రషీద్ బాసిత్, సిపిఐ పార్టీ మండల కార్యదర్శి కనకాచారి, సహాయ కార్యదర్శి శైలేష్ నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## 42 రిజర్వేషన్ వచ్చేవరకు పోరాటం ఆగదు

**బీసీ జేఏసీ మండల కమిటీ బీసీ బందు విజయవంతం..**

*. బొమ్మలరామారం అక్టోబర్ 18 ప్రభాతవార్త :*



తెలంగాణ బీసీ జేఏసీ రాష్ట్ర పిలుపుమేరకు బందును మండల కేంద్రంలో అఖిలపక్షం బడుగు బలహీన వర్గాల కులాలతో ఎస్టి ఎస్సి నాయకుల మద్దతుతో శనివారం విజయవంతంగా జరిగింది ఈ సందర్భంగా బీసీ జేఏసీ నాయకులు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో 50 శాతం ఉన్న బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసి ఎలక్షన్ నోటిఫికేషన్ వేసిన వెంటనే రెడ్డి జాగృతి ఆధ్వర్యంలో కేసులు వేసి హైకోర్టులో స్టేజ్ తెచ్చి తెలంగాణ రాష్ట్రంలో స్థానిక ఎన్నికలు జరగకుండా బీసీలకు ఇచ్చిన రిజర్వేషన్లు ఆపడం సరైనది కాదని బీసీలకు 42 శాతం రిజర్వేషన్ వచ్చే వరకు బీసీల అందరూ పోరాటం చేయాలని పిలుపునిచ్చారు. 42 శాతం అంటే ఉద్యోగాలు ఉపాధి తో పాటు ఎమ్మెల్యేలు ఎంపీలు స్థానిక సంస్థల్లో రిజర్వేషన్ కల్పించే విధంగా చట్టం తెచ్చే వరకు ఉద్యమం ఆగదని హెచ్చరించారు. తమిళనాడు ఏదైతే జీవో నెంబర్ 9 తెచ్చి బీసీలకు చట్టబద్ధత కల్పించారు అలాగే తెలంగాణ రాష్ట్రంలో కూడా బీసీలకు 42!! వచ్చేవరకు పోరాటం చేస్తామని అన్నారు. బీసీ బందుకు కాంగ్రెస్.బి అర్ ఎస్. బిజెపి. సిపిఐ. సిపిఐ ఎం. ఎమ్మార్పీఎస్. లంబాడ హక్కుల పోరాట సమితి నాయకులు. ఎస్టి నాయకులు మద్దతు ఇవ్వడం గొప్ప విషయం అన్నారు. మండల కేంద్రంలో భారీగా తరలివచ్చిన బీసీ నాయకులు రెండు గంటలకు పైగా మహాధర్నా నిర్వహించి అనంతరం ర్యాలీగా బయలుదేరి స్వచ్ఛందంగా బందులో పాల్గొనాలని ఎంపీడీవో ఎమ్మార్వో మిగతా ప్రభుత్వ ఆఫీసులలో అధికారులు ప్రభుత్వ ఉద్యోగులు పెన్డౌన్ కార్యక్రమం కూడా చేయాలని కోరారు. ప్రైవేట్ రంగ కంపెనీలు సైతం స్వచ్ఛందంగా బందు పాల్గొనాలని మూసివేశారు... బీసీ అఖిలపక్షం నాయకుల ఆధ్వర్యంలో స్థానిక తాసిల్దార్ కు మెమోరండం అందజేశారు. ఈ కార్యక్రమంలో బీసీ అఖిలపక్ష నాయకులు అన్ని బిసి కుల సంఘాల అధ్యక్షులు ఎమ్మార్పీఎస్ నాయకులు ఎస్టి నాయకులు మహా ధర్నాలో పాల్గొన్నారు.....

## మోసపూరిత వాగ్దానాలతో కాంగ్రెస్ అధికారం చేపట్టింది

**బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు పోషబోయిన మల్లేశం**

*రామన్నపేట, అక్టోబర్ 18ప్రభాతవార్త*



ప్రజలకు మోసపూరిత హామీలు ఇచ్చి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిందని బి.ఆర్ఎస్ మండల అధ్యక్షులు పోషబోయిన మల్లేశం విమర్శించారు. శనివారం బి.ఆర్.ఎస్ పార్టీ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్త బందులో భాగంగా మండల కేంద్రంలో బంధు నిర్వహించారు. ఈ సందర్భంగా మల్లేశం మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం కామారెడ్డి బీసీ డిక్లరేషన్ లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తామని, విద్య ఉపాధిలో బీ.సీ సబ్ ప్లాన్ కాంట్రాక్టుల్లో 42 శాతంవాటా హామీ ఇచ్చి మోసపూరిత వాగ్దానాలు చేసి అధికారంలోకి వచ్చిందని ఈ సందర్భంగా గుర్తు చేశారు. అధికారంలోకి వచ్చి 22 నెలలు గడిచిపోతున్న ఇప్పటివరకు ఏ ఒక్క హామీని అమలు చేయకుండా కాలయాపన చేస్తూ బీసీలను మోసం చేస్తున్నారనారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ బందెల రాములు, మాజీ ఎంపీటీసీలు సాల్వేర్ అశోక్, పున్న వెంకటేశం, జిల్లా నాయకులు కన్నెబోయిన బలరాం ,బద్దుల రమేష్, అంతటి రమేష్, ఎస్కె చాంద్, నాయకులు కూనూరు శ్రీనివాస్ ,పోతరాజు శంకరయ్య, మిర్యాల మల్లేశం, బొడ్డు అల్లయ్య, ఆవుల శ్రీధర్, గర్దాస్ విక్రమ్, గుండాల రాంబాబు, జెట్టి సైదులు, ఎండి ఆజాద్ ,ముక్కామల నరేందర్, బొడ్డుపల్లి రాజు, మోటె రవీందర్, బొలుగుల కృష్ణ, కేస వీరస్వామి, మోటె నరేష్, వంగాల యాదయ్య, వర్కల రమేష్, నల్ల సైదులు, ఎండి అంజద్, గట్టు శేఖర్ ,గట్టు నరేష్, గాదె శంకర్ ,నోముల శంకర్, రాము నరేష్, రాజు శంకరయ్య తదితరులు పాల్గొనడం జరిగింది

## రామన్నపేటలో బంద్ సంపూర్ణం

*రామన్నపేట, అక్టోబర్ 18 ప్రభాతవార్త*



బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించాలని శనివారం తలపెట్టిన రాష్ట్ర వ్యాప్త బంద్ మండలంలో సంపూర్ణంగా జరిగింది. వ్యాపారస్తులు స్వచ్ఛందంగా బంద్ నిర్వహించి బీసీల ఉద్యమానికి మద్దతు తెలిపారు. మండల కేంద్రంలో కాంగ్రెస్, సిపిఎం,సిపిఐ అఖిలపక్షాలు, ప్రజాసంఘాల ఆధ్వర్యంలో ఉదయం 6 గంటల నుండి దుకాణాలు బంద్ చేయించి నిరసన కార్యక్రమం లో పాల్గొన్నారు. అనంతరం జెండాలు పట్టుకొని మండల కేంద్రంలో ర్యాలీ నిర్వహించారు. గ్రామాల్లో ఎస్ఎఫ్.ఐ ఆధ్వర్యంలో ప్రభుత్వ, పాఠశాలలో ప్రైవేటు పాఠశాలలు స్వచ్ఛందంగా బంద్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు జలెల పెంటయ్య, సిపిఐ మండల కార్యదర్శి ఉట్కూరి నర్సింహా,సిపిఎం మండల కార్యదర్శి బొడ్డుపల్లి వెంకటేశం, కాంగ్రెస్ నాయకులు గోదాస్ పృథ్వీరాజ్, జమీరుద్దీన్, ఆయా పార్టీల నాయకులు బోయిని ఆనంద్, కందుల హనుమంతు, వనం చంద్రశేఖర్, ఎర్ర రమేష్, గొరిగె సోములు, జెల్ల వెంకటేశం,బొడ్డు సురేందర్, మునికుంట్ల లెనిన్,రచ్చ యాదగిరి, ఎండి అక్రమ్, కల్లూరి నాగేష్, భావనలపల్లి బాలరాజు, పల్లె సత్యం తదితరులు పాల్గొన్నారు.

# గుండాల మండలంలో బంద్ సక్సెస్

*గుండాల, అక్టోబర్ 18 ప్రభాతవార్త:*



గుండాల మండలంలోని వివిధ గ్రామాలపాటు, మండల కేంద్రంలోని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు, దుకాణాలు, పెట్రోల్ బంకులు, ప్రభుత్వ కార్యాలయాలు రాష్ట్ర బీసీ సంక్షేమ సంఘం పిలుపుమేరకు పూర్తిగా బంద్ పాటించాయి.ఈ సందర్భంగా, మాజీ జెడ్పిటిసి సభ్యులు గడ్డమీద పండరి, మందడి రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ,తెలంగాణ రాష్ట్ర బంద్ ప్రశాంతంగా నిర్వహించబడిందన్నా రు. బీసీలకు కేటాయించిన 42 శాతం రిజర్వేషన్ అమలు చేసి స్థానిక ఎన్నికలు జరగాలన్నారు.తాసిల్దార్ కార్యాలయం నుండి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వరకు భారీ బైక్ ర్యాలీ నిర్వహించి నిరసన వ్యక్తం చేశారు.కార్యక్రమంలో నాయకులు బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు ఎండి ఖలీల్ ,సిపిఐ నాయకులు కుసుమని హరిచంద్ర, మూగల శ్రీనివాస్, గిరి కత్తుల శ్రీనివాస్ గౌడ్, అనంతుల రామచంద్రయ్య, మద్దెపురం రాజు, ఎండి షరీఫుద్దీన్, ఆవుల శ్రీనివాస్, అత్తి సత్తయ్య, మైస రమేష్, పొడి శెట్టి వెంకన్న, అత్తి భాస్కర్ తదితరులు పాల్గొన్నారు .గుండాల మండలంలో బీసీ సంఘాల పిలుపు ప్రకారం జరిగిన బంద్ ప్రశాంతంగా, విజయవంతంగా సాగింది.






## మేమెంతో మాకంత దక్కాలి

*అడ్డగూడూరు అక్టోబర్ 18 ప్రభాతవార్త*



:జనాభా ప్రకారం మేమెంతో మాకంత రిజర్వేషన్లు దక్కాలని కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు నిమ్మనగోటి జోజి అన్నారు. బీసీ రిజర్వేషన్లు సాధన కొరకు శనివారం మండల కేంద్రంలో బీసీ బంద్ పాల్గొని చౌల్లరామారం స్టేజి వద్ద తొర్రూర్ వలిగొండ జాతీయ రహదారిపై బైఠాయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 57శాతం ఉన్న బీసీలకు స్థానిక సంస్థల ఎన్నికల్లో 42శాతం రిజర్వేషన్లు రాష్ట్ర ప్రభుత్వం కల్పిస్తే ఓర్వలేక అగ్రకులాలు కోర్టులో పిటిషన్ దాఖలు చేసి అడ్డుకుంటున్నారన్నారు. బీసీలంతా ఐక్యంగా ఉండి తెలంగాణ ఉద్యమ స్ఫూర్తితో 42!!రిజర్వేషన్ సాధించాలన్నారు. ఈ కార్యక్రమంలో అఖిలపక్ష నాయకులు చెడె చంద్రయ్య, పొన్నాల వెంకటేశ్వర్లు, పాశం సత్యనారాయణ, సూరారం రాజు, రేకుల శ్రీనివాస్, చెడిపల్లి రవీందర్, రాచకొండ రమేష్, గూడెపు పాండు, కడారి రమేష్, వల్లంబట్ల శ్రీనివాసరావు, ,బైరెడ్డి సందీప్ రెడ్డి, బుర్ర అనిల్ కుమార్, ఉప్పుల శాంతి కుమార్, మందుల కిరణ్ , పనుమటి సతీష్, బాలెంల అరవింద్, చిప్పలపల్లి నరేందర్, డప్పు గోపి తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ అధికారుల పల్లెబాట

*బీబీనగర్, అక్టోబర్ 18 ప్రభాతవార్త :*



గ్రామాల్లో విద్యుత్ నియంత్రికల వద్ద సమస్యలను పరిష్కరించడానికి విద్యుత్ శాఖ పల్లె బాట కార్యక్రమం చేపట్టింది. ఇందులో భాగంగా యాదాద్రి భువనగిరి జిల్లా బీబీనగర్ మండల కేంద్రంలో సుప్రిండెంట్ ఇంజనీర్ (ఎస్ ఈ) ఆర్ సుధీర్ కుమార్ ఆధ్వర్యంలో శనివారం విద్యుత్ అధికారులు పల్లె బాట కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ల వద్ద పెరిగిన చెట్లను తొలగించారు. దీంతోపాటు విద్యుత్ అంతరాయం ఏర్పడకుండా మరమ్మత్తులు చేపట్టారు. ఈ కార్యక్రమంలో లైన్ ఇన్స్పెక్టర్ పి యాదగిరి, ఏడి మచ్చేందర్, ఏఈ మనోహర్ రెడ్డి, లైన్ మెన్ ఆర్ బాల్ నరసింహ, లుమ్ బా నాయక్, విద్యుత్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఒకరోజు ముందే మహా అన్నప్రసాదం

*నార్కెట్పల్లి ప్రభాతవార్త అక్టోబర్ 18 నార్కట్ పల్లి*

మండల కేంద్రంలోని జగద్గురు శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వాములవారి అన్న ప్రసాదం కార్యాలయంలో ప్రతినెల పౌర్ణమి అమావాస్య రోజులలో నెలకు రెండు రోజులు స్వామివారి అన్న ప్రసాదం కార్యక్రమంలో భాగంగా ఈనెల తేది 21 మంగళవారం అమావాస్య దీపావళి పండుగ ఉన్నందున ఒకరోజు ముందుగా అనగా తేదీ 20 సోమవారం రోజున శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి వారికి ప్రత్యేక పూజలు దేవస్థానం అర్చకులు ఉత్తరపల్లి అనంతచార్యులుచే నిర్వహించిన అనంతరం స్వామివారి నైవేద్యం భక్తులందరికీ మహా అన్న ప్రసాదంగా వితరణ కార్యక్రమం నిర్వహిస్తున్నామని కార్యక్రమ నిర్వాహకులు తెలిపారు . కావున భక్తులు ఇట్టి విషయాన్ని గమనించి సమయానికి హాజరై స్వామివారిని దర్శించుకుని స్వామివారి అన్న ప్రసాదం కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయవలసిందిగా కోరారు.పూర్తి వివరాలకు గడగోజు సత్యనారాయణ చారి ఫౌండర్. శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వాముల వారి అన్న ప్రసాదం కార్యాలయం9959864811.8332864811 సంప్రదించాలని కోరారు.

# మిర్యాలగూడలో బిసిల బంద్ విజయవంతం

-మూతపడ్డ విద్యా,వ్యాపార, వాణిజ్య సంస్థలు
-బస్టాండ్‌లో నిలిచిపోయిన అర్టీసి బస్సులు..మూతపడిన షాపులు

*మిర్యాలగూడ,అక్టోబర్ 18 ప్రభాతవార్త*



42 శాతం బిసి రిజర్వేషన్ అమలు కోసం బిసి సంఘాల జేఏసి శనివారం చేపట్టిన తెలంగాణ రాష్ట్ర బంద్‌లో భాగంగామిర్యాలగూడలో బంద్ ప్రశాంతంగా విజయవంతమైంది. తెల్లవారుజామునే అర్టీసి బస్టాండ్ దగ్గ బిసి సంఘాల అధ్వర్యంలోధర్నా నిర్వహించగా కాంగ్రెస్, బిఅర్ఎస్, సిపిఎం, సిపిఐ, ఎంసిపిఐయు పార్టీలు, ఎమ్మార్పీఎస్, మాలమహానాడు, వడ్డెర సంఘంమద్దతు తెలిపాయి. దీంతో బస్టాండ్‌లో అర్టీసి బస్సులు నిలిచిపోవడంతో ప్రయాణికులు కొంత ఇబ్బంది పడ్డారు వ్యాపార, విద్యా,వాణిజ్య సంస్థలు మూతపడ్డాయి. హోటళ్లు, స్వచ్ఛందంగా మూసివేసి బంద్‌కు సహకరించారు. అఖిలపక్షం అధ్వర్యంలో పట్టణంలో బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అయా పార్టీల నాయకులు డాక్టర్ జాడి రాజు, చేగొండి మురళీయాదవ్,వీరేపల్లి వెంకటేశ్వర్లు,రవినాయక్, డాక్టర్ మల్లు గౌతమ్‌రెడ్డి, పోలేబోయిన వరలక్ష్మి, రాగిరెడ్డి మంగారెడ్డి, బంటు వెంకటేశ్వర్లు, వస్కుల మట్టయ్య,పగిడి రామలింగయ్యయాదవ్, మెరుగు రోశయ్య, బంటు రమేష్‌ముదిరాజ్, పిన్నబోయిన శ్రీనివాస్‌యాదవ్,చల్లా అంజనేయులుయాదవ్,ఎండి షోయబ్, నాగేశ్వరరావు, మాలమహానాడు జాతీయ అధ్యక్షులుతాళ్లపల్లి రవి, బిసి సంఘాల నాయకులు తిరుమలగిరి అశోక్, నాగేశ్వర్‌రావు, జయరాజు, మహేష్‌గౌడ్, లింగంపల్లి చిరంజీవి, బిసి సంఘం పట్టణఅధ్యక్షులు బంటు వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు. అదే విధంగా తెలంగాణ బిసి సంక్షేమ సంఘం ఉమ్మడి నల్లగొండజిల్లా అధ్యక్షులు పోగుల సైదులుగౌడ్ అధ్వర్యంలో బిసి బంద్‌ను నిర్వహించారు. అయన వెంట శివరామకృష్ణ, అంజి,సురేష్‌యాదవ్,జానయ్యయాదవ్, కోల వెంకన్న, రాములు, జనార్ధన్, బాలరాజులున్నారు. ఎమ్మెల్యే బిఎల్అర్ అధ్వర్యంలో భారీ బైక్ ర్యాలీ..బంద్‌కు సంఘీభావంగా మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి(బిఎల్అర్) ఎన్ఎస్‌పి క్యాంపు క్రీడా ప్రాంగణంనుండి రాజీవ్‌చౌక్ వరకు వేలాది బిసి ప్రతినిధులతో కలిసి భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. అనంతరం అయన మాట్లాడుతూకాంగ్రెస్ అధినేత రాహుల్‌గాంధీ అలోచన మేరకు సిఎం రేవంత్‌రెడ్డి బిసి రిజర్వేషన్ల పెంపు సంకల్పం తీసుకున్నట్లు పేర్కొన్నారు.జనాభాలో సగానికి పైగా ఉన్న బడుగు బలహీనవర్గాల ప్రజలకు రాజకీయ ప్రాతినిధ్యం కల్పించేందుకై అసెంబ్లీ అమోదంతోప్రత్యేక బిల్లు ద్వారా 42శాతం రిజర్వేషన్లను ప్రతిపాదించినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు దీరావత్ స్కైలాబ్‌నాయక్,పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడునూకల వేణుగోపాల్‌రెడ్డి, 25వ వార్డు ఇంచార్జి గోదాల జానకీరామ్‌రెడ్డి, జిల్లాప్రధానకార్యదర్శి చిలుకూరి బాలు,మండల అధ్యక్షులు



కాకునూరి బసవయ్యగౌడ్,తాజా మాజీ కౌన్సిలర్లు దేశిడి శేఖర్‌రెడ్డి, ముదిరెడ్డినర్సిరెడ్డి, అలగడప గిరి. మాజీ ఎంపిటిసి బెజ్జం సాయి, యువజన కాంగ్రెస్ అధ్యక్షులు అజారుద్దీన్, 47వ వార్డు ఇంచార్జి అబ్దుల్ అలీమ్, నాయకులు గుండు నరేందర్‌గౌడ్, సారెడ్డి శంకర్‌రెడ్డి, అవుల దేవేందర్‌రెడ్డి, పోలగాని వెంకటేష్‌గౌడ్, పుట్టపాక శ్రీనివాస్‌యాదవ్, చల్లా వెంకన్నయాదవ్, అంగోతు చక్రీనాయక్, చిలుకల మురళీయాదవ్, బొడ్డు నరేష్‌యాదవ్, నాగరాజుయాదవ్, నాగునాయక్ తదితరులు పాల్గొన్నారు. శిఖండి పాత్ర




పోసిస్తున్న బిజెపి: రంగారెడ్డి42శాతం బిసి బిల్లును అమలు చేయాల్సిన బిజెపి రాష్ట్రంలో శిఖండిపాత్ర పోషిస్తుందని సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డిఅరోపించారు. తెలంగాణలో ఇద్దరు కేంద్ర మంత్రులు, ఎంపిలు, ఎమ్మెల్యేలు ఇక్కడ బిసి బిల్లుకు మద్దతు తెలుపుతూనే కేంద్రంలోబిసి బిల్లు అమలు కాకుండా అడ్డుకుంటున్నారని ధ్వజమెత్తారు. ఇప్పటికైనా బిసి బిల్లు అమలు కోసం బిజెపి ప్రజాప్రతినిధులు చొరవ చూపాలన్నారు. బాపూజీనగర్‌లో భారీ ర్యాలీ: మిర్యాలగూడ ఎమ్మెల్యే బిఎల్అర్ అదేశాల మేరకు పట్టణంలోని ఉమ్మడి బాలాజీనగర్‌లో శనివారం మాజీ కౌన్సిలర్లు పాతూరి ప్రసాద్, కొమ్మననాగలక్ష్మి,టౌన్ సోషల్‌మీడియా కన్వీనర్ పాతూరి శరత్ అధ్వర్యంలో బిసిలకు 42శాతం రిజర్వేషన్లను అమలు చేయాలని కోరుతూ బంద్‌కు మద్దతుగాభారీ ర్యాలీ నిర్వహించారు. దామరచర్ల: బిసి సంఘాల జేఏసి చైర్మన్ అర్.కృష్ణయ్య పిలుపు మేరకు తెలంగాణ రాష్ట్ర బిసి బంద్‌లో భాగంగా దామరచర్ల మండలకేంద్రంలోబిసి సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ పగిడి జీడయ్యయాదవ్ అధ్యక్షతన బిసి సంఘాలు, సేవాలాల్‌సేన, ఎమ్మార్పీఎస్, మాల మహానాడు,కాంగ్రెస్, టిఅర్ఎస్, సిపిఎం, సిపిఐ, టిడిపి, బిజెపి, డిఎస్పీ పార్టీల అధ్వర్యంలో భారీగా తరలివచ్చి బంద్‌లో పాల్గొన్నాయి.ఈ కార్యక్రమంలో గాజుల శ్రీనివాస్, కొర్రనాగునాయక్, కందుల నర్సింహ్మారెడ్డి, దీరావత్ నందినిరవితేజ, బంటు కిరణ్, ఉదయ్,వినోద్ తదితరులు పాల్గొన్నారు.




## మక్కా యాత్ర విజయవంతం కావాలి



మిర్యాలగూడ. అక్టోబర్ 18 ప్రభాతవార్త మక్కా యాత్ర విజయవంతం చేయాలని మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి కోరారు. శుక్రవారం రాత్రి బంగారిగడ్డలోని మదర్స లో ఉమ్రా యాత్రకు వెళ్లే ముఫ్తీ ఇమ్రాన్, మోజం ఇషాక్, హఫీజ్ షాకిర్, అశ్వక్, ఇస్మాయిల్ లను శాలువా పూలమాలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముస్లిం సంప్రదాయాలలో మక్కా యాత్ర చాలా పవిత్రమైందని, ప్రతి ఒక్కరు యాత్ర చేయాలని ప్రయత్నిస్తారని తెలిపారు. అందరికి అవకాశం దొరకదని అవకాశం వచ్చినవారు యాత్రను విజయవంతంగా చేసుకొని మిర్యాలగూడ నియోజకవర్గ ప్రజల సంతోషాలతో ఉండే విధంగా ప్రార్ధనలు చేయాలని కోరారు. ముఖ్యంగా అందరూ సోదర భావంతో మెలిగే విధంగా ప్రత్యేక ప్రార్ధనలు చేయాలన్నారు. దేవుడు అవకాశం ఇస్తే తాను కూడా మక్కా యాత్రను పూర్తి చేసుకుంటానని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఖారీ నిజాముద్దీన్, మోలానా యాసిర్, మోలానా వలియుల్లా, హైమద్ చావోస్, ముఫ్తీ నాసిర్ మన్నాన్, మోలానా ఖదీర్, డిసిసి ప్రధాన కార్యదర్శి చిలుకూరి బాలు, తాజా మాజీ కౌన్సిలర్లు షేక్ జావేద్, దేశిడి శేఖర్ రెడ్డి, ఎండి ఇలియాజ్, నాయకులు మొయిజ్, ముఫ్తీ ఇషాక్ సలీం, ఇంతియాజ్, మోసిన్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరు సీపీఆర్ పై అవగాహన కలిగి ఉండాలి

*సూర్యాపేట టౌన్, అక్టోబర్ 18, ప్రభాతవార్త*



:ప్రస్తుత పరిస్థితులలో కార్డియో పల్మనరీ రెససికేషన (సీపీఆర్)పై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని వెన్నెల హాస్పిటల్ జనరల్ అండ్ ఛాతీ వైద్య నిపుణులుడాక్టర్ నరేష్ మామిడి అన్నారు. ఈనెల 13 నుంచి 17 వరకు సిపిఆర్ పై నిర్వహించే అవగాహన కార్యక్రమంలో భాగంగా జిల్లా కేంద్రంలోని విద్యానగర్ లో గల శ్రీసాయి సాయి త్రివేణి డిగ్రీ కళాశాలలో వెన్నెల ఆస్పటల్ ఆధ్వర్యంలో సీపీఆర్ పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా డాక్టర్ నరేష్ మామిడి మాట్లాడుతూ గుండె ఆగిపోవడం లేదా శ్వాస ఆగిపోవడం వంటి అత్యవసర పరిస్థితుల్లో ప్రాణ రక్షణకు అత్యంత కీలకమైన పద్ధతి సీపీఆర్ అన్నారు.అకస్మాత్తుగా హార్ట్ స్ట్రోక్ వచ్చిన వ్యక్తులకు సిపిఆర్ చేయటం ద్వారా ప్రాణాలు కాపాడవచ్చని అన్నారు.గుండెపోటు వచ్చిన రోగికి మొదటి కొన్ని నిమిషాల్లోనే సీపీఆర్ చేయడం ద్వారా జీవించే అవకాశాలు రెట్టింపు అవుతాయన్నారు.ఇటీవల వయసుతో సంబంధం లేకుండా హార్ట్ స్ట్రోక్ లు సంభవిస్తున్నాయని తెలిపారు. రోడ్డు ప్రమాదాలు, విద్యుత్ షార్ట్ సర్క్యూట్ సంభవించినప్పుడు కార్డియాలజిస్ట్ అరెస్ట్ జరుగుతుందని, అలాంటప్పుడు సీపీఆర్ చేస్తే వ్యక్తుల ప్రాణాలను కాపాడవచ్చన్నారు. సీపీఆర్ చేసే విధానం గురించి వివరించారు.ఈ కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ పెసర జనార్దన్ రెడ్డి, డైరెక్టర్ దిర్శనపు అనీల్, ప్రిన్సిపాల్ తన్నీరు ఉపేందర్, వెన్నెల హాస్పిటల్ డైరెక్టర్లు బయ్య నారాయణ,బయ్య దయాకర్, సిబ్బంది నాగరాజు, రియాజ్, రమ్య, మాధురి, సాయి, అధ్యాపకులు, విద్యార్ధులు తదితరులు పాల్గొన్నారు.

# మెగా జాబ్ మేళా కు అన్ని ఏర్పాట్లు చేస్తున్నాం

*హుజూర్‌నగర్ టౌన్, అక్టోబర్ 17, ప్రభాత వార్త:*

ఈనెల 25 న హుజూర్ నగర్ పట్టణం లోని పెరల్ ఇన్ఫినిటీ ఇంటర్నే షనల్ స్కూల్ లో ప్రభు త్వం ఆధ్వర్యంలో నిర్వహించ బోయే మెగా జాబ్ మేళా కు అన్ని రకాల ఏర్పాట్లను చేస్తు న్నట్లు సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ ప్రతినిధులు బుధ వారం తెలిపారు. . జాబ్ మేళాకు వచ్చే అభ్యర్థులు ముందస్తు రిజిస్ట్రేషన్లు చేసుకో కపోతే జాబ్ మేళా వద్ద ఏర్పా టు చేసిన కౌంటర్ల వద్ద కూడా రిజిస్ట్రేషన్ సౌకర్యం ఏర్పాటు చేస్తున్నట్లు పేర్కొన్నా రు.ఉమ్మడి నల్లగొండ జిల్లాకు నిరుద్యో గులు ఈ జాబ్ మేళాకు పెద్ద సంఖ్యలో హాజరై జాబ్ అర్హత పొంది ఆఫర్ లెటర్లు పొందాలని తెలిపారు. జాబ్ మేళాకు హాజరయ్యే నిరుద్యోగులకు ఉచిత భోజన వసతి కూడా ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. దాదాపు 150 కి పైగా కంపెనీలు ఈ జాబ్ మేళా లో పాల్గొని అర్హులయిన అభ్య ర్థులను ఉద్యోగాలకు ఎంపిక చేస్తారని తెలిపారు. ఉమ్మడి నల్లగొండ జిల్లాలోని అందరు ఇంటర్వ్యూకు హాజ రై,ఈ జాబ్ మేళాను సద్విని యోగం చేసుకోవాలని కోరారు. ఉద్యోగాలకు ఎంపికైన అభ్యర్థు లకు రాష్ట్ర నీటిపారుదల పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి చేతు ల మీదుగా నియామక పత్రాలు అందజేస్తామని తెలిపారు. ఈ సందర్భంగా వాహనాల పార్కిం గ్, భోజన వసతి, ఏర్పాట్లను పరిశీలించారు.ఈ కార్యక్రమంలో రామ స్వామి ఎస్.వో టు జీ.ఎం, అజ్మీర తుకారాం డిప్యూటీ జీఎం, సుధాకర్ మేనేజర్ ఐ టి,రవికుమార్ డిప్యూటీ జిఎం సివిల్, శివకుమార్ కోఆర్డినేటర్ సి అండ్ ఎండి, చందర్ జాబ్ మేళా కోఆర్డి నేటర్, ఆర్డీవో వి శ్రీనివాసు లు, తహసిల్దార్ నాగార్జున రెడ్డి మున్సిపల్ కమి షనర్ కే శ్రీనివాస్ రెడ్డి, ఇతర అధి కారులు పాల్గొన్నారు.



# నేరేడుచర్ల లో బంద్ విజయవంతం

నేరేడుచర్ల అక్టోబర్ 18 ప్రభాతవార్త

బీసీ రిజర్వేషన్ ల పై హైకోర్టు ఇచ్చిన స్టేను నిరసిస్తూ తెలంగాణ బిసి జేఏసీ పిలుపుమేరకు శనివారం నేరేడుచర్లలో చేపట్టిన బంద్ విజయవంతమైంది, బీసీ హక్కుల సాధన సమితి,కాంగ్రెస్,బిఆర్ఎస్, బి జె పి,టిడిపి, సిపిఎం,సిపిఐ, జనసేన,ఎమ్ ఆర్ పి ఎస్, సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ పార్టీల నాయకులు





కార్యకర్తలు వివిధ వ్యాపార సంస్థలు వాణిజ్య సంస్థలు కార్యాలయాలు బంద్ చేయించి స్థానిక ప్రధాన కూడలి వద్ద రాస్తారోకో చేశారు, ఈ బంద్ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల పట్టణ అధ్యక్షులు కొణతం చిన్న వెంకటరెడ్డి , నూకల సందీప్ రెడ్డి,సిపిఐ రాష్ట్ర కమిటీ సభ్యుడు ధూళిపాళ ధనుంజయ నాయుడు సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు పారేపల్లి శేఖర రావు బిఆర్ఎస్ నాయకులు రాపోలు నవీన్ కుమార్ ఎమ్మార్పీఎస్ నాయకులు ఇంజమూరి మల్లయ్య, టిడిపి మండల అధ్యక్షుడు ఇంజమూరి వెంకటయ్య జనసేన నాయకులు సరికొప్పుల నాగేశ్వరరావు ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షుడు చిలకరాజు శ్రీను రావుల సత్యం బీసీ హక్కుల సాధన సమితి జిల్లా సహాయ కార్యదర్శి కొమ్రరాజు వెంకట్ బత్తిని శ్రీనివాసు గౌడ్ కొదమ గుండ్ల నగేష్ ఎడవెల్లి అరుణ్ కుమార్ కొంజేటి జ్యోతి బాబు బచ్చలకూరి ప్రకాష్ తాళ్ల సురేష్ రెడ్డి బెల్లంకొండ నరసింహారావు గుర్రం మార్కండేయ పిల్లలమర్రి పుల్లారావు యామిని వీరయ్య రాపోలు నరసయ్య రాచకొండ అజయ్ ఎడవెల్లి చంద్రయ్య గోపగాని మారయ్య పల్లెపంగ నాగరాజు జింకల భాస్కర్ బిజెపి నాయకులు ఉరిమళ్ళ రామ్మూర్తి, తాళ్లూరి రమేష్ నాయుడు,ఆకుల జగతయ్య గౌడ్, కాలం నాగయ్య, అంబటి నాగేశ్వరరావు, గంధం శావయ్య, బొలిశెట్టి శంకర్, కొణతం నాగిరెడ్డి, చింతకుంట్ల రాజేష్ రెడ్డి, రమావత్ నరి నాయక్, సంకలమద్ది సత్యనారాయణ రెడ్డి, మెట్టు శ్రీనివాస్ రెడ్డి, జూలూరి అశోక్, తాళ్ళ నరేందర్ రెడ్డి, నందిపాటి హిందూజా, కొప్పుల రాంరెడ్డి, ఏమిరెడ్డి శంకర్ రెడ్డి, దిద్దకుంట్ల విజయ్ రెడ్డి, దేవిరెడ్డి నాగిరెడ్డి, సిపిఐ ఎంఎల్



మాస్ లైన్ డివిజన్ కార్యదర్శి వాసపల్లయ్య , సయ్యద్ హుస్సేన్ వాస కరుణాకర్ అంబటి బిక్షం మాతాంగి విజయ్ ఉబ్బపల్లి సైదులు, రంగయ్య లక్ష్మయ్య రజాక్ బ్రహ్మాచారి దేవయ్య, ప్రగతిశీల మహిళా సంఘం నాయకులు చందన బోయిన లక్ష్మి పావని రేష్మ శ్యామల నాగేంద్ర దుర్గమ్మ మరియమ్మ మల్లేశ్వరి పుల్లమ్మ అలివేలు పానుగంటి లక్ష్మమ్మ శ్రావణి వెంకటరమణ రంజాన్ బి జానీ బేగం తదితరులు పాల్గొన్నారు

# బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అమలయేంత వరకు ఉద్యమం ఆగదు

మఠంపల్లి. అక్టోబర్ 18 ప్రభాతవార్త.

రాష్ట్ర జనాభాలో 60 శాతం ఉన్న బీసీలకు 42!! రిజర్వేషన్ ఇచ్చేందుకు కొన్ని పార్టీలు నానా యాగి చేస్తున్నాయని బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అమల అయ్యేంతవరకు ఉద్యమం ఆగేది లేదని బీసీ సంఘాల నాయకులు పలు రాజకీయ పార్టీల నాయకులు అన్నారు. శనివారం మఠంపల్లి మండల కేంద్రంలో బీసీ సంఘాల రాష్ట్ర జేఏసీ పిలుపుమేరకు బీసీ సంఘాల నాయకులు, తలపెట్టిన బంద్ విజయవంతం అయింది. కాంగ్రెస్, టీఆర్ఎస్, సిపిఐ, సిపిఎం, టిడిపి, పలు ప్రజాసంఘాలు బందుకు మద్దతు తెలిపాయి ముందుగా దుకాణ సముదాయాలను బంద్ చేయించి పాఠశాలలు ప్రభుత్వ కార్యాలయాలు బందు చేయించారు. అనంతరం ప్రధాన రహదారిపై రాస్తారోకో నిర్వహించారు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి



నివాళులర్పించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ బీసీల రిజర్వేషన్లకు అడ్డుపడుతున్న వారిని ఉపేక్షించేది లేదన్నారు 42 శాతం రిజర్వేషన్ అమలయ్యేంతవరకు ఉద్యమం ఆగదని బీసీలు అందరూ ఉద్యమంలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు అనంతరం తాసిల్దార్ కార్యాలయంలో డిప్యూటీ తాసిల్దార్ కు పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు ఈ కార్యక్రమంలో జాల కిరణ్ యాదవ్ మలి కంటిబుచ్చయ్య వల్లపు దాసు జోస్ గౌడ్ భద్రం రాజు రామారావు కర్ని వెంకటేశ్వర్లు తవిడ బోయిన కృష్ణ భువనగిరి ప్రకాష్ బాబు కంటులక్ష్మయ్య తవిడ బోయినగేశ్వరరావు భాష్యం వీరబాబు ప్రభుదాసు శౌరి కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు భూక్య మంజు నాయక్ టిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు ఇరుగు పిచ్చయ్య సిపిఎం పార్టీ నాయకులు శాగం రెడ్డి జగన్మోహన్ రెడ్డి బాలు నాయక్ అమరారపు పున్నయ్య ఒంటి పులి శ్రీనివాస్ షేక్ కరీం ఎం ఎం యాదవ్ బుర సోమయ్య చిలక గురువయ్య రామిశెట్టి అప్పారావు మామిడి దుర్గయ్య బొప్పి మహాలక్ష్మి బుడిగ జయమ్మ కొమ్ము సైదులు దైద రాయలు వల్లపు దాసుహనుమంతు వి శ్రీనివాస్ బి హుస్సేన్ నరేష్ రవి నాగరాజు మల్లేష్ అంజి సైదులు తదితరులు పాల్గొన్నారు.

# బీసీ రిజర్వేషన్ పూర్తిగా అమలయ్యేంతవరకు ఉద్యమం ఆగదు

హుజూర్ నగర్ టౌన్, ప్రభాతవార్త :

బీసీ రిజర్వేషన్ సంపూర్ణంగా తెలంగాణ రాష్ట్రంలో అమలు అయ్యేంతవరకు ఉద్యమం నిరాటంకంగా కొనసాగిస్తామని పలు బీసీ సంఘాల, రాజకీయ పార్టీల నాయకులు అన్నారు. బీసీ రిజర్వేషన్ 42 శాతం అమలు కోరుతూ తెలంగాణ బంద్ లో భాగంగా హుజూర్ నగర్ పట్టణంలో బీసీ సంఘాల, అన్ని రాజకీయ పార్టీలు పెద్ద ఎత్తున శనివారం పాల్గొన్నారు. ఈ సందర్భంగా పలువురు బిసి, రాజకీయ పార్టీల నాయకులు మాట్లాడుతూ రాష్ట్ర జనాభాలో 50 శాతానికి పైగా ఉన్న బీసీల కు రాజ్యాధికారంలో భాగంగా స్థానిక సంస్థల ఎన్ని




కల్లో 42 శాతం రిజర్వేషన్ అమలు చేయాల్సిందే అన్నారు. రిజర్వేషన్లు అమలయ్యేంత వరకు ప్రతి ఒక్కరం ఉద్యమం లో పాల్గొంటామని హెచ్చరించా రు. ఈ కార్యక్రమంలో బీసీ జేఏసీ కన్వీనర్ ధూళిపాల శ్రీనివాస్, వివిధ పార్టీల నాయకులు తన్నీరు మల్లికార్జున్, పల్లె వెంకట్ రెడ్డి, పూసల బోయిన హుస్సేన్, అజీజ్ పాషా మన్సూర్ అలీ, సైదా మేస్త్రి వల్లపుదాసు కృష్ణ గౌడ్, గుండు వెంకటేశ్వర్లు, జక్కుల రమేష్, గల్లా వెంకటేశ్వ ర్లు, సాముల శివారెడ్డి, సుబ్బ రాజు జక్కుల మల్లయ్య, నగేష్ రాథోడ్, ముషం సత్యనారాయ ణ, బెల్లంకొండ గురవయ్య, కోలా మట్టయ్య కంబాల శ్రీనివాస్, సోమగాని కృష్ణ,దుగ్గి బ్రహ్మం, తుమ్మ కొమ్ము యోన, శీలం శ్రీను, మండవ వెంకటేశ్వర్లు, రేపాకుల మురళి, ములకలపల్లి రాంబా బు, చిలక రాజు అజయ్ కుమా ర్, సీతారామారావు, భూక్య చంద్రమోళి, బాలాజీ నాయక్, కొండమీది నరసింహా రావు, అమరవరపు వెంకటేశ్వర్లు, బొడ్డు గోవిందరావు గడ్డం అంజి యాదవ్,సతీష్, తదితర నాయకులు పాల్గొన్నారు.

## బీసీ బంద్ విజయవంతం

హుజూర్ నగర్ రూరల్, అక్టోబర్ 18, ప్రభాతవార్త :

బీసీలకు 42 శాతం రిజర్వేషన్ లు కల్పించాలని డిమాండ్ చేస్తూ చేపట్టిన రాష్ట్ర బంద్ పిలుపులో భాగంగా శనివారం హుజూర్ నగర్ మండలంలోని బూరుగడ్డ గ్రామంలో మండల ఓబీసీ సెల్ అధ్యక్షుడు యరగాని గురవయ్య ఆద్వర్యంలో బంద్ నిర్వహించారు. గ్రామంలోని పాఠశాలలు బంద్ చేయించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ బిసిలకు 42 శాతం వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు .గ్రామంలోని పాఠశాలలు బంద్ చేయించారు . కార్యక్రమంలో బూరుగడ్డ గ్రామ అధ్యక్షులు యరగాని బిక్షం, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు యరగాని సైదులు, మాచవరం గ్రామ శాఖ యూత్ అధ్యక్షులు బత్తిని వీరబాబు , ఆవుల




## తిలక్ వర్మ ను కలిసిన రాపోలు నవీన్ కుమార్

నేరేడుచర్ల అక్టోబర్ 18 ప్రభాతవార్త



పాకిస్తాన్ మ్యాచ్ లో అదరగొట్టితిలక్ వర్మ ను శుక్రవారం బి ఆర్ఎస్ వి హుజూర్ నగర్ నియోజకవర్గ ఇన్ చార్జి రాపోలు నవీన్ కుమార్ హైదరాబాద్ లో కలిసి అభినందనలు తెలిపి పూల మొక్కను అందజేశారు, ఈ సందర్భంగా నవీన్ కుమార్ తిలక్ వర్మ ను సన్మానించి మాట్లాడుతూ ఇది కేవలం మ్యాచ్ గెలుపు కాదు, మనం గెలిచిన గౌరవం అసియా కప్ ఫైనల్ పాకిస్థాన్‌పై కీలక ఇన్నింగ్స్‌తో భారత్ విజయంలో భాగస్వామి అయిన తిలక్ వర్మ రానున్న రోజుల్లో ఇంకా ఎన్నో గొప్ప విజయాలు అందుకోవాలని ఇది కేవలం క్రికెట్ కాదు ఇది మన సంస్కృతి, గౌరవం, మనసుల గెలుపు అని కొనియాడారు అభినందనలు తెలిపిన వారిలో ముస్లిం నాయకులు కలిమ్, హుస్సేన్ తకెళ్ళ నాగార్జున ఉన్నారు

## వైభవంగా ధన త్రయోదశి పూజలు

మేళ్ళచెర్వు అక్టోబర్ 18 ప్రభాత వా



శ్రీ ఇష్ట కామేశ్వరి సమేత శ్రీ స్వయంభు శంభులింగేశ్వర స్వామి వారి ఆలయములో స్థానిక శ్రీ గోదా భూనీల సమేత శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయం శ్రీ దేవి భూదేవి సమేత శ్రీ కళ్యాణ వెంకటేశ్వర స్వామి ఆలయంలోప్రియానగర్లో వేంచేసియున్న శ్రీ కృష్ణ ఆలయంలో శనివారం ధన త్రయోదశి అభిషేకములు, అర్చనలు, వ్రతములు, శ్రీవిష్ణు సహస్ర నామ పారాయణములు పంచామృత అభిషేకములు, లక్ష్మీ పూజలు, కుంకుమార్చనలు, మంగళ హారతులు పల్లకి సేవలు దైవనామ స్మరణ భజనలు గుడి సేవలు విశేష అర్చనలు ఆరాధనలు వైభవంగా జరిగాయి. ఈ కార్యక్రమాలలో కొంకపాక రాధాకృష్ణ మూర్తి శర్మ శివ విష్ణు వర్ధన శర్మ, శివ ధనుంజయ శర్మ, యాతవాకిళ్ళ భాను కిరణ్ శర్మ, సుదర్శనం ప్రసాద చార్యులు, మోహన కృష్ణమాచార్యులు, నల్లాన్ చక్రవర్తుల వెంకట ప్రసాద చార్యులు, చెట్లూరి వాసుదేవా చార్యులు, బట్టర్ శేషు, స్వర్ణ యాజీ వెంకట నారాయణ, వామదేవ శివాచార్య, మారేపల్లి పవన్ కుమార చార్యుల అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## బి.సి. 42 శాతం అమలు చేసి ఎన్నికలు జరపాలి



మేళ్ళచెర్వు అక్టోబర్ 18ప్రభాత వా

బ్టీసీలకు 42 శాతం రిజర్వేషన్ అమలు చేసి ఎన్నికలు నిర్వహించాలని బీసీ సంఘం నాయకులు డిమాండ్ చేశారు,మండల కేంద్రంమైన మేళ్ళచెర్వులోశనివారం జరిగిన తెలంగాణ రాష్ట్రబంద్ కార్యక్రమాలలో బి.సి. సంఘ నాయకులు మాట్లాడుతూ 42!! రిజర్వేషన్ల అమలు కోసం కోర్టులో అనుకూలంగా తీర్పు వచ్చే విధంగా అన్ని రాజకీయ పార్టీలు కృషి చేయాలని కోరారు,ఈ బంద్ కార్యక్రమాలలో భారీ సంఖ్యలో బి.సి. సంఘాల నాయకులు ప్రజలు పాల్గోన్నారు



నరేంద్రబాబు, ఆటో యూనియన్ సర్పంచ్ బెల్లంకొండ గురవయ్య , బత్తిని సర్వయ్య, సోమపంగు మట్టపల్లి , తది తరులు పాల్గొన్నారు.

# రైతులు ధాన్యం కొనుగోలు కేంద్రాల్లోనే అమ్ముకోవాలి

– జిల్లా కలెక్టర్ హనుమంతరావు

**ఆలేరు,అక్టోబర్18,ప్రభాతవార్త:** రైతులు పండించిన ధాన్యాన్ని ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లోనే అమ్ముకోవాలని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు అన్నారు. శనివారం ఆలేరు మండల కేంద్రం లోని మార్కెట్ యార్డులో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మార్కెట్‌కు ఇప్పటివరకు ఎంత ధాన్యం వచ్చిందీ, ఎంతవరకు కొనుగోలు జరిగిందీ సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. ధాన్యం విక్రయానికి వచ్చిన రైతు కిష్టయ్యతో కలెక్టర్ మాట్లాడారు. మార్కెట్‌కు ధాన్యం తెచ్చినప్పుడు ఏమైనా ఇబ్బందులు ఎదురయ్యాయా అని ప్రశ్నించారు. అలాగే ధాన్యం తూర్పార పట్టడానికి ఇచ్చిన మిషన్ ఉచితంగానే అందించారా అని కూడా విచారించారు. రైతు కిష్టయ్య మాట్లాడుతూ. ధాన్యం కోసిన వెంటనే మార్కెట్ యార్డుకు తీసుకు వచ్చి ఆరబోసి, ఈరోజు తూర్పారపట్టిన తర్వాత అధికారులు వచ్చి మాయిశ్చర్ పరీక్షించి తూకం వేశారు. లారీ కూడా వచ్చి లోడ్ చేశారు. ఎలాంటి ఇబ్బందులు లేవు అని తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ .రైతులు ఎంతో కష్టపడి పండించిన పంటను మధ్యవర్తులకు తక్కువ ధరకు అమ్మి నష్టపోకూడదు. ప్రభుత్వం రైతులకోసం అన్ని



సౌకర్యాలు కల్పించింది. మద్దతు ధరతో పాటు, ధాన్యం కొనుగోలు చేసిన 24 గంటల్లోనే రైతుల ఖాతాల్లో డబ్బులు జమ అవుతాయి అని తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ వి. ఆంజనేయులు, ఆర్ఐ పూర్ణ చందర్, ఎఫ్ పి ఓ చైర్మన్ వస్పరిస్వామి, మార్కెట్ కమిటీ సిబ్బంది శ్రీనివాస్, ఆంజనేయులు, తదితరులు పాల్గొన్నారు.

## బీసీ రిజర్వేషన్ల అమలు కోసం పోటాపోటీగా నిరసనలు

**మోటకొండూర్, అక్టోబర్ 18, ప్రభాతవార్త:**



మోటకొండూర్ స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్లను రాజ్యాంగ బద్ధంగా అమలు చేసి తీరాల్సిందే అంటూ రాష్ట్ర బీసీ సంఘాలు పిలుపునిచ్చిన సంగతి తెలిసిందే. శనివారం మండల కేంద్రంలో అంబేద్కర్ చౌరస్తాలో, సిపిఐ, సిపిఎం అనుబంధ సంఘాలు, బీ ఆర్ ఎస్, కాంగ్రెస్ పార్టీలు ఒక వైపు బి జే పి దాని అనుంబంద సంఘాలు, టిడిపి మరోవైపు పోటా పోటీ గా పోలీసుల పహార లో నిరసనలు తెలుపుతూ రోడ్ల పై బైటాయించారు అనంతరం వామపక్షాల నాయకులు మాట్లాడారు. మండలంలోని కాటపల్లి, ముత్తిరెడ్డిగూడెం గ్రామాలలో రోడ్డుపై బైటాయించి నిరసన కార్యక్రమాలు తెలిపారు. మండలంలో ఈ బంద్ కు అధికార కాంగ్రెస్‌పార్టీ సహా ప్రతిపక్షాలు సైతం మద్దతు తెలిపాయి. ఈకార్యక్రమం లో వివిధపార్టీల నాయకులు, ప్రజాసంఘాల, నాయకులు తదితరులు బంద్ లో పాల్గొన్నారు.

## స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి జెండా ఎగురవేయాలి



**తుర్కపల్లి,అక్టోబర్18,ప్రభాతవార్త:** స్థానిక సంస్థల ఎన్నికల్లో మండలం లో బిజెపి జెండా ఎగర వెయ్యాలని రాష్ట్ర నాయకుడు సుర్వి శ్రీనివాస్, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు పడాల శ్రీనివాస్లు అన్నారు. శనివారం తుర్కపల్లి మండల కేంద్రంలో భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షుడు మేకల శ్రీనివాస్ ఆధ్వర్యంలో స్థానికసంస్థల ఎన్నికల సన్నాహక సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తుర్కపల్లి మండలంలో 10 ఎంపీటీసీలు, ఒక జెడ్పిటిసి స్థానంలో పోటీ చేస్తుందని, గత బీఆర్ఎస్ ప్రభుత్వ వైఫల్యాలు, కాంగ్రెస్ పార్టీకి అవకాశం ఇస్తే ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం ఆరుగ్యారెంటీ అమలులో పూర్తిగా విఫలమైందని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి కొక్కొండ లక్ష్మీనారాయణ, బానోతు నరేందర్ నాయక్, యాట పెంటయ్య, శత్రు నాయక్, చిన్న చలమయ్య, చాంద్ పాషా, ఆకుల రమేష్, ఆకుల సైదులు, డొంకణ రాజు, దానికేనా శేకర్, జక్కుల వెంకటేశం, జ్ఞానబోయిన సత్యనారాయణ, శంకర్ నాయక్, గొనె కృష్ణ, రమేష్ నాయక్, బొల్లు నరసింహ యాదవ్, ఏడుముల ఆంజనేయులు, బినారం కనకయ్య, రాజు గౌడ్, పాముల రామచంద్రం, గుండెబోయిన మల్లేశం, మోత్కుపల్లి బిక్షపతి, భీమరి కుమార్, వంక్డొత్ సాయి కుమార్, మేకల పాండు, కానుగంటి భాస్కర్, పాముల ప్రవీణ్ , సోమల్ల కరుణాకర్, కోట విజయ్, చిలుకూరి రమేష్, కందుకూరి వేణు , గురవయ్య బర్మా జంగయ్య, ర్యాకల బాలరాజు, గజం అనిల్, కిషోర్, బత్తుల అనిల్, గణేష్, కృష్ణ, పాముల రవి, సాయి, నీలం మధు, రాము, మోహన్ నాయక్ ,పులి భలేష్ నాయక్ ,భూక్యా శ్రీకాంత్ నాయక్, మల్లేశం, శ్రీకాంత నాయక్, నరేందర్ నాయక్ పాల్గొన్నారు.

## చిన్ననాటి మిత్రునికి చేయూత

**ఆలేరు, అక్టోబర్ 18, ప్రభాతవార్త:**



2005-2006 విద్యా సంవత్సరం లో ఆలేరు జడ్ పీ హెచ్‌ఎస్‌లో చదివిన టెన్త్ బ్యాచ్ విద్యార్థులు తమ చిన్ననాటి మిత్రుడు కోతోజు వెంకటేష్ అనారోగ్యం తో ఇబ్బంది పడుతున్న విషయం తెలుసుకొని మానవతా దృక్పథంతో ముందుకొచ్చారు. మిత్రుడి ఇంటికి వెళ్లి అవసరమైన నిత్యావసర సరుకులు అందజేస్తూ తమవంతు సహాయం అందించారు. ఈ కార్యక్రమం లో మంగ అరవింద్, వస్పరి సంపత్ కుమార్, ఎలుగల నరేష్, జూకంటి కృష్ణ, కుందెన చైతన్య, డొంకెన కిశోర్ తదితరులు పాల్గొన్నారు.

## తుర్కపల్లి మండలంలో బంద్ విజయవంతం



**తుర్కపల్లి,అక్టోబర్18, ప్రభాతవార్త:** తుర్కపల్లి మండల కేంద్రంతో పాటు అన్ని గ్రామాల్లో శనివారం బంద్ ను విజయవంతంగా నిర్వహించారు. మండల కేంద్రంలోని ప్రధాన చౌరస్తాలో స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42శాతం రిజర్వేషన్లు కల్పించాలని కోరుతూ రాష్ట్ర బీసీసంఘాల పిలుపు మేరకు రాస్తారోకో కార్యక్రమాన్ని నిర్వహించారు. కాంగ్రెస్ ,బిజెపి, బీఆర్ఎస్, సిపిఐ, సిపిఎం, బీసీ సంఘాలు, బీసీ అనుబంధ సంఘాలు వేరువేరుగా పోటాపోటీగా నిరసనలు తెలుపుతూ రోడ్డుపై బైఠాయించి జై బీసీ అంటూ నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్, బిజెపి, బీఆర్ఎస్, సిపిఐ, సిపిఎం, బీసీ సంఘాల నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## డిసిసి అధ్యక్షుని కై ముఖాముఖి అభిప్రాయ సేకరణ

**యాదగిరిగుట్ట, అక్టోబర్ 18, ప్రభాతవార్త :**



యాదగిరిగుట్ట పట్టణం లో మున్నూరుకాపు సంఘం సమావేశంలో శనివారం డిసిసి అధ్యక్షుని కోసం అభిప్రాయ సేకరణ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఒడిశా రాష్ట్ర మాజీమంత్రి ఏఐసీసీ పర్యవేక్షకులు శరత్ రౌత్ ,ప్రభుత్వవిప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య, డీసీసీ అధ్యక్షుడు ఆండెం సంజీవరెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలేరు నియోజక వర్గంలోని ప్రతిమండల నాయకుల తో పర్యవేక్షకులు శరత్‌రౌత్ అభిప్రాయం సేకరణచేశారు. ఈ అభిప్రాయం మేరకు డీసీసీ అధ్యక్షుడి ఎంపిక చేయనున్నారు. ఈ కార్యక్రమంలో యాదగిరిగుట్ట కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.




## వైశ్య కార్పొరేషన్ జిల్లా ఇన్చార్జి బజ్జూరి రవికి పలువురి అభినందన

**ఆలేరు, అక్టోబర్ 18, ప్రభాతవార్త:**



తెలంగాణ రాష్ట్ర వైశ్య కార్పొరేషన్ యాదాద్రి భువనగిరి జిల్లా చైర్మన్ ఆలేరు నియోజకవర్గ కేంద్రానికి చెందిన బజ్జూరి రవిని పలువురు సత్కరించి అభినందించారు. శనివారం ఆర్యవైశ్య సంఘ ఆలేరు నాయకులు గంప కృష్ణమూర్తి, పసుపు నూరి వీరేశం, పడిగల రాజేశ్వర్, మురారిశెట్టి వెంకటేష్, సముద్రాల కుమార్, కొల్లూరి సంతోష్ కుమార్, ఐత వెంకటేష్, సరాపు సంతోష్, మంచన మల్లేష్, ఐడియా శ్రీను, భాస్కర్ తదితరులు శాలువా పూలమాలతో సత్కరించారు. అభినందించారు. 1984 85 ఎస్ఎస్సి బ్యాచ్ విద్యార్థులు టి. శ్రీనివాస్, టి. రాజేశ్వర్, పి. శ్రీనివాస్ ఎండి ఖలీల్ సిహెచ్ భూషణం, వి. కృష్ణమాచారి, పడాల రాంబాబు తదితరులు బజ్జూరి రవిని ప్రత్యేకంగా అభినందించి సత్కరించారు. తన తోటి స్నేహితుడు ఉన్నత పదవి లభించడం పట్ల గర్వంగా ఉందన్నారు. ఆలేరు వ్యక్తికి అరుదైన గౌరవందక్కడం చేవలు గుర్తించడం పట్ల కార్పొరేషన్ చైర్మన్ కల్వ సుజాతకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు చెప్పారు.

## శ్రీ స్వామివారి సేవలో ప్రముఖ బ్యాడ్మింటన్ ఛాంపియన్ పివి సింధు

కుటుంబ సభ్యులతో మొక్కు కళ్యాణోత్సవం

**యాదగిరిగుట్ట, అక్టోబర్18, ప్రభాతవార్త:**



యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారిని ప్రముఖ బ్యాడ్మింటన్ ఛాంపియన్ పీవీ సింధు కుటుంబ సభ్యులతో శనివారం దర్శించుకున్నారు. సాంప్రదాయ దుస్తులతో మొదటగా శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి కళ్యాణోత్సవంలో పాల్గొని మొక్కలు చెల్లించుకున్నారు. అనంతరం ప్రధాన ఆలయం లో స్వయంభుల దర్శనం చేసుకొని అష్టోత్తర పూజలు జరిపారు. ఈ సందర్భంగా ఆలయ అధికారులు అర్చకులు సాంప్రదాయంగా స్వాగతం పలికారు. క్షేత్రపాలక ఆంజనేయస్వామి వారిని ధ్వజస్తంభ దర్శనం చేసుకున్నారు. అర్చకులు వేద ఆశీర్వచనం మంటపంలో వేద ఆశీర్వచనం చేసి ప్రసాదం అందజేశారు.

## పెద్దవూరలో బంద్ విజయవంతం

**పెద్దవూర, అక్టోబర్ 18, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర బీసీ బందులో భాగంగా. శనివారం పెద్దవూర లోని దుకాణాలను మూసివేశారు. అనంతరం పలు పార్టీలకు చెందిన బీసీ నాయకులు ధర్నా కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పెద్దవూర మాజీసర్పంచ్ నడ్డి లింగయ్య యాదవ్, టిఆర్ఎస్ జిల్లా అధికార ప్రతినిధి పొదిల శ్రీనివాస్, ఎస్టీ సెల్ అధ్యక్షులు రవి నాయక్‌లు మాట్లాడారు. ఈకార్యక్రమంలో చలకుర్తి మాజీ సర్పంచ్ బాలయ్య యాదవ్, పులిచెర్ల మాజీసర్పంచ్ వీరబోయిన వెంకటయ్య యాదవ్, వెల్మగూడ సర్పంచ్ శ్రీనివాస్‌యాదవ్, కృష్ణ యాదవ్. పెద్దవూర గ్రామ శాఖ అధ్యక్షులు శ్రీనివాసచారి, తరి వెంకటయ్య. ఎం యాదగిరి, ఎర్ర చంద్రయ్య, నక్క ముత్యాలు, సత్యనారాయణ, నరేష్ రాములు నాయక్, నాయక్, లింగంపల్లి సైదులు, వెంకటయ్య భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# తుంగతుర్తి లోప్రశాంతంగా బీసీ బందు విజయవంతం

*తుంగతుర్తి . అక్టోబర్ 18. ప్రభాతవార్తాష్ఠంలో*

బీసీ జేఏసీ పిలుపుమేరకు బీసీ బందు కార్యక్రమాన్ని శనివారం నియోజకవర్గ కేంద్రంలో ప్రశాంతంగా నిర్వహించారు. మొదటగా ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా పార్టీలు కళాశాలను పాఠశాలలను బ్యాంకులను వ్యాపార సంస్థలను బందు చేయించారు .కాంగ్రెస్ ,సిపిఎం , సిపిఐ ,న్యూ డెమోక్రసీపార్టీల నాయకులు మాట్లాడుతూ ఒకవైపు బీసీ బిల్ ని అడ్డుకుంటూ మరోవైపు బీసీ బందులో బిజెపి పార్టీ పాల్గొనడం ఏమిటి అని అన్నారు. ఎన్నికలలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను కల్పించాలని డిమాండ్ తో బీసీ జేఏసీ తలపెట్టిన రాష్ట్ర బందుకుమద్దతుగా బందు నిర్వహించామని అన్నారు.బిజెపి మండల పార్టీ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించి మండల కేంద్రంలోని వివిధ షాపులను పాఠశాలలను బందు చేయించారు అనంతరం మెయిన్ రోడ్డుపై రాష్ట్ర ఈ కార్యక్రమంలో బిజెపి



మండల అధ్యక్షుడు నారాయణదాసు నాగరాజు కత్తుల నరేష్ ఉప్పుల లింగయ్య పులిపంపుల సైదులు నరేందర్ వెంకన్న యాదగిరి రఫిక్ సాగర్ శ్రీహరి నవీన్ నరేందర్ సన్ గ్రూప్ వెంకన్న సాయి కృష్ణ సుధాకర్ వేణు మధు మహేష్ నగేష్ సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# బ్యాగుల పంపిణీ హర్షనీయం

*మద్దిరాల /అక్టోబర్ 18:ప్రభాత వార్త*

:మండల పరిధిలోని ముకుందాపురం గ్రామంలోని మూడు ప్రభుత్వ పాఠశాలలో చదువుచున్న వంద మంది విద్యార్థులకు పూర్వ విద్యార్థులు మహ్మద్ జియా, జనగాం యశ్వంత్, ఆకుల రామకృష్ణ లు బ్యాగులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు పాల్వాయి నాగయ్య మాట్లాడుతూ దాతల దాతృత్వం హర్షనీయం అన్నారు. నెల రోజుల కిందటే సుమారు ముప్పై వేల విలువ గల బూట్లు పంపిణీ చేసి, మళ్ళీ ముప్పై వేల విలువ గల బ్యాగులు ఈరోజు పిల్లలకు అందజేయడం చాలా గొప్ప విషయం అన్నారు. దాతలు మాట్లాడుతూ ఇంకా విద్యార్థులకు గల అవసరాలు తీర్చడానికి మేము సిద్ధంగా ఉన్నాము అన్నారు. విద్యార్థులు ప్రతిరోజు ఉపాధ్యాయులు చెప్పే పాఠాలు శ్రద్ధగా విని మనఊరుకు, తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు మంచిపేరు తీసుకు రావాలని కోరారు. ఈ



కార్యక్రమం లో డిటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి రేపాక లింగయ్య, ఉపాధ్యాయులు ఎస్ నాగేష్, బి వెంకటేశ్వర్లు, రోచిష్ణుకుమార్, వి కృష్ణయ్య, కె మధు, ఎం డి అలీముద్దీన్, సర్వీస్ పర్సన్ వీరేష్,యూత్ అసోసియేషన్ మీసాల మోహన్, మోడెమ్ శివశంకర్, ఎన్ ఉమేష్, పి దిలీప్, ఎం శ్రవణ్, ఎం. ప్రశాంత్, ఎం. చందు, ఎం. చరణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు ఇబ్బందులు లేకుండా ధాన్యం కొనుగోలు కేంద్రాలు

*మోతె, అక్టోబర్ 18 ప్రభాతవార్త..*

రైతులు పండించిన ధాన్యాన్ని ప్రభుత్వం స్వయంగా కొనుగోలు చేస్తుందని సిరికొండ సొసైటీ చైర్మన్ కొండపల్లి వెంకటరెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కీసర సంతోష్ రెడ్డి తెలిపారు. శనివారం మండల పరిధిలోని సిరికొండ, నామవరం, రాఘవపురం ఎక్స్ రోడ్డులో పిఏసిఎస్సి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, రైతులు నేరుగా ప్రభుత్వ కేంద్రాలకు ధాన్యం తీసుకురావాలని సూచించారు. ప్రభుత్వం ఏ గ్రేడ్ ధాన్యానికి రూ.2,389, బి గ్రేడ్ ధాన్యానికి రూ.2,369 మద్దతు ధర చెల్లిస్తున్నట్లు



తెలిపారు. రైతులు నాణ్యమైన ధాన్యం తెచ్చి మద్దతు ధర పొందాలని వారు కోరారు.ఈ కార్యక్రమం లో కిసాన్ సెల్ రాష్ట్ర కోఆర్డినేటర్ ముదిరెడ్డి మధుసూదన్ రెడ్డి, సతీష్ బాబు, కృష్ణారెడ్డి,ఏఈఓ ప్రియాంక, సీఈవో బాణాల అనంతరెడ్డి, సిబ్బంది సతీష్, మధు, శీను, సోమిరెడ్డి, లింగయ్య, జానయ్య, కార్యకర్తలు, రైతులు పాల్గొన్నారు.

# జ్యోతిరావు పూలే విగ్రహ ఆవిష్కరణ

*తిరుమలగిరి అక్టోబరు ప్రభాతవార్త*

తిరుమలగిరి ఎక్స్ రోడ్లో చౌరస్తా లో మహనీయులు మహాత్మా జ్యోతి రావు పూలే విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్న అఖిల పక్ష నాయకులు బీసీ కుల సంఘాల నాయకుల ఆధ్వర్యంలో చేశారు ఇక్కడ ఉన్న విగ్రహం ప్రమాదవశాత్తు కూలిపోవడంతో మళ్లీ శనివారం నాడు మహనీయుడు విగ్రహాన్ని ప్రారంభించుకున్నారు. సామాజిక తెలంగాణ మహాసభ రాష్ట్ర కన్వీనర్ కొత్తగట్టు మల్లయ్య ఆధ్వర్యంలో ఈ విగ్రహాన్ని ఆవిష్కరించడం చేశారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ డిసిసి అధ్యక్షులు చెవిటి వెంకన్న యాదవ్ మాజీ ఎంపీపీ కొమ్మినేని సతీష్ కుమార్ బీజేపీ అధికార ప్రతి బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు తన్నీరు రాం ప్రభు



ఎం ఎస్ పి ఉమ్మడి నల్లగొండ జిల్లా కన్వీనర్ కందుకూరి సోమయ్య కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పై నరేష్ కందుకూరు లక్ష్మయ్య కందుకూరి ప్రవీణ్ గిలకత్తుల రాము గౌడ్ కందుకూరి శ్రీనివాస్ ప్రజా సంఘాలు తదితరులు పాల్గొన్నారు.

# బీసీ బంద్ విజయవంతం

*..నూతనకల్.. అక్టోబర్ 18 ప్రభాతవార్త..*

స్థానిక సంస్థలలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అమలు చేయాలని కోరుతూ బిసి సంఘాల ఆధ్వర్యంలో శనివారం తలపెట్టిన బంద్ మండలంలో విజయవంతం అయ్యింది.బీసీ సంఘాలు తలపెట్టిన బందుకు కాంగ్రెస్ పార్టీ,బిఆర్ఎస్, సిపిఐ(ఎం),సిపిఐ(ఎంఎల్) మద్దతు తెలిపి రాస్తారోకో చేపట్టారు.వ్యాపార,వాణిజ్య, విద్యా సంస్థలు స్వచ్ఛందంగా బందు పాటించి మద్దతు తెలిపాయి.42 శాతం బీసీ రిజర్వేషన్లు సాధించేవరకు పోరాటాలు కొనసాగిస్తామని బీసీ సంఘం జేఏసీ నాయకులు తెలిపారు.ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్ పర్సన్ నాగం జయసుధ సుధాకర్ రెడ్డి,మున్న మల్లయ్య యాదవ్,కందాల శంకర్ రెడ్డి,దరిపెల్లి వీరన్న,బంటు బద్రి, బత్తుల జనార్దన్ గౌడ్,బత్తుల సాయిలు గౌడ్,గంటా నాగయ్య, బండపల్లి సాగర్ గౌడ్,బొడ్డుపల్లి అంజయ్య,తోణుకునూరి సైదులు గౌడ్,గాడుదుల లింగరాజు యాదవ్,మొగుళ్ళ వెంకన్న గౌడ్, నకరికంటి వెంకన్న,మహేశ్వరం మల్లికార్జున్,రేసు వెంకటేశ్వర్లు, కణకటి మహేష్,దేశోజు మధు, నెల్లుట్ల మహేష్,లింగాల రామచంద్రయ్య,చిర్ర శ్రీనాథ్ గౌడ్, నారగాని యాకస్వామి,రాజేష్, అశోక్,అనంతుల నాగలింగం, దంతాల వెంకటయ్య,ముత్యం ప్రసాద్,అఖిలపక్షం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# బీసీ రిజర్వేషన్లపై బీజేపీ దొంగ వైఖరిని ఖండించాలి

*మోతె, అక్టోబర్ 18 ప్రభాతవార్త.*

.బీసీలకు 42 రిజర్వేషన్ అమలు చేయడంలో బీజేపీ చూపుతున్న దొంగ వైఖరిని ఖండించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మట్టిపల్లి సైదులు, కాంగ్రెస్ నాయకుడు బొడ్డు సాలయ్య డిమాండ్ చేశారు. శని వారం మోతే మండల కేంద్రంలో బీసీ జేఏసీ పిలుపు మేరకు బంద్, రాస్తారోకో కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బీసీ రిజర్వేషన్ బిల్లును 9వ షెడ్యూల్లో చేర్చి పార్లమెంట్లో చట్టం చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.బీజేపీ రాష్ట్రంలో మద్దతు పలుకుతూ, కేంద్రంలో మాత్రం అడ్డుకోవడం అవకాశవాద రాజకీయాల నిదర్శనమని విమర్శించారు. రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీలో ఆమోదించిన బిల్లును గవర్నర్, రాష్ట్రపతి ఆమోదించకపోవడం దురదృష్టకరమని అన్నారు.బీసీలకు న్యాయం జరిగే వరకు పోరాటం కొనసాగుతుందని, అన్ని పార్టీలు ఐక్యంగా ఉద్యమించాల్సిన అవసరం ఉందని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ములుకూరి గోపాల్ రెడ్డి, అయిత బోయిన వెంకన్న, బొల్లం నారాయణ, బొడ్డు నరసయ్య,కనకయ్య, కిన్నెర పోతయ్య , మల్లయ్య, దోసపాటీ శ్రీను, షేక్ జాహీనాభి,తదితరులు పాల్గొన్నారు.

సూర్యాపేట



వార్త

# అఖిలపక్షం ఆధ్వర్యంలో బీసీ బంద్ విజయవంతం

*నాగారం అక్టోబర్ 18 ప్రభాత వార్త.*

బీసీ రిజర్వేషన్లు 42 శాతం సాధనకై అఖిలపక్షం ఆధ్వర్యంలో శనివారం మండల కేంద్రంలోని సూర్యాపేట జనగాం రహదారిపై ధర్నా నిర్వహించారు ఈ సందర్భంగా పలువురు అఖిలపక్షం నాయకులు మాట్లాడుతూ బీసీ రిజర్వేషన్ల బిల్లు అసెంబ్లీలో తీర్మానం చేసి గవర్నర్ వద్దకు పంపిన ఆమోదం తెలపకపోవడం తో బీసీలను అనగా తొక్కాలని కుట్ర కేంద్ర ప్రభుత్వం చేస్తుందని పేర్కొన్నారు వెంటనే కేంద్ర ప్రభుత్వం బీసీ బిల్లును ఆమోదించాలని డిమాండ్ చేశారు లేనిపక్షంలో భారీ ఎత్తున ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో అఖిలపక్షం నాయకులు ఆకుల బుచ్చిబాబు గౌడ్ తోడుసు లింగయ్య యాదవ్ కల్లెట్లపల్లి ఉప్పలయ్య గుండ గాని అంబయ్య పానుగంటి నరసింహారెడ్డి పంది శ్రీనివాసు పసుపులేటి వెంకటరెడ్డి వెలమ కంటి సోమన్న చిల్లర చంద్రమోళి ఈదుల కిరణ్ నాతి వీరమల్లు ఎస్కే వలి దేవరకొండ యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

# మూడు రోజులు మార్కెట్ కి సెలవు

*తిరుమలగిరి అక్టోబర్ 18 ప్రభాతవార్త*

సమస్త రైతు సోదరులకు వ్యాపారస్తులకు గుమస్తాలకు దడువాయిలకు మరియు కార్మికులకు తెలియజేయు విషయం తేదీ19అనగా ఆదివారం వారంతపు సెలవు .తేదీ20 అనగా సోమవారం రోజున దీపావళి పండుగ సందర్భంగా సెలవు. తేదీ21అనగా మంగళవారం రోజున అమావాస్య సెలవు. వరుసగా ఈ మూడు రోజులు మార్కెట్ యార్డుకు సెలవులు కావున ఇట్టి విషయాన్ని రైతులు గమనించగలరని మార్కెట్ కార్యదర్శి సురేష్ ఒక ప్రకటనలో తెలిపారు కావున మార్కెట్ యార్డ్ గేటు తీయబడదు. తిరిగీ పున ప్రారంభం బుధవారం 22రోజు ఉదయం 5.00 గంటలకు మాత్రమే గేట్లు తియ్యబడును కావున ఇట్టి సెలవు రోజులలో రైతు సోదరులు మార్కెట్ యార్డుకు ఎలాంటి సరుకులు తీసుకురాకుండా చూసుకునే బాధ్యత ప్రతి కమిషన్ దారుని పైన ఉన్నది. ఒకవేళ సరుకులు తెచ్చినచో అట్టి రైతుకు మరియు సరుకులకు ఆ యొక్క కమిషన్ దారుడే బాధ్యత వహించవలసి ఉంటుంది కావున గమనించగలరు.

# లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో విద్యార్థులకు టై బెల్టులు పంపిణీ.

*తిరుమలగిరి అక్టోబర్ 18 ప్రభాతవార్త*

లయన్స్ క్లబ్ తిరుమలగిరి ఆధ్వర్యంలో నాగారం మండలం మామిడి



పల్లి గ్రామ ప్రాథమిక పాఠశాల లో లయన్ బొడ్డు సుంధర్ ఆర్థిక సహాయం తో విద్యార్థుల కు టై, బెల్టులు గ్రామీణ వైద్యుడు మురళి మామిడి పెల్లి సహాయంతో ఐడెంటి(। డీ)కార్డ్స్ పంపిణీ చేశారు ఈ కార్యక్రమం లో లయన్ క్లబ్ అధ్యక్షులు లయన్ డా. మురళీధర్, సెక్రటరీ లయన్ డా రమేష్ నాయక్, క్లబ్ ట్రెజరర్ లయన్ బి సుంధర్,లయన్ సభ్యులు జలగం రామచంద్రన్ గౌడ్,లయన్ కృష్ణమాచారి, లయన్ గిరి గౌడ్, లయన్ నాగచారి,లయన్ మురళీ,పాఠశాల ప్రధానోపాధ్యాయులు, టీచర్స్ తదితరులు పాల్గొన్నారు.

# బీసీ బందు విజయవంతం

*సంస్థాన్ నారాయణపురం అక్టోబర్ 18 ప్రభాతవార్త:*

హైకోర్టు స్టే నిరసిస్తూ బీసీ సంఘాల జేఏసీ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు శనివారం సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో అన్ని బీసీ సంఘాలు కుల సంఘాలు అన్ని రాజకీయ పార్టీల నాయకులు పాల్గొని దుకాణాలను వ్యాపార సంస్థలను విద్యాసంస్థలను బందు చేసి స్థానిక చౌరస్తాలో రాస్తారోకో నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వము స్థానిక సంస్థలలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించిన తర్వాతనే స్థానిక ఎన్నికలు నిర్వహించాలని కోరారు గవర్నర్ దగ్గర కేంద్ర ప్రభుత్వం దగ్గర బీసీ రిజర్వేషన్లపై పెండింగ్ లో ఉన్న 9వ షెడ్యూల్ కింద తక్షణమే జి ఓ ఇవ్వాలని డిమాండ్ చేశారు. అనంతరం అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి గణం నరసింహా కురుమ, మునుగోడు నియోజకవర్గం అధ్యక్షులు వీరమల్ల కార్తీక్ గౌడ్, బీసీ సంక్షేమ సంఘం మండల అధ్యక్షులు బొల్లెపల్లి లక్ష్మణ్ గౌడ్, కొప్పు రామకృష్ణ, మండల కార్యదర్శి ఉప్పరగోని రాజు అఖిలపక్ష నాయకులు ఉప్పల లింగస్వామి



అక్బర్ అలీ ఏపూరి సతీష్ వీరమల్ల వెంకటేష్ గౌడ్, బచ్చనబోని గాలయ్య యాదవ్, సిలివేరు అంజయ్య, దుబ్బాక భాస్కర్, వీరమల్ల యాదయ్య, పందుల యాదగిరి, దొంతగోని పెద్దులు, గుంటోజ్ శ్రీనివాస చారి, వంగరి రఘు, బచ్చనబోయిన దేవేందర్ యాదవ్, సూర పెల్లి శివాజీ రత్తుపల్లి యాదయ్య , దూసరి వెంకటేష్ గౌడ్, బైకని నరేందర్, యాదవ్, సురపెల్లి వెంకటేష్, ఎలిజాల శ్రీను, సికిలమెట్ల వెంకటేష్, పందుల రాజు,బొమ్మగోని చంద్రయ్య, అంతటి స్వామి గౌడ్ రేవనపల్లి గోపాల్,బద్ధుల యాదగిరి తదితరులు ఉన్నారు.

# వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

*చౌటుప్పల్, అక్టోబర్ 18 ప్రభాతవా*

రైతులు పండించిన ధాన్యమును ప్రభుత్వం ఏర్పాటు చేసిన దాన్యం కొనుగోలు కేంద్రాల్లో విక్రయించి ప్రభుత్వం అందిస్తున్న మద్దతు ధరను పొందాలని మార్కెట్ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య, సింగిల్ విండో చైర్మన్ చింతల దామోదర్ రెడ్డి లు కోరారు. చౌటుప్పల్ సింగిల్ విండోఆధ్వర్యంలో తాళ్ల సింగారం, మందల్లో గూడెం, ఎస్ లింగోటం , నేలపట్ల గ్రామాల్లో ఏర్పాటు చేసిన వరి ధాన్యాల కేంద్రాలను వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులు తమ ధాన్యాన్ని శుభ్రపరచుకొని రాళ్లు మట్టి పెడలు లేకుండా చూసుకోవాలని తెలియజేశారు. తేమశాతం 17 లోపు వచ్చేటట్టు తమ ధాన్యాన్ని ఎండబెట్టుకోవాలని సూచించారు ఏ గ్రేడ్ ధాన్యానికి 2389 రూ బి గ్రేడ్ ధాన్యానికి రూ 2369 మద్దతు ధర ప్రభుత్వము చెల్లించుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎం ఏ ఓ



ముత్యాల నాగరాజు, అసిస్టెంట్ రిజిస్టర్ కే సురేష్, వైస్ చైర్మన్ ఆకుల ఇంద్రసేనారెడ్డి, సంఘ డైరెక్టర్లు బోరం నర్సిరెడ్డి, దుర్గ కృష్ణ, చెన్నగొని అంజయ్య గౌడ్, పబ్బతి వెంకటయ్య, దొడ్డి శ్రీశైలం, ఏఎంసీ డైరెక్టర్లు సంజీవరెడ్డి, ఢిల్లీ చంద్రకళ, మాజీ జెడ్పీటిసి పెద్దింటి బుచ్చిరెడ్డి, మాజీ ఎంపీటీసీ బూరుగు కృష్ణారెడ్డి, సిహెచ్ వెంకటేశం, గిర్కాటి నిరంజన్ గౌడ్, బొమ్మిరెడ్డి వెంకటరెడ్డి, ఢిల్లీ మాధవరెడ్డి, ఎస్. రామ్ రెడ్డి, పి మల్లేశం, బి ఆనంద్ గౌడ్, లింగస్వామి, సీఈవో ఎరుకల రమేష్ తో పాటు కొనుగోలు సిబ్బంది పాల్గొన్నారు.

# బీసీ బంద్ ప్రశాంతం, అఖిలపక్షం నాయకుల ప్రదర్శన, రాస్తారోకో లు

*చౌటుప్పల్, అక్టోబర్ 18 ప్రభాతవా*

తెలంగాణ రాష్ట్రంలో బీసీలకు స్థానిక సంస్థల ఎన్నికలలో 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ రాష్ట్ర బీసీ జాయింట్ యాక్షన్ కమిటీ ఇచ్చిన పిలుపు మేరకు శనివారం చౌటుప్పల్ లో బందు ప్రశాంతంగా జరిగింది. పట్టణంలో బీసీ యాక్షన్ కమిటీ ప్రతినిధులతో పాటు కాంగ్రెస్, బిజెపి, బీఆర్ఎస్, సిపిఎం, సిపిఐ, టిడిపి తదితర పార్టీల నాయకులు, కార్యకర్తలు, ఎమ్మార్పీఎస్ నాయకులు స్థానిక అంబేద్కర్ తదితర మహనీయుల విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం వలిగొండ రోడ్డు నుండి నుండి బస్టాండ్ వరకు ర్యాలీగా వచ్చి జాతీయ రహదారిపై రాస్తారోకో నిర్వహించారు. బీసీ సమాజానికి రాజ్యాంగబద్ధమైన హక్కులు, రాజకీయ ప్రాతినిధ్యం 42 శాతం రిజర్వేషన్ల అమలుకు బీసీ జేఏసీ పోరాటం కొనసాగుతుందని నాయకులు స్పష్టం చేశారు. అన్ని పార్టీల అఖిలపక్షం నాయకులు, ఎమ్మార్పీఎస్ నాయకులతో పాటు బీసీ యువజన సంఘం అధ్యక్షులు వీరమళ్ళ కార్తీక్ గౌడ్, బీసీ జాక్ నాయకులు చిలకల శ్రీనివాస్ యాదవ్, బీసీ విద్యార్థి సంఘం మునుగోడు నియోజకవర్గ అధ్యక్షులు బండిగారి శ్రీధర్ గౌడ్,బీసీ సంక్షేమ సంఘం మండల అధ్యక్షుడు ఆదిములం శంకర్ తదితరుల ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ మరియు వివిధ రాజకీయ పార్టీ నాయకులు, కుల సంఘాల ప్రతినిధులు, విద్యార్థి మరియు మహిళా సంఘాల కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని బంద్ ను విజయవంతం చేశారు.

# ఫైర్ శాఖ మామూళ్ల జులుం ....?

*హుజూర్నగర్ (గరిడేపల్లి), అక్టోబర్ 18, ప్రభాతవార్త :*

హుజూర్నగర్ నియోజకవర్గంలో మామూళ్ల వసూళ్లో అవకాశం వస్తే చాలు మేమేమీ తక్కువ కాదు అన్న చందంగా ఫైర్(అగ్నిమాపక శాఖ) అధికారులు, సిబ్బంది మామూలు వసూళ్లకు సిద్ధపడటం చర్చనీయాంశమైంది..మండల కేంద్రాలలో చిన్న చిన్న గ్రామాల్లో కొద్దిపాటి పెట్టుబడి పెట్టి పండగ సందర్భంగా బాణాసంచా అమ్ముకునే వారిపై ఫైర్ సిబ్బంది తమ ప్రతాపం చూపిస్తున్నట్లు ఆరోపణలు వెల్లు వెత్తుతున్నాయి. సిబ్బంది ఫైర్ స్టేషన్ అధికారికి సంబంధించిన వాహనంలో వచ్చి మండల కేంద్రాలలో గ్రామాలలో బాణాసంచా అమ్ముతున్న వారిని గుర్తించి వారి వద్ద నుంచి మామూలు ఇస్తేనే అమ్ముకొని ఇస్తాం లేకపోతే లేదు అంటూ హుకుం జారీ చేస్తున్నట్లు ఆరోపణలు వినపడుతున్నాయి. నియోజకవర్గంలోని పలు మండల కేంద్రాలలో ఎలాంటి అనుమతులు లేకుండానే బాణాసంచా దుకాణాలు పెద్ద ఎత్తున వెలుస్తున్నాయి. లక్షల రూపాయలు వెచ్చించి బాణాసంచా తీసుకొచ్చి జనావాసాల మధ్యనే అమ్మకాలు కొనసాగిస్తుండటం ఫైర్ సిబ్బందికి అవకాశంగా మారింది. అనుమతులు లేకుండా బాణాసంచ దుకాణాలను పెట్టే వారిపై కేసులు పెట్టాల్సింది పోయి ఎంచక్కా మామూలు వసూలు చేసుకుని అనధికారికంగా దుకాణాలు పెట్టుకునేందుకు అవకాశం కల్పిస్తుండటం విడ్డూరంగా ఉంది. అనుమతులు ఉంటే ఒక రేటు, అనుమతులు లేకుంటే ఒక రేటు కేటాయించి మరి మామూలు దందా కొనసాగిస్తున్నట్లు బాధితులు విమర్శిస్తున్నారు. బాణాసంచా దుకాణాల ద్వారా ఎలాంటి ప్రమాదాలు చోటు చేసుకోకుండా జనావాసాలకు దూరంగా నిబంధనలకు అనుగుణంగా అనుమతులు పొంది ఏర్పాటు చేసుకోవాల్సింది ఉండగా ఎక్కడపడితే అక్కడ ఎవరికి వారే ఇస్తానుసారంగా బాణాసంచా దుకాణాలను పెట్టి అమ్మకాలు సాగిస్తున్నారు. ఫైర్ అధికారులు అనుమతులు లేని వారిపై చర్యలు తీసుకోవాల్సి ఉండగా, సదరు అధికారి అనుమతులు లేని దుకాణం వద్దకు వచ్చి బాణాసంచి జప్తు చేస్తామని కేసు పెడతామని చెప్పి వెళ్ళిపోతాడు, ఆ అధికారి వెళ్ళిపోగానే అదే శాఖకు సంబంధించిన సిబ్బంది వచ్చి మామూలు వసూలు చేసి చూసి చూడనట్టుగా వెళ్ళిపోతున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. అనుమతులు ఎలా పొందాలంటే.... :బాణాసంచా దుకాణాలను నెలకొల్పే వారు సంబంధిత జిల్లా కలెక్టర్ కార్యాలయంలో కేటాయించిన శిక్షణలో దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుంది.. కలెక్టర్ కార్యాలయం నుంచి వచ్చిన దరఖాస్తుల ఆధారంగా సంబంధిత లోకేషన్ ను మండల కేంద్రాలు అయితే తహసిల్దార్, ఎస్సై లోకేషన్లు పరిశీలించి అనంతరం ఎలాంటి ఇబ్బంది లేదంటూ ఎన్ఓసీలు పోలీస్ శాఖ నుంచి జిల్లా ఎస్పీ కార్యాలయానికి, రెవెన్యూ శాఖ నుంచి కలెక్టర్ కార్యాలయానికి పంపించడం జరుగుతుంది. వాటిని ఆధారంగా చేసుకుని ఫైర్ శాఖ సంబంధిత దరఖాస్తుదారునికి బాణాసంచా దుకాణం పెట్టుకునేందుకు అనుమతి ఇస్తారు. ప్రతి దరఖాస్తుదారుడు 500 రూపాయల చలానా చెల్లించి పెట్టుకోవాల్సి ఉంటుంది.ఇష్టానుసారం బాణాసంచా విక్రయాలు : మున్సిపాలిటీల పరిధిలో అనుమతులతో బాణాసంచా దుకాణాలను జనావాస లకు దూరంగా అమ్మకాలు కొనసాగిస్తున్నారు. వీరిలో కొంతమంది ఎలాంటి అనుమతులు లేకుండానే సంబంధిత శాఖ అధికారులకు మామూళ్లు సమర్పించి దుకాణాలు పెట్టుకుని వ్యాపారాలు చేస్తున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. కొన్ని మండల కేంద్రాల్లో ఎలాంటి అనుమతులు లేకుండా పెద్ద ఎత్తున బాణాసంచా దుకాణాలను పెట్టి అమ్మకాలు సాగిస్తున్నారు. ఎలాంటి ప్రమాదం జరగనంతవరకు పరవాలేదు. ఏదైనా ప్రమాదం జరిగితే పరిస్థితి ఏమిటి...? దానికి ఎవరు బాధ్యత వహించాలి...? అని ప్రజలు ప్రశ్నిస్తున్నారు.దీనికి తోడు హోల్ సేల్ షాప్ లో, అనుమతులు లేకుండా పెట్టిన బాణసంచా దుకాణాలలో ధరలన్నీ సామాన్యుడికి అందులో అందుబాటులో లేకుండా ఉన్నాయి. ఇస్తాను సార్ ధరలు విపరీతంగా పెంచి బాణాసంచను విక్రయిస్తుండడాన్ని స్థానికులు ఆగ్ర వ్యక్తం చేస్తున్నారు. ఫైర్ శాఖ అధికారులు ఇప్పటికైనా స్పందించి అనుమతులు లేకుండా జనావాసాల మధ్య అమ్మకాలు కొనసాగిస్తున్న దుకాణాలపై చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. ఈ విషయంపై వివరణ కోసం హుజూర్నగర్ అగ్నిమాపక శాఖ అధికారులను ప్రయత్నించగా స్పందించలేదు.

## చౌటుప్పల్ వార్త



# నిండుకుండల మారిన లక్కారం చెరువు

*చౌటుప్పల్, అక్టోబర్ 18 ప్రభాతవా*



చౌటుప్పల్ మున్సిపాలిటీ పరిధిలోని లక్కారం చెరువు ఇటీవల కురిసిన వర్షాలకు భారీగా వర్ధని చేయడంతో నిండుకుండలా మారింది. చెరువుకు ఉన్న చిన్న అలుగు ద్వారా అలుగు బారుతుంది ఈ విషయం తెలుసుకున్న మున్సిపల్ కమిషనర్ గుత్తా వెంకటరామిరెడ్డి, మార్కెట్ వైఎస్ చైర్మన్ ఆకుల ఇంద్రసేనారెడ్డి, ఇరిగేషన్ శాఖ డి ఈ రాజవర్ధన్ రెడ్డిలు శనివారం చెరువును సందర్శించి పరిశీలించారు. చెరువు కట్ట పగుళ్ల పరిశీలించారు, కట్టకు ఎలాంటి ప్రమాదం లేకుండా తక్షణమే మరమ్మత్తు పనులు చేపట్టాలని నిర్ణయించారు, ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ కౌన్సిల్ కొయ్యడ సైదులు గౌడ్, ముదిరాజు సంఘం అధ్యక్షుడు పాశం శ్రీనివాస్, పాశం కృష్ణ , పాశం అంజయ్య, పాశం వెంకటేష్, దొమ్మటి దయాకర్ రెడ్డి, కానుగు పాండు, ఎర్ర శ్రవణ్ తదితరులు పాల్గొన్నారు.

# న్యాయ శిబిరం ను వినియోగించుకోవాలి

**జూనియర్ సివిల్ జడ్జి మహతి వైష్ణవి**

*చౌటుప్పల్, అక్టోబర్ 18 ప్రభాతవార్త*



చౌటుప్పల్ ఆర్డిఓ కార్యాలయంలో ఏర్పాటు చేసిన న్యాయ శిబిరం ను వయోవృద్ధులు వినియోగించుకోవాలని జూనియర్ సివిల్ జడ్జి మహతి వైష్ణవి తెలిపారు. నూతనంగా ఏర్పాటు చేసిన న్యాయ శిబిరం ను శనివారం జడ్జి మహతి వైష్ణవి ప్రారంభించారు. ఈ శిబిరంలో చాలాఈ శిబిరంలో ప్యానల్ న్యాయవాదిగా ఉడుగు శ్రీనివాస్ గౌడ్, ప్యానల్ లీగల్ వాలంటీర్ గా ఎండి గౌస్ ను నియమించారు. డివిజన్లోని ఐదు మండలాల వయోవృద్ధులు తమ పోషణకు సంబంధించి ఈ న్యాయ శిబిరం ఉపయోగపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ పరిపాలన అధికారి డి శ్రీనివాస్ కుమార్, మండల తహసీల్దార్ వీరాబాయి, ఆర్.ఐ లు బాణాల రాంరెడ్డి, కొప్పుల సుధాకర్ రావు, కన్సోలేషన్ ఆఫీసర్ ముత్యాల సత్తిరెడ్డి, ఆర్డీవో కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# టీపిటీఎస్ ఆధ్వర్యంలో ఆర్థికసాయం అందచేత

*వేములపల్లి ,అక్టోబర్ 17ప్రభాత వార్త*

మిర్యాలగూడ పట్టణం లో, ఉపాధ్యాయ వృత్తిలో గత 20 సంవత్సరాలుగా పనిచేస్తున్న,మొల్క పట్నం గ్రామానికి చెందిన,ప్రయివేట్ ఉపాధ్యాయుడు ఇటీవల అనారోగ్యం తో మృతి చెందిన,బొల్లేపల్లి సైదులు కుటుంబ సభ్యులకు, మిర్యాలగూడ టీపీటీఎస్ తెలంగాణ ప్రయివేట్ టీచర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో 25 వేల రూపాయల ఆర్థికసాయం అందచేశారు. కార్యక్రమం లో టీపీటీఎస్ ఉపాధ్యాయులు, కోటేష్, వెంకట్ రెడ్డి,కానుగు రాములు, బాలకృష్ణ తళ్లమళ్ల చంద్ర శేఖర్ తదితరులున్నారు.

## తెలంగాణ బంద్ లో పాల్గొన్న అఖిల పక్ష నేతలు, ప్రజాసంఘాలు

*జాజిరెడ్డిగూడెం అక్టోబర్18(ప్రభాత వార్త)*

తెలంగాణ రాష్ట్రంలోని అత్యధిక జనాభా కలిగిన బలహీన వర్గాలకు 42శాతం రిజర్వేషన్ కల్పించాలని కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకొచ్చిన ఆర్డినేన్స్ పై హై కోర్ట్ స్టే ఇవ్వడాన్ని వ్యతిరేకిస్తు బీసీ సంఘాల ఐక్య వేదిక ఆధ్వర్యంలో తలపెట్టిన బంద్ కు మద్దతు ఇస్తూ శనివారం జాజిరెడ్డిగూడెం మండలం అర్వపల్లి కూడలిలో అఖిల పక్షాలు ధర్నా చేశారు. వ్యాపారులు, వీధి వ్యాపారులు, పాఠశాలలు స్వచ్ఛందంగా మూసివేశారు. అదే విధంగా వివిధ,కుల సంఘాలు, కార్మిక, కర్షక సంఘాలు బంద్ లో పాల్గొన్నాయి.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతు దేశంలో సుమారు 60శాతం జనాభా వున్న కంటి తుడుపు చర్యగా 27శాతనికి పరిమితం చేయడంతో అన్ని



రంగాలలో బీసీలకు అన్యాయం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ యస్ మండల పార్టీ అధ్యక్షులు గుండగాని సోమేశ్ గౌడ్, సి పి యం నాయకులు బొడ్డు శంకర్, పిడియస్ యు రాష్ట్ర నాయకులు పోలేబోయిన కిరణ్, వజ్జే శ్రీనివాస్, ఈదుల వీరపాపయ్య, బొడ్డు రామలింగయ్య, చిర్రబోయిన వెంకన్న, రామకోటి యాదగిరి, ఎల్లం రాజు, వెంకన్న, మల్లేష్, రాజలింగం, పెద్ద గణేష్, దేశగాని సతీష్, కుంభం మహేష్ తదితరులు పాల్గొన్నారు

## విజయవంతంగా సాగిన బి సి బంద్



*తిరుమలగిరి అక్టోబర్ 18 ప్రభాతవార్త*

స్థానిక సంస్థల్లో 42 రిజర్వేషన్లు చట్టబద్ధత కల్పించి స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని బీసీ జేఏసీ ఆధ్వర్యంలో తిరుమలగిరి మండల కేంద్రంలో వివిధ రాజకీయ పార్టీలు, బీసీ కుల సంఘాలు, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ సంఘాల ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర బంద్ ను విజయవంతం చేయడం జరిగిందని, ఈ బందుకు మండలంలోని విద్యాలయాలు, వ్యాపార సంస్థలు, వాణిజ్య సంస్థలు, వీధి వ్యాపారులు, కార్మికులు, కర్షకులు, వివిధ కులవృత్తిదారులు స్వచ్ఛందంగా సహకరించి విజయవంతం చేయడం జరిగిందని అన్నారు. ఎల్సొజు నరేష్, మాజీ ఎంపీపీ కొమ్మినేని సతీష్ కుమార్, బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు తన్నీరు రామ్ ప్రభు, సామాజిక తెలంగాణ మహాసభ రాష్ట్ర కన్వీనర్ కొత్తగట్టు మల్లయ్య, బిజెపి జిల్లా నాయకులు వై. దిన దయాల్, సిపిఐ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి ఎల్లంల యాదగిరి, గిలకత్తుల రాము గౌడ్, చేను శ్రీనివాస్, ఎమ్మార్పీఎస్ నాయకులు కందుకూరి సోమయ్య, కందుకూరి లక్ష్మయ్య, కందుకూరి ప్రవీణ్, మైనార్టీ నాయకులు కాశీమ్, షకీల్, బిసి కుల సంఘ నాయకులు వంగరి బ్రహ్మం , ఏమొజు రవీందర్ చారి, యల్సొజు నవీన్,ఏమొజు మధు చారి, కృష్ణమాచారి, సోమయ్య చారి, అడ్డబొట్టు చారి, కడెం మల్లయ్య యాదవ్, గాదరబోయిన లింగయ్య యాదవ్, చిలకల లింగయ్య యాదవ్, యాదగిరి,తుమ్మ చంద్రమౌళి, చింత కింది సోమనారాయణ, చింతకింది మురళి, పులిమామిడి సోమన్న పులిమామిడి బిక్షం, పులిమాటి వెంకన్న, మోదెపు వీరయ్య, చింతకాయల సుధాకర్, నరసయ్య, రూపాని వెంకన్న, గూడూరు వెంకన్న, ముద్దంగుల యాదగిరి, అనిల్, శీలం ఉపేందర్ గౌడ్, రాజు, కాశీం, షకీల్, కృష్ణా నాయక్, ఏలే శ్రీనివాస్, కందుకూరి శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## దళారులను నమ్మి మోసపోవద్దు

*పెన్ పహాడ్, అక్టోబర్ 18 ( ప్రభాతవార్త )*

ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లోనే మద్దతు ధర వస్తుందని, రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని పెన్ పహాడ్ తహసిల్దార్ ధారావత్ లాలు నాయక్, సొసైటీ చైర్మన్ వెన్న సీతారాం రెడ్డి రైతులకు సూచించారు. మండల కేంద్రంలోని చీదేళ్ల పి ఎ సి ఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని తహసిల్దార్ ధరావతులాలు నాయక్, సొసైటీ చైర్మన్ వెన్న సీతారాం రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులు మద్దతు ధర పొందాలంటే ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలకే ధాన్యం తీసుకురావాలన్నారు. దళారులను నమ్మి మోసపోకుండా జాగ్రత్తపడాలని రైతులకు సూచించారు. ధాన్యం తీసుకురాబోతున్న రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా



నిర్వాహకులు తగిన ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. కొనుగోలు ప్రక్రియ సాఫీగా సాగేలా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి బానోత్ అనిల్ కుమార్, సీఈఓ సోమ్లా నాయక్, లక్ష్మణ్,తూముల ఇంద్రసేనారావు, జులకంటి వెంకటరెడ్డి, లక్ష్మీ కాంతారావు, వగ్గు సైదులు, ఒగ్గు రవి తదితరులు పాల్గొన్నారు.

## కస్తూర్బాలో మాక్ పోలింగ్

*తుంగతుర్తి . అక్టోబర్ 18. ప్రభాతవార్త*

జరగబోయే స్థానిక ఎన్నికల దృష్ట్యా విద్యార్థులకు ఎన్నికల పట్ల అవగాహన కలిగి ఉండాలనిఉద్దేశంతో పాఠశాల ఎస్ఓ కల్పన మాక్ పోలింగ్ కార్యక్రమాన్ని శనివారం మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలలో ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా ఎన్నికలను ఎలా నిర్వహిస్తారో ప్రజలు ఓటు హక్కును ఎలా వినియోగించుకుంటారో అనే విషయాన్ని పిల్లలే స్వయంగా అభ్యర్థులుగా నామినేషన్ దాఖలు చేశారు .ప్రచార నిర్వహించారు .ఓటు వేయడానికి విద్యార్థులు బారులు తీరి నిలబడి ఓటు హక్కును వినియోగించుకున్నారు .అనంతరం పాఠశాల



సిబ్బంది ఓట్లను లెక్కించి విజేతను నిర్ణయించారు . పాఠశాలప్రత్యేక అధికారిని కల్పన ఎన్నికల అధికారిగా, ఉపాధ్యాయులు ఎన్నికల సిబ్బంది గా విధులు నిర్వహించారు.

## ప్రశాంతంగా బీసీ బంద్

*మద్దిరాల/ అక్టోబర్ 18: ప్రభాతవార్త*



:బీసీలకు 42శాతం రిజర్వేషన్ కల్పించి చట్టబద్ధత చేయాలని శనివారం తెలంగాణ రాష్ట్ర వ్యాప్త బంద్ కార్యక్రమంలో భాగంగా మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ, అఖిలపక్షం ఆధ్వర్యంలో బీసీ బంద్ స్వచ్ఛందంగా నిర్వహించారు ఈ సందర్భంగా స్వచ్ఛందంగా షాపులు పెట్రోల్ బంకులు మూతపడి ప్రశాంతంగా బంద్ ముగిసింది.ఈ కార్యక్రమంలోమండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముక్కాల అవిల మల్లు యాదవ్ పచ్చిపాల సుమతి వెంకన్న పాల బిందెల శ్రీనివాస్ చామకూరి శ్రీనివాస్ లింగయ్య మల్లయ్య అఖిలపక్ష నాయకులు తదితరులు పాల్గొన్నారు

### ధాన్యం కొనుగోలు కేంద్రాలలోనే పంట ను అమ్ముకోవాలి

*జాజిరెడ్డిగూడెం అక్టోబర్ 18(ప్రభాత వార్త)*



రైతులు ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని ఏపీఎం రాంబాబు అన్నారు. శనివారం మండల పరిధిలోని సూర్య నాయక్ తండ, జాజిరెడ్డిగూడెం, పర్సాయపల్లి గ్రామాలలో కొనుగోలు కేంద్రాలను ప్రారంభించి మాట్లాడారు. కార్యక్రమంలో సీసీలు యాదగిరి, నాగార్జున, గుడిపల్లి మధుకర్ రెడ్డి, కొరపిడత అవిలయ్య,కర్ణాకర్, వీరారెడ్డి,రవీందర్, రైతులు పాల్గొన్నారు

## బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో బీసీ బంద్ విజయవంతం

*పెన్ పహాడ్, అక్టోబర్ 18 (ప్రభాత వార్త)*

బీసీ రిజర్వేషన్లు 42 శాతం సాధనకై బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో శనివారం మండల కేంద్రంలోని ప్రధాన రహదారిపై ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు దొంగరి యుగంధర్ మాట్లాడుతూ బీసీ రిజర్వేషన్ల బిల్లు అసెంబ్లీలో తీర్మానం చేసి గవర్నర్ వద్దకు పంపిన ఆమోదం తెలపకపోవడం తో బీసీలను అనగా తొక్కాలని కుట్ర కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చేస్తుందని పేర్కొన్నారు. వెంటనే కేంద్ర ప్రభుత్వ బీసీ బిల్లును ఆమోదించాలని డిమాండ్ చేశారు లేనిపక్షంలో భారీ ఎత్తున ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు తూముల ఇంద్రసేనారావు, మిరియాల వెంకటేశ్వర్లు, బిట్టు నాగేశ్వరరావు, శ్రీను, మీసాల లింగయ్య, ఎల్లంల జగన్, సుధాకర్, నరసయ్య, రణపంగా సైదులు, లచ్చయ్య, మురళి, రాము తదితరులు పాల్గొన్నారు.

## కేసుల్లో నేరస్తులకు త్వరగా శిక్షలు పడేలా కృషి చేయాలి

. నరసింహ ఎస్పి .

*సూర్యాపేట, అక్టోబర్ 18, ప్రభాతవార్త:*




జిల్లాలోని పోలీస్ స్టేషన్ల నుండి కోర్టు విధుల పర్యవేక్షణ కోసం పనిచేస్తున్న కోర్టు డ్యూటీ పోలీసు సిబ్బందికి శనివారం జిల్లా పోలీస్, కార్యాలయం నందు జిల్లా ఎస్పీ నరసింహ ఐపీఎస్ గారి ఆధ్వర్యంలో ఒకరోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరిగినది. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ కోర్టు విధుల నిర్వహణకు సంబంధించి సలహాలు సూచనలు అందించారు, పనిలో నాణ్యత, పారదర్శకత ఉండాలని అని అన్నారు, పెండింగ్ ఉండకుండా పని చేయాలి, కోర్టు వారెంట్, సమన్ లు సకాలంలో అందజేయాలి, సిబ్బంది కోర్టులలో సమన్వయంగా, సమయపాలనతో పనిచేయాలని, ఎప్పటికప్పుడు కేసుల స్థితిగతులను రికార్డులలో, అంతర్జాలంలో నమోదు చేసుకోవాలని సూచించారు. బాధితులను, సాక్షులను, నిందితులను సకాలంలో కోర్టులకు ప్రవేశపెట్టి కేసులు పరిష్కారం అయ్యేలా పనిచేయాలని సూచించారు. కేసుల్లో త్వరితగతిన నేరస్తులకు శిక్షలు అమలు అయితేనే క్షేత్రస్థాయిలో నేరాలను అదుపు చేయవచ్చు అని సూచించారు. ఒక లక్ష్యంతో పని చేయాలని కోర్టు అధికారులతో ఎప్పటికప్పుడు సమాచారాన్ని చేరవేసుకోవాలని సూచించారు.ఈ సమావేశం నందు అదనపు ఎస్పీ రవీందర్ రెడ్డి, డిసిఆర్బి డిఎస్పి రవి, కోర్టు డ్యూటీ పోలీస్ సిబ్బంది ఉన్నారు.

## బీసీ రిజర్వేషన్ పై బీజేపీ దొంగ నాటకాలు

*జాజిరెడ్డిగూడెం అక్టోబర్18(ప్రభాత వార్త )*



జాజిరెడ్డిగూడెం మండలం అర్వపల్లి జంక్షన్లో బీసీ రిజర్వేషన్ పై తెలంగాణ బంద్ లోభాగంగా బీజేపీ వైఖరికి వ్యతిరేకంగా జిల్లా కాంగ్రెస్ ఆధ్వర్యంలో ధర్నా చేశారు. ఈ సందర్భంగా జిల్లా నాయకులు మాట్లాడుతు పార్లమెంట్లో రిజర్వేషన్ బిల్లు పెట్టకుండా దేశ వ్యాప్తంగా వున్న బీసీలను మోసం చేస్తుందని అన్నారు.నేను బీసీ అనే చెప్పుకొనే ప్రధాని మోడీ బీసీలకు హక్కులు కల్పించడంలో విఫలం అయ్యారని విమర్శిస్తూ మోడీకి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఇప్పటికైనా బీజేపీ నాయకులు వాళ్ళ ప్రభుత్వం మీద మెడలు వంచి రిజర్వేషన్ బిల్లు పెట్టే వరకు పోరాటం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు భైరబోయిన సైదులు,కొరపిడత అవిలయ్య గుడిపాటి మధుకర్ రెడ్డి, వేల్పుల రమేష్, సాయిని మనోహర్, మామిడి శ్రీను,ఈద కోటిప్రసాద్, కోమారి వీరయ్య, పాలెల్లి సురేష్,కట్టెల రాం, కనుకు సాయి తదితరులు పాల్గొన్నారు

## అమృత్ 2.0 పథకానికి ఎంపికైన కోదాడ పట్టణానికి మాస్టర్ ప్లాన్ పూర్తి

### కలెక్టర్ తేజాస్ నంద్ లాల్ పవర్.

*సూర్యాపేట, అక్టోబర్18, ప్రభాతవార్త:*

అమృత్ 2.0 పథకానికి ఎంపికైన కోదాడ పట్టణానికి మాస్టర్ ప్లాన్ తయారు చేయడంలో భాగంగా శనివారం మొదటి స్టేక్ హోల్డర్ సమావేశం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా కలెక్టర్ తేజాస్ నంద్ లాల్ పవర్ ఆధ్వర్యంలో జరిగింది. ఈ సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ అమృత్ 2.0 పథకానికి ఎంపికైన కోదాడ పట్టణాన్ని ప్రణాళిక బద్ధంగా అభివృద్ధి చేసుకునేందుకు మాస్టర్ ప్లాన్ అవసరమని భవిష్యత్తులో పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా రోడ్డు, డ్రింకింగ్ వాటర్, ఎలక్ట్రిసిటీ, డ్రైనేజీ, ఇరిగేషన్, విద్య వ్యవస్థ కూడ అభివృద్ధి చెందాలని అర్బన్ డెవలప్మెంట్ ప్లాన్ సరిగా లేకపోతే చాలా ఇబ్బందులు ఎదుర్కోవాల్సి రావచ్చని పురపాలిక, ప్రజారోగ్య, రెవిన్యూ, నీటిపారుదల, పంచాయ ితీరాజ్, మార్కెటింగ్, రోడ్లు భవనాలు, అటవీ శాఖ పోలీస్, ఎలక్ట్రిసిటీ,




విద్య,ఆర్టీసీ, ముఖ్య ప్రణాళిక, హౌజింగ్ ప్రతి శాఖ వారి శాఖకు సంబంధించిన ఖచ్చితమైన సమాచారాన్ని ప్రొఫార్మాలో పొందుపరచి వచ్చే శనివారం కల్లా కోదాడ మున్సిపాలిటీ వారికి అందచేయాలని కలెక్టర్ అన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ కే.సీతారామారావు, డిటిసిపి ప్రాజెక్ట్ డైరెక్టర్ అశ్విని, కోదాడ మున్సిపల్ కమిషనర్ రమాదేవి, కోదాడ ఆర్డిఓ సూర్యనారాయణ, సిపిఓ కిషన్, జిల్లా అటవీ అధికారి సతీష్, ఇండస్ట్రీస్ అధికారి సీతారాం నాయక్, మున్సిపల్ డి ఈ సాయి లక్షి ్మ, టి పి ఓ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## బీసీలకు 42 శాతం రిజర్వేషన్ ల సాధన ధ్యేయంగా బీసీ బంద్ ప్రశాంతం

*బీబీనగర్, అక్టోబర్ 18 ప్రభాతవార్త:*

తెలంగాణ బీసీ రాష్ట్ర జేఏసీ పిలుపుమేరకు మండల వ్యాప్తంగా అ ఖిలపక్షం, బడుగు బలహీన వర్గాల కులాల నాయకుల ఆధ్వర్యంలో బీసీ బంద్ ప్రశాంతంగా జరిగింది. మండల కేంద్రంలోని పోచంపల్లి నిరసన వ్యక్తం చేశారు. అనంతరం కాంగ్రెస్ నాయకులు ర్యాలీగా వెళ్లి జాతీయ రహదారిపై రాస్తారోకో నిర్వహించారు. బీఆర్ఎస్ నాయకులు పోచంపల్లి చౌరస్తాలో బిల్లుకు వ్యతిరేకుల దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ 42 శాతం రిజర్వేషన్ వచ్చేవరకు







పోరాటం ఆగదని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పంజాల రామాంజనేయులు, గోలి పింగల్ రెడ్డి, పొట్టోల్ల శ్యామ్ గౌడ్, సుర కంటి సత్తిరెడ్డి, కాసుల ఆంజనేయులు గౌడ్, పంజాల పెంటయ్య గౌడ్, పంజాల వెంకటేష్ గౌడ్, కాసుల రఘునందన్ గౌడ్, ఎండి అక్బర్, ఎండి మోయిన్, బీఆర్ఎస్ నాయకులు మల్లగారి శ్రీనివాస్, మండల పార్టీ అధ్యక్షులు రాచమల్ల శ్రీనివాసులు, నాయకులు తల బోయిన గణేష్ యాదవ్, రామకృష్ణ మంచాల రవికుమార్, కొంతం లింగయ్య గౌడ్, బిజెపి మండల పార్టీ అధ్యక్షులు భువనగిరి సదానందం గౌడ్ జిల్లా ఉపాధ్యక్షులు గూడూరు నరోత్తం రెడ్డి, కాసుల శ్రీకాంత్ గౌడ్, కడెం పాండురంగం గౌడ్, బీసీ నాయకులు సుర్వి జంగయ్య గౌడ్, వంగరి పరంకుశం తదితరులు పాల్గొన్నారు. అలాగే కొండమడుగు మెట్టు వద్ద రాస్తా రోకో నిర్వహించారు. పరిశ్రమలను, స్కూళ్లను, వైన్ షాపులను బంద్ చేయించారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ వాకిటి గణేష్ రెడ్డి, టిఆర్ఎస్ మండల పార్టీ ప్రధాన కార్యదర్శి చింతల సుదర్శన్ రెడ్డి గ్రామ శాఖ అధ్యక్షులు కనకపోయిన రాజ మల్లేష్, ప్రధాన కార్యదర్శి ఎండి మున్నా, కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు పంజాల ఆంజనేయులు గౌడ్, ఎండి అఫ్రోచ్ అలీ, తోట మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## బీసీ నినాదంతో మార్మోగిన అన్ని పార్టీల ర్యాలీలు

### బీసీ రిజర్వేషన్లు సాధించేవరకు పోరాడుతాం జిల్లా బీసీ జేఏసీ

*భువనగిరి రూరల్ అక్టోబర్ 18 ప్రభాతవార్త*

:42 బీసీ రిజర్వేషన్ సాధించేవరకు నిరంతరం పోరాటం చేయాల్సిన అవసరం ఉందని బీసీ జేఏసీ నాయకులు అన్నారు, శనివారం చేపట్టిన బిసి జేఏసీ ఆధ్వర్యంలో నిర్వహించిన బంద్ కు రాష్ట్రంలోని బిజెపి, కాంగ్రెస్,బిఆర్ఎస్, సిపిఐ, సిపిఎం బీఎస్పీ దళిత సంఘాలు, మైనార్టీ సంఘాలు ర్యాలీలు నిర్వహించి,బంద్ లో పాల్గొని విజయవంతం చేశారు. ఈ సందర్భంగా పట్టణ కేంద్రంలో ని రైతు బజార్ ముందు బీసీ సమన్వయకర్త మెరుగు మధు, వేముల అశోక్ బీసీ సంక్షేమ సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ గొట్టిపాముల బాబురావు ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సమావేశానికి హాజరైన ఆలేరు ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య మాట్లాడుతూ బీసీలందరి సహకారంతో రిజర్వేషన్లు సాధించుకోవాల్సిన బాధ్యత మన సమాజం పైన ఉందని, సాధించేవరకు ఐక్యంగా పోరాడాలని తెలిపారు. జిల్లా బిజెపి అధ్యక్షులు ఊట్కూరి అశోక్ గౌడ్ మాట్లాడుతూ న్యాయపరమైన చిక్కులను అధిగమిస్తే బీసీ సమాజానికి రిజర్వేషన్లు అదే అవకాశం ఉందని చెప్పారు. సంక్షేమ శాఖ, ఫైనాన్సు కమిషన్ కార్పొరేషన్ చైర్మన్ ఒంద్రు శోభారాణి మాట్లాడుతూ రిజర్వేషన్ సాధించేవరకు బీసీ లందరూ ఐక్యంగా పోరాడాలని అన్నారు. బిఆర్ఎస్ నాయకులు అతికం లక్షీ ్మనారాయణ గౌడ్, మాట్లాడుతూ కేంద్రం, రాష్ట్రంలో ఉన్న అధికార పార్టీ నాయకులకు బిసి రిజర్వేషన్ పై చిత్తశుద్ధి ఉండాలని అన్నారు.సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఎండి ఇమ్రాన్ మాట్లాడుతూ బీసీ రిజర్వేషన్లకు వ్యతిరేకగా పనిచేస్తున్న సంఘాలు బీసీల న్యాయపరమైన అంశాలకు సహకరించాలని కోరారు. ఈకార్యక్రమంలో గ్రంథాలయ చైర్మన్ ఆఫీస్ చిస్తి ,పోత్నక్ ప్రమోద్ కుమార్, సుర్వి శ్రీనివాస్ గౌడ్, దేవరకొండ నరసింహాచారి, బర్రె జహంగీర్, పోతంశెట్టి వెంకటేశ్వర్లు, మాయ దశరథ, కూర వెంకటేష్, రత్నపురం బలరాం, ఏవి కిరణ్,ఏషాల అశోక్,ఎనబోయిన ఆంజనేయులు, బీసీ సంఘాల ప్రతినిధులు కొత్త నరసింహస్వామి, ఎస్ వెంకటేష్, చిక్క ప్రభాకర్, పద్మశాలి సంఘం చిక్క వెంకటేశం, కుమ్మరి సంఘం నాయకులు దరిపల్లి ప్రవీణ్ కుమార్, ఒడ్రంగి సంఘం చిన్నోజు నరేంద్ర చారి, స్వర్ణకార సంఘం ఇటికాలా దేవేంద్ర స్వామి, బీఎస్పీ బట్టు రామచంద్రయ్య, బండారు రవివర్ధన్, బెండ శ్రీకాంత్, ఆటో జాక్ నాయకులు గోపరాజు గణేష్, గొర్ల లక్ష ్మణ్, శ్యామల శోభన్ బాబు, కొంచెం విజయ్, ఎమ్మార్పీఎస్ నాయకులు దేవేందర్, దుబ్బ రామకృష్ణ, మహేందర్,బిజెపి ఓబీసీ నాయకులు పట్నం కపిల్, మేడి కోటేష్, రమేష్ కోటి, పుట్ట రమేష్, తదితరులు పాల్గొన్నారు.



## కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించిన తాసిల్దార్

*గుండాల, అక్టోబర్ 18 ప్రభాతవా*

గుండాల మండల కేంద్రంలోని పిఏసిఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు సెంటర్ ను గుండాల తాసిల్దార్ ఎస్. హరికృష్ణకృ సెంటర్ ను పరిశీలించినారు .ఈ సందర్భంగా ఆయన రైతులతో మాట్లాడుతూ, రైతులు ప్రభుత్వ నిబంధనల ప్రకారం ధాన్యాన్ని సరిగ్గా ఆరబోసి, తేమ శాతం లేకుండా సెంటర్ లోకి తెచ్చి అమ్ముకోవాలని సూచించారు. అమ్మకానికి ముందు రైతులు కోఆపరేటివ్ బ్యాంక్ సిబ్బంది వద్ద పేరు నమోదు చేసుకోవడం అవసరమన్నారు.తద్వారా కొనుగోలు ప్రక్రియ పారదర్శకంగా, సులభంగా జరుగుతుందన్నారు.

## రైతుల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

### వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి





*సూర్యాపేట టౌన్, అక్టోబర్ 18, ప్రభాతవార్త:*

రైతుల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని మార్కెట్ కమిటీ కార్యదర్శి కొప్పుల వేణరెడ్డి అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని కుప్పిరెడ్డిగూడెం 10వ వార్డు, రాయిని గూడెం 11వ వార్డులోని 1, 2 ఐకెపి కేంద్రాలను ఆయన ప్రారంభించి మాట్లాడారు. రైతులు ఐకెపి కేంద్రాల్లో రైతులు వరి ధాన్యాన్ని విక్రయించి గ్రేడ్ వన్ 2,389, సాధారణ రకం 2,369, మద్దతు ధరను పొందాలని తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు ఎండీ అంజద్ అలీ, మాజీ కౌన్సిలర్ బైరు శైలేందర్ గౌడ్, తంగేళ్ల కరుణాకర్ రెడ్డి, చింతమల్ల రమేష్, చింత వెంకన్న, ఎల్గూరి వీరయ్య గౌడ్, కుప్పిరెడ్డి గూడెం ఐకెపి కేంద్రం నిర్వాహకులు చెరుకుపల్లి ఉప్పమ్మ, కట్టా రాజేశ్వరి, సందీప్, కనుక కవిత, కనుకు సునంద, కనుకు రమణ, రాయినిగూడెం 1ఐకెపి కేంద్రం అధ్యక్షురాలు ఆవు దొడ్డి గౌతమి, ఆర్పీ ఫణిమా, కార్యదర్శి కె, మంగమ్మ, రాయన గూడెం ఐకెపి 2 అధ్యక్షురాలు వినోద, ఆర్పీ శిరీష, సునీత, కొప్పుల రజిత, మోదుగులక్షి ్మ, మంద రామిరెడ్డి, నారాయణ వీరారెడ్డి, కొప్పల వెంకటరెడ్డి, మాలే శ్రీనివాస్ రెడ్డి, గుర్రం నాగార్జున రెడ్డి, నంద్యాల శ్రీనివాస్ రెడ్డి, యలగబోయిన మధు, మద్ది నాగరాజు, ఎర్రయ్య, ఎల్గూరి వెంకటేష్, టీఎంసీ శ్వేత, సివో సువర్ణ, ఏఈఓ స్వాతి, శ్రీనివాస్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు

## ధాన్యం కొనుగోలు వేగవంతం చేయాలి

### : డిఆర్ డిఓ నాగిరెడ్డి

*చౌటుప్పల్, అక్టోబర్ 18 ప్రభాతవార్త*

మార్కెట్ కు తీసుకువచ్చిన ధాన్యమును వేగవంతంగా కొనుగోలు చేయాలని యాదాద్రి భువనగిరి డిఆర్డిఓ నాగిరెడ్డి తెలిపారు. చౌటుప్పల్ పట్టణంలోని ఏఎంసి ఐకెపి సెంటర్ ను డి ఆర్ డి ఓ నాగిరెడ్డి ఆకస్మికంగా తనిఖీ చేశారు. సెంటర్లో తొందరగా కొనుగోలను ప్రారంభించాలని, రైతులకు ఎటువంటి ఇబ్బందులు జరగకుండా చూడాలని, ఏఈఓ లను సమయానికి మ్యాచ్ తీసి మ్యాచరు వచ్చినటువంటి ధాన్యాన్ని ఎప్పటికప్పుడు తూకం వేసి మిల్లులకు పంపించాలని, ఎవరు కూడా నిరక్ష ్యం వహించొద్దని, ఎప్పటికప్పుడు రైతులకు ముందస్తు సమాచారాన్ని తెలియజేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిసి నరసింహ కమిటీ సభ్యులు ఏఎంసీ సెక్రటరీ రవీందర్ రెడ్డి, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



## బంద్ సంపూర్ణం

**హాలియా, ప్రభాతవార్త, అక్టోబర్ 18:**

బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను కల్పించకుండా హైకోర్టు, సుప్రీంకోర్టు కొట్టివేయడంతో నిరసిస్తూ శనివారం బీసీ సంఘాలు కాంగ్రెస్ టిఆర్ఎస్ పార్టీలు చేపట్టిన బంధు హాలియాలో ప్రశాంతంగా విజయవంతం అయింది. ఆయా విద్యాసంస్థల యాజమాన్యాలు ముందుగానే బంద్ కి సంఘీభావంగా పాఠశాలలకు సెలవు పాటించారు. ఉదయం నుంచి హాలియాలోని అన్ని వ్యాపార సంస్థలు మూసి వేయబడ్డాయి. బీసీ సంఘాల నాయకులు వివిధ పార్టీలకు చెందిన యువకులు బైకులపై ర్యాలీ నిర్వహించి షాపులు మూసివేయాలని సూచించారు. అదేవిధంగా రోడ్డుపై కాంగ్రెస్ పార్టీ నాయకులు వంటవార్పు కార్యక్రమం నిర్వహించి నిరసన తెలిపారు. మార్కెట్ కమిటీ చైర్మన్ తుమ్మలపల్లి చంద్రశేఖర్ రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కుందూరు వెంకటరెడ్డి కోట నాగిరెడ్డి, గార్లు సంఘీభావం తెలియజేసినారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు తుమ్మలపల్లి చంద్రశేఖర్ రెడ్డి, కాకునూరు నారాయణ గౌడ్, కుందూరు వెంకటరెడ్డి, కోట నాగిరెడ్డి, గౌనీ రాజా రమేష్ యాదవ్, మాజీ సర్పంచ్ జూపల్లి శ్రీనివాస్,



పిల్లి ఆంజనేయులు, చెవ్వాకుల రాజు, గోర్ల ఈదయ పొదిల కృష్ణ, మజహార్ మొహినుద్దీన్ వెంపటి శ్రీనివాస్, కరెడ్ల నరసింహ. గడ్డం రమణయ్య, నామని సుధాకర్, కాకునూరి చిన్న నారాయణ, కూరాకుల శ్రీనివాస్, పల్ రెడ్డి సత్యనారాయణ రెడ్డి, తన్నీరు పుల్లయ్య, కానమోని గౌతం, కాసర్ల గిరి రాజు శీను శేఖర్ మహేష్ శ్రీకాంత్ మహేష్ వినోద్ విగ్నేష్, టిఆర్ఎస్ నాయకులు కూరాకుల వెంకటేశ్వర్లు, వడ్డే సతీష్ రెడ్డి, సురభి రాంబాబు, పంగా లక్ష్మణ్, చేయగొండి కృష్ణ, అంజయ్య, ఎమ్మార్పీఎస్ నాయకులు ఆడేపు నాగార్జున, గడుసు సైదిష్, గార్లపాటి ప్రసాద్, డీఎస్పీ నాయకులు జగన్, రవి, కోటేష్, గోవర్ధన్, నరేష్, వంశీ, శివశంకర్ తదితరులు పాల్గొన్నారు.

## బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి దొడ్డ

**చిలుకూరు, అక్టోబర్ 18, ప్రభాతవార్త:**



బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, నిరంతరం ప్రజల పక్షాన పోరాడే ప్రజా నాయకుడు దొడ్డ సురేష్ బాబు అని పలువురు వక్తలు పేర్కొన్నారు. శనివారం మండల కేంద్రంలో జరిగిన మాజీ ఎంపీపీ దొడ్డ సురేష్ బాబు సంస్మరణ సభకు పలువురు హాజరై ఆయన చిత్రపటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా సురేష్ ఆశయాలు సాధించాలని, ఆయన సేవలు మరువలేనివని పలువురు కొనియాడారు. నివాళులర్పించిన వారిలో సిపిఐ ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం, సిపిఐ రాష్ట్ర కార్యవర్గసభ్యులు గన్నా చంద్రశేఖర్, జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు, ఎస్ కే సాయిబెల్లి, కాంగ్రెస్ నాయకులు రాయబారపు వెంకటేశ్వర్లు, ఎస్కె సొందుమియా, నాగిరెడ్డి, ఎస్కే హస్నా, పొందూరి రమేష్ శేషగిరిరావు, మీసాల లింగయ్య, టిఆర్ఎస్ నాయకులు అక్కినపల్లి జానకిరామ చారి, తాళ్లూరి శ్రీను నెల్లూరి నాగేశ్వరరావు, అంబాల ఉపేందర్ వివిధ నాయకులు పాల్గొన్నారు.

## ఆలయ దాతలకు ఘన సత్కారం

**రాజాపేట, అక్టోబర్ 18, ప్రభాతవార్త:**



రాజపేట మండలం రఘునాధపురంలోని శ్రీదేవి భూదేవి సమేత శ్రీ వెంకటేశ్వరస్వామి వారిని శనివారం హైదరాబాద్ వాస్తవ్యులు ఆలయ దాతలు మదన్‌మోహన్ చంద్రభాగ లు సతీసమేతంగా శ్రీ స్వామి వారిని అమ్మవార్లను దర్శించుకుని అష్టోత్తర శతనామార్చనలు ప్రత్యేక పూజలు ఘనంగా నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు సురేష్ కుమార్ చార్యులు దంపతులకు శ్రీ స్వామివారి శేష మాల వస్త్రం తో సత్కరించి వేద ఆశీర్వచనం చేసి స్వామివారి తీర్థ ప్రసాదాలను అందజేశారు. అనంతరం ఆలయ వైస్ చైర్మన్ రాచకొండ స్వామి కమిటీ సభ్యులు మదన్ మోహన్ చంద్రభాగా దంపతులను సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు భక్తులు పాల్గొన్నారు.

## సేవాసమితి ఆధ్వర్యంలో మృతుని కుటుంబానికి సాయం

**రాజాపేట, అక్టోబర్ 18, ప్రభాతవార్త :**

రాజాపేట మండలం చల్లూరు గ్రామం లో ఇటీవల చనిపోయిన చింతల శ్రీనివాసు కుటుంబాన్ని శనివారం సేవ సమితి సభ్యులు పరామర్శించి 50 కిలోల బియ్యం అందజేశారు. ఈకార్యక్రమం లో సేవా సమితి సభ్యులు, మటూరి శ్రీనివాస్ గౌడ్, దిడ్డిగా రమేష్, బైకన్ బీరప్ప, పోతరాజు శేఖరు, దొడ్డి , సత్యం గణపురం శ్రీకాంత్ . బింగి. కరుణాకర్, ధర్మ తిరుపతి రెడ్డి, దిడ్డిగా అనిల్ కొల కరుణాకర్, కొంగరి కరుణాకర్, చాడ బంగారి గుజ్జుక సందీప్ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.



## కాలం చెల్లిన మందులు ఇచ్చారంటూ ఆసుపత్రి ముందు నిరసన

**తుర్కపల్లి, అక్టోబర్ 18 ప్రభాతవార్త:**






తుర్కపల్లి మండలం వాసాలమర్రి గ్రామానికి చెందిన తొలిచుక్క అంజయ్య శనివారం సాయంత్రం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ముందు నిరసన చేపట్టారు. మూడు రోజుల క్రితం కాలుకు ఇనుప ముక్క దిగి గాయపడిన అంజయ్య చికిత్స కోసం ఆసుపత్రికి వచ్చానని డాక్టర్ రుచిరా రెడ్డి సూచనల మేరకు మందులు తీసుకున్న తర్వాత కాలు పూర్తిగా ఇన్ఫెక్షన్ కావడంతో తీవ్ర నొప్పికి గురైనట్లు, తదుపరి పరిశీలనలో స్టాఫ్ నర్స్ రజిత కాలం చెల్లిన మందులు ఇచ్చినట్లు ఆయన ఆరోపించారు. ఈ విషయంపై అంజయ్య కుటుంబ సభ్యులు ఆస్పత్రి వద్ద ఆందోళన చేపట్టారు. ఈ సంఘటనపై డాక్టర్ రుచి రారెడ్డి స్పందిస్తూ మా స్టాఫ్ నర్స్ రజిత నిరక్ష ్యంగా వ్యవహరించిందని కాలం చెల్లిన మందులు ఇవ్వడం సరి అయిన పద్ధతి కాదని, ఆమెపై తగిన చర్యలు తీసుకుంటామని, ఈ విషయంపై డిఎంహెచ్ఓ కు నివేదిక అందజేస్తామని తెలిపారు.

## టిఆర్ఎస్ ఆధ్వర్యంలో రాజపేటలో బీసీ బంద్ విజయవంతం

**రాజాపేట, అక్టోబర్ 18, ప్రభాతవార్త :**



రాజపేట మండలంలో శనివారం బీసీ బంద్ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ ముఖ్యనాయకులు మండలపార్టీ అధ్యక్షుడు సటు తిరుమలేశ ఆధ్వర్యం లో విజయవంతంగా బంద్ కార్యక్రమం జరిగినది. ఈ కార్యక్రమం లో టిఆర్ఎస్ పార్టీ మండల బీసీ విభాగం అధ్యక్షుడు మాడిశెట్టి సత్యనారాయణ మదర్ డైబిరీ డైరెక్టర్ సంధిలా భాస్కర్ గౌడ్ జలసాధన సమితి అధ్యక్షులు ఎర్రగోకుల జస్వంత్ టిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు బి వీరేశం మాజీ మార్కెట్ డైరెక్టర్ గుర్రం నరసింహులు టిఆర్ఎస్ పార్టీ సీనియర్ లీడర్ అంకతి సుదర్శన్ అంకతి నరసయ్య ఎండి కరీం గజ్జల రాజు ఎర్గోకుల చంద్రయ్య మంగలి సాయి మహేష్ గొల్ల రవి కర్రే కనకయ్య బేగంపేట హరినాథ్ నెమిలి బాలకిషన్ చింతల దాసు కుమ్మరి పుల్లయ్య గొల్ల రాజయ్య వరుణ్ రమేష్ ఎండి కాసిం తదితరులు పాల్గొన్నారు.

## బిసి బంద్ విజయవంతం

**తిరుమలగిరి సాగర్, అక్టోబర్ 18, ప్రభాతవార్త:**



బీసీలకు 42 శాతం రిజర్వేషన్ లు కల్పించాలని డిమాండ్ చేస్తూ చేపట్టిన రాష్ట్రబంద్ పిలుపులో భాగంగా శనివారం తిరుమలగిరి మండల కేంద్రంలో చేపట్టిన బంద్ విజయవంతమయిందని తెలిపారు. కార్యక్రమం లో ఆయా పార్టీ శ్రేణులు, వివిధ సంఘాల నాయకులు బంద్‌కు మద్దతు ప్రకటించారు. విద్య, వ్యాపార, వాణిజ్య అన్ని వర్గాలు బంద్ కు సంపూర్ణంగా మద్దతు తెలిపారన్నారు. బంద్ కు సహకరించిన వాణిజ్య వ్యాపార విద్యాసంస్థలు మరియు అఖిలపక్ష నాయకులందరికి ధన్యవాదములు తెలిజేస్తున్నాము అని అన్నారు. కార్యక్రమంలో అఖిల పక్షనాయకులు హాలియా మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కాంసాని చంద్రశేఖర్, పిడిగం నాగయ్య అనుముల అంజి, రాచమళ్ళ ఆంజనేయులు నర్సింగ్ వెంకటేశంగౌడ్, షేక్ సుభాని, చెన్నబోయిన లక్ష్మయ్య, భాస్కర్‌రెడ్డి, పిట్టల కృష్ణ, ఇరిగి రవి, అనుముల జీవన్, దండం శీను, కోమల్ల బుచ్చిబాబు, జూపల్లి గోపి, అల్లం రాజు, పిట్టల తిరుమల్, ఎల్లయ్య, చాంద్ బాషా తదితరులు పాల్గొన్నారు.

## చిలుకూరులో బందు విజయవంతం

**చిలుకూరు అక్టోబర్ 18 ప్రభాతవార్త:**



స్తానిక ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ సాధనకై శనివారం తలపెట్టిన తెలంగాణరాష్ట్ర బందు చిలుకూరు మండలంలో విజయ వంతమైనది బందులో భాగంగా సిపిఐ, కాంగ్రెస్, టిఆర్ఎస్ సీపీఎం, ఎమ్మార్పీఎస్, వివిధ సంఘాల నాయకులు పాల్గొని పెట్రోల్ బంకులు, వివిధ ప్రభుత్వ కార్యాలయాలు, పలు దుకాణాలు బందు చేయించారు. ఈ సందర్భంగా మిత్రపక్షాల ఆధ్వర్యంలో జాతీయ రహదారిపై స్థానిక బస్టాండ్ సెంటర్లో ధర్నా నిర్వహించారు. అనంతరం పలువురు మాట్లాడుతూ స్వాతంత్రం వచ్చి 78 ఏళ్లు కావస్తున్నప్పటికీ బీసీలకు రాజ్యాంగ పలాలు అందకపోవడంతో రాజకీయంగా, ఆర్థికంగా, ఉద్యోగాలలో వెనుక పడిపోతున్నారని రాష్ట్ర జనాభా ప్రకారం రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు బీసీల వాటాను కేటాయించాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కీత వెంకటేశ్వర్లు, పింద్రాతి హనుమంతరావు, పాయల కోటేశ్వరరావు, రాయబారపు వెంకటేశ్వర్లు, మీసాల లింగయ్య, ఎస్. కె హస్నాసిపిఐ నాయకులు మండవ వెంకటేశ్వర్లు, ఎస్. కె సాయిబెల్లి సిలువేరు ఆంజనేయులు, సిరాపురపు శ్రీను, చేపూరి కొండల్, టిఆర్ఎస్ నాయకులు జానకి రామాచారి, తాళ్లూరు శీను నెల్లూరు నాగేశ్వరావు అంబాల రాంబాబు వివిధ నాయకులు పాల్గొన్నారు.

## అయ్యప్ప దేవాలయంలో అన్న ప్రసాదం ప్రారంభం

**మునగాల ,అక్టోబర్ 18, ప్రభాతవార్త:**



మండలకేంద్రం లోని శివారు లో సాగర్ ఎడమ కాలు వద్ద నెలకొని ఉన్న శ్రీహరిహర అయ్యప్ప దేవాలయంలో శనివారం దేవాలయ కమిటీ ఆధ్వర్యం లో అన్నదాన ప్రసాదం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు మాట్లాడుతూ ఈనెల 18 నుంచి వచ్చేనెల 27వ తారీకు వరకు 41 రోజులు పాటు మాలధారణ సభ్యులకు అన్నప్రసాద కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అన్నప్రసాదానికి దాతల ను దేవాలయ కమిటీ చైర్మన్ తడకమళ్ళ శ్రీనివాస్ గురు స్వామి కోరగా వెంటనే స్పందించినట్లు తెలిపారు. కాగా ఈ అన్నదానానికి మండల కేంద్రానికి చెందిన ప్రముఖ ఆర్యవైశ్య నాయకులు నల్లపాటి. శ్రీనివాస్ ప్రమీల దంపతులు 41000, కోదాడ పట్టణానికి చెందిన నలబోలు. కృష్ణారెడ్డి జనార్ధన్ రెడ్డి సోదరులు 31,000, గ్రామానికి చెందిన అయ్యప్ప భక్త బృందం 32,000 చొప్పున ఆర్థిక సాయం అందిస్తున్నట్లు ఆయన తెలిపారు.

# గరిడేపల్లిలో బీసీ బంద్ విజయవంతం

గరిడేపల్లి, అక్టోబర్ 18, ప్రభాతవార్త :

రాష్ట్రవ్యాప్తంగా తలపెట్టిన బీసీ బంద్ గరిడేపల్లి మండలం శనివారం విజయవంతంగా జరిగింది. అన్ని రాజకీయ పార్టీలకు చెందిన బీసీ నాయకులు, కార్యకర్తలు ఇతర అనుబంధ సంఘాల నాయకులు పాల్గొని పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించారు. దుకాణాలు మూసి వేయించారు. ప్రభుత్వ కార్యాలయంలో పనులు చేయొద్దంటూ కోరారు. గరిడేపల్లి లో తాసిల్దార్ కార్యాలయం నుంచి కల్మలచెరువు క్రాస్ రోడ్డు వరకు బీసీ సంఘాల ఆధ్వర్యంలో ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ జెడ్పిటిసి పెండెం శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ, బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కేటాయించింతవరకు రాజీలేని పోరాటం చేస్తామన్నారు. రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉండి బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పిస్తూ జీవో విడుదల చేయడమే కాకుండా, దానిని గవర్నర్ కి పంపించడం కూడా జరిగిందని తెలిపారు. కానీ బిజెపి పార్టీకి అనుకూలమైన గవర్నర్ కావడంతో దానిని ఆమోదించకుండా పెండింగ్ లో పెట్టడం సరైంది కాదన్నారు. రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం బీసీలకు న్యాయం చేసేందుకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించేందుకు సిద్ధపడితే కేంద్ర ప్రభుత్వం దానికి



అడ్డుపడుతుందని ఆరోపించారు. నేడు తలపెట్టిన బందులో బిజెపి నాయకులు కూడా పాల్గొన్నారనీ వారు తమ రాష్ట్ర నాయకులతో కేంద్ర ప్రభుత్వానికి సిఫారసు చేసే విధంగా కోరాలని ఆయన పిలుపునిచ్చారు. బీసీ బందు కు సహకరించిన వ్యాపారస్తులకు వాణిజ్య సంస్థ ప్రతినిధులకు, వివిధ రాజకీయ పక్షాల నాయకులకు కార్యకర్తలకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. మండల కేంద్రమైన గరిడేపల్లి తో పాటు మండలంలోని కీతవారిగూడెం, వెలిదండ, గడ్డిపల్లి, కల్మలచెరువు, రాయినిగూడెం తో పాటు పలు గ్రామాల్లో బీసీ సంఘాల నాయకులు ఆధ్వర్యంలో బందు నిర్వహించారు. కార్యక్రమంలో కాంగ్రెస్, బి ఆర్ ఎస్, సిపిఎం, సిపిఐ, సిపిఐ, బి జె పి, టిడిపి, వివిధ రాజకీయ పార్టీల కు సంబంధించిన అనుబంధ సంఘాలు నాయకులు త్రిపురం అంజన్ రెడ్డి, కటకం రమేష్, పెండెం ముత్యాల గౌడ్, బల్గూరు సందీప్, కీత రామారావు, వి.టి, షేక్ యాకుబ్, కీసర నాగయ్య, షేక్ చాంద్ మియా, ముప్పపోతుల కృష్ణ, ఒరుగంటి చిరంజీవి, మంగళగిరి నాగరాజు, ఎలక్ట్రీషియన్ కాశయ్య, మేకపోతుల నాగయ్య, యానాల సోమయ్య, మండవ సైదులు, రావుల రాములయ్య, కొలిపాక శ్రీను, కొలిపాక నారాయణ, కొలిపాక కృష్ణ, సైదులు, నాగయ్య తదితరులు పాల్గొన్నారు.

# బిసిలకు 42శాతం రిజర్వేషన్ అమలు కాంగ్రెస్ సంకల్పం

దమ్మపేట, అక్టోబర్ 18 ప్రభాతవార్త:

బిసిలకు 42శాతం రిజర్వేషన్ అమలు కాంగ్రెస్ ప్రభుత్వ సంకల్పమని ఎమ్మెల్యే జారె ఆదినారాయణ పేర్కొన్నారు. శనివారంబిసి సంఘాల బంద్‌కు మద్దతు తెలుపుతూ నిరసన కార్యక్రమంలోజారె మాట్లాడుతూ తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలోరాష్ట్ర ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు బీసీలకు 42!! రిజర్వేషన్ కల్పిస్తూఇటీవల జీవో విడుదల చేయడం జరిగిందని ఆ జీవోను హైకోర్టు తాత్కాలికంగానిలిపివేయడంతో రాష్ట్రవ్యాప్తంగా బీసీ సంఘాలు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తూతెలంగాణ బీసీ బంద్ కు పిలుపునిచ్చింద న్నారు. బీసీలకు హక్కుగాలభించాల్సి న రిజర్వేషన్ కాంగ్రెస్ పార్టీ కల్పించి బీసీలకు న్యాయంచేయాలని చూస్తున్న సందర్భంలో కాంగ్రెస్ పార్టీ నిర్ణయాన్ని అణిచివేయాలని కొందరు వ్యక్తులు రాష్ట్ర హైకోర్టు ద్వారా స్టే





విధించడం బాధకరమన్నారు.ఎన్ని అడ్డంకులు ఎదురైనా కాంగ్రెస్ ప్రభుత్వం బీసీలకు 42!! రిజర్వేషన్అమలుపై కట్టుబడి ఉందని బీసీల పట్ల ప్రభుత్వానికున్న చిత్తశుద్ధితో న్యాయంకోసం అవసరమైతే సుప్రీంకోర్టులో పోరాడి బీసీలకు 42!! రిజర్వేషన్లు అందించేవరకు కాంగ్రెస్ పార్టీ బీసీలకు అండగా ఉంటుందని తెలిపారు. ఈ బందుకార్యక్రమంలో రావు గంగాధరావు, తిరువీధుల జెమ్స్, కాకా రమేష్, గడ్డిపాటిసత్యం, దారా మల్లికార్జునరావు, కోటగిరి సత్యంబాబు, ఎల్లిన రాఘవరావు, చిన్నశెట్టి యుగంధర్, పగడాల రాంబాబు, కేవీ సత్యనారాయణ, పానుగంటిసుబ్బారావు, పందేటి వెంకటేశ్వరరావు, వనమాల సూరిబాబు, ఎర్రగొర్ల రాధయ్య,వందూరి వీరబాబు, అమర్లపుడి రాము, యార్లగడ్డ శ్రీనివాసరావు, చక్రాలమల్లేశ్వరరావు, సుంకిపాక ధర్మ, ఎస్ కే రహీం, ఎండి వలీపాషా, దొడ్డరమేష్, వాసం రాణి శ్రీను, గంగాధర శ్రీనివాసరావు, పాకనాటి శ్రీనివాసరావు,పాదిలి సత్య ప్రసాద్, పాదిలి జ్యోతి, జలగం వాసు, ఎస్‌కే గోరె, గట్లనాగరాజు, పిట్టల శ్రీనివాసరావు, పానుగంటి లక్ష్మణ్ గౌడ్, చిట్టిబాబు, యార్లగడ్డ బాబు తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ గో రవాణాపై పోలీసుల ఉక్కుపాదం...

### అక్రమంగా తరలిస్తున్న 128 గోవులను చల్లూరు కు తరలింపు.

రాజాపేట, అక్టోబర్ 18 ప్రభాతవార్త

గోవుల అక్రమ రవాణా గోవధకు వ్యతిరేకంగా తెలంగాణ పోలీసు విభాగం తీసుకుంటున్న చర్యలకు గో రక్షకులు, ప్రజలు ప్రశంసిస్తున్నారు. అక్రమంగా కబేలాకు తరలించి గోవధకు పాల్పడటానికి ప్రయత్నిస్తున్న వారిని పట్టుకొని గోవధ నిషేధ చట్టం అమలులో ముందు వరుసలో ఉన్నామని పోలీసులు



నిరూపిస్తున్నారు. పోలీసుల తీసుకుం టున్న చర్యలపై పలు ప్రజా సంఘాల నేతలు, స్వచ్ఛంద సంస్థలు అభినందిస్తూ సంతోషం వ్యక్తం చేస్తున్నారు. శుక్రవారం అర్ధ రాత్రి రాష్ట్రంలోని పలు ప్రాంతాల నుంచి 3 వాహనాలలో అక్రమంగా తరలిస్తున్న 128 గోవులను సూర్యాపేట జిల్లా నూతనకల్, మోతే పోలీసులు పట్టుకున్నారు. వాటిలో 46 ఆవులు, 40 ఎద్దులు, 42 గేదెలు ఉండటంతో ధ్యాన్ ఫౌండేషన్ ద్వారా నిర్వహిస్తున్న జియాగూడ, చల్లూరు గోశాలలకు తరలించారు. నిందితులపై గో అక్రమ రవాణా చట్టం నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. పోలీసులు రక్షి ంచిన గోవులను ధ్యాన్ ఫౌండేషన్ గోశాలకు తరలించడంతో వాటికి అవసరమైన చికిత్స అందిస్తున్నామని రఘునాధపురం పశు వైద్యాధికారి భాస్కర్ తెలిపారు. గో రక్షణ కు పోలీసుల సేవలను అభినందించారు.

### బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల సాధనే మా ధ్యేయం:..

రాజాపేట, అక్టోబర్ 18, ప్రభాతవార్త :

బీసీలకు స్థానిక ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్లు సాధనే లక్ష్యంగా బీసీ సంఘాల పిలుపు మేరకు శనివారం రాజాపేట మండల కేంద్రంలో నిర్వహించిన బీసీ బంద్ లో బీసీ సంఘం తో పాటు బిజెపి, కాంగ్రెస్, సిపిఐ, ఎమ్మార్పీఎస్, వివిధ కుల సంఘాల నేతలు జూకంటి ప్రవీణ్ కుమార్, నెమిల మహేందర్ గౌడ్, మేక రమేష్, చిగుళ్ల లింగం, ఇంజ మహేష్ లు మాట్లాడారు. అనంతరం మండలంలోని ప్రభుత్వ పాఠశాలలను, వర్తక వ్యాపార, వాణిజ్య సంస్థలను బంధు చేయాలని బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అఖిలపక్ష నేతలు నెమిలె కేదారి గౌడ్, మోత్కుపల్లి ప్రవీణ్, దాచేపల్లి రాజు, వస్పరి సుధాకర్, దాచేపల్లి శ్రీను, రాంగల్ల శ్రీను,మూల పోచయ్య, చిమ్మి సత్యనారాయణ, ఉచింతల నరేష్, కొక్కొండ సిద్దులు, గవ్వల సిద్దేశ్వర్, సిహెచ్ లక్ష్మణ్, రాజు , కాకల్ల నవీన్, ఇరేని శ్రీధర్, అరేనీ నవీన్, సురేష్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

### పిడుగుపాటుకు గుర్రె రోడ్డుకి అడ్డంగా పడిన చెట్టు

## ట్రాఫిక్‌కు అంతరాయం



అశ్వారావుపేట రూరల్, అక్టోబర్ 18 ప్రభాతవార్త:

అశ్వారావుపేటలో శనివారం సాయంత్రం పిడుగులతో కూడిన భారీ వర్షం పడిరది. ఈక్రమంలో మండల పరిధిలోని వినాయకపురం ప్రధాన సెం టర్‌లో చెట్టుపైపిడుగుపడటంతో ఆ చెట్టు రోడ్డుకి అడ్డంగా పడిరది. వాహనాలు ఇరువైపులానిలిచిపోవడంతో ట్రాఫిక్‌కు అంతరాయం ఏర్ప డిరది. స్థానికులు స్పందించి చెట్టును తొలగించి ట్రాఫిక్‌ను క్లియర్ చేశారు.

## వ్యవసాయ యాంత్రీకరణ పథకానికి ధరఖాస్తుల ఆహ్వానం

కూసుమంచి, అక్టోబర్ 18 (ప్రభాతవార్త) :

కూసుమంచి మండలంలోని రైతులందరికీ ప్రభుత్వం నుంచి వ్యవసాయ యాంత్రీకరణ పథకంలో భాగంగా మండలానికి మాన్యువల్ స్ప్రేయర్లు, బ్యాటరీ స్ప్రేయర్స్, పవర్ స్ప్రేయర్స్, పవర్ టిల్లర్, బ్రష్ కట్టర్ సబ్సిడీపై అందుబాటులో ఉన్నాయని మండల ఏవో వాణి ఓ ప్రకటనలో తెలిపారు. ఈ నెల 21 నుండి 24 వ తేదీ వరకు దరఖాస్తులు స్వీకరించడం జరుగు తుంది. ఆసక్తి గల రైతులు మండల వ్యవసాయ అధికారి కార్యాలయంలో దరఖాస్తులు సమర్పించాలని కోరారు. చిన్న, సన్నకారు, ఎస్సీ, ఎస్టీ, మ హిళా రైతులకు 50శాతం సబ్సిడీ, పెద్ద రైతులకు 40శాతం రాయితీ (స బ్సి డీ) మీద ఇవ్వనున్నట్లు తెలిపారు. ఆసక్తి గల రైతులు దరఖాస్తు ఫారం తో పాటు ఆధార్ కార్డు జిరాక్స్, పట్టాదారు పాస్ బుక్కు జిరాక్స్,రైతు పాస్ పోర్ట్ ఫోటోలు(2) లతో సంప్రదించాలన్నారు. పూర్తి వివరాలకు స్థానిక వ్యవసాయ విస్తరణ అధికారిని సంప్రదించాలని సూచించారు.

## అఖిల పక్షం బంద్ విజయవంతం...



ఆలేరు, అక్టోబర్ 18 (ప్రభాతవార్త)

రాష్ట్రవ్యాప్తంగా బీసీ రిజర్వేషన్ల సాధన కోసం అఖిల పక్షం పిలుపునిచ్చిన బంద్‌కు ఆలేరు పట్టణంలో సంపూర్ణంగా మద్దతు ప్రకటించారు. బీసీ జై జై బీసీ నినాదాలతో పట్టణం మార్మోగింది.మాజీ ఎమ్మెల్యే బూడిద బిక్షమయ్య గౌడ్ ఆధ్వర్యంలో బీసీ సంఘాల నేతృత్వంలో బస్టాండ్ ప్రాంగణంలో నిరసన ధర్నా నిర్వహించారు. అనంతరం దుర్గమ్మ గుడి నుండి పాల సెంటర్ వరకు భారీ బైక్ ర్యాలీ జరిగింది. బిక్షమయ్య గౌడ్ నిర్వహించిన ర్యాలీలో వాణిజ్య, సంఘ సమావేశాల ప్రతినిధులు, స్థానిక నాయకులు విశేష భాగస్వామ్యంగా పాల్గొన్నారు.బిక్షమయ్య గౌడ్ మాట్లాడుతూ. స్థానిక సంస్థల ఎన్నికలు, విద్య, ఉపాధి అవకాశాలు ఇవి 42!! బీసీ రిజర్వేషన్ అమల్లోకి వచ్చిన తర్వాతే జరగాలని ఆయన అన్నారు, బీజేపీ, కాంగ్రెస్ రెండు పార్టీలూ తెలంగాణకు వ్యతిరేకంగా వున్నాయి అని,. . రాష్ట్రానికి చిత్తశుద్ధి ఉంటే డెడికేషన్ ద్వారా చట్టబద్ధత , కుల గణాల్లో బలహీన వర్గాల ప్రకారమే 42!! రిజర్వేషన్ అమలులోకి తేవాలి. కాంగ్రెస్ ప్రభుత్వానికి దీనిపై చిత్తశుద్ధి లేదు. ఆలేరు నుంచి ఈ ఉద్యమానికి విప్లవ గడ్డ బలం ఇచ్చి చివరి వరకు పోరాటం చేస్తాం.ఉద్యమాన్ని పట్టణ వ్యాపారవేత్తలు, బిసి సంఘాలు, స్థానిక నాయకులు ఆనందంగా మద్దతు తెలిపారు. బీసీ జేఏసీ గ్రామం, మండలం, జిల్లా స్థాయిల్లో కమిటీలు ఏర్పాటు చేసి రిజర్వేషన్లు పూర్తిగా అమలులోకి వచ్చే వరకూ పోరాటాన్ని ఉధృతం చేయనున్నారు.ఈ కార్యక్రమం లో బీసీ సంఘం రాష్ట్ర కన్వీనర్ కొడె మహేందర్, నియోజకవర్గ అధ్యక్షులు పేరపు రాములు, నాయకులు వస్పరి శంకరయ్య, మొరిగాడి చంద్రశేఖర్, మంగ నర్సింహులు, ఆర్. జనార్దన్, చెక్క వెంకటేష్, గంగుల శ్రీనివాస్, పుట్ట మల్లేష్, పూల నాగయ్య, మామిడాల బిక్షపతి, కేమిడి ఉప్పలయ్య, కళ్లపు ఆదువయ్య, పద్మ సుదర్శన్, జల్లి నరసింహులు, ఆరె మల్లేశం,జింకల రామకృష్ణ, పంతం కృష్ణ, దయ్యాల సంపత్, జెల్లి నర్సింహులు, చవడబోయిన కనకయ్య, పరిగెల రాములు, కొల్లూరి రాజయ్య, గుండు జగన్మోహన్, ఎలుగల కుమారస్వామి, చిరబోయిన కొమురయ్య, బొమ్మకంటి బాలరాజు, నమిలే అంజిబాబు, భోగ సంతోష్ తదితరులు పాల్గొన్నారు.